సూర్య
18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 25 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 335
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం అశ్వయుజ మాసం చవితి పూర్తి, స్వాతి సా.5.37 వరకు, వర్జ్యం రా.11.50 నుంచి 1.36 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.56 నుంచి 10.45 వరకు తిరిగి మ.2.52 నుంచి 3.41 వరకు



### గ్రూప్-1 అంశంలో టీజీపీఎస్సీకి
# ఊరట
## సింగిల్ బెంచ్ తీర్పుపై హైకోర్టు స్టే

- తదుపరి విచారణను వచ్చే నెల 15కి వాయిదా
- మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలి

గ్రూప్-1 అంశంలో టీజీపీఎస్సీ కి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల 15కి వాయిదా వేసింది. గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది.

3 లో

# గ్లోబల్ హెల్త్ కేర్ హబ్‌గా హైదరాబాద్



2 లో

- హైదరాబాద్‌లో 'హెచ్‌సిఎ హెల్త్ కేర్' జీసీసీ ప్రారంభం
- అమెరికా వెలుపల, భారత్‌లో మొట్టమొదటిది ఇదే
- 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి.... 3వేల మందికి కొత్తగా ఉద్యోగాలు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

## నాలుగో రోజూ నీరసమే..



5 లో

- నిఫ్టీ మళ్లీ 25,100 దిగువకు చేరింది
- విదేశీ మదుపర్ల అమ్మకాలూ ఇందుకు తోడయ్యాయి
- రోజంతా నష్టాల్లోనే కొనసాగింది
- ఇంట్రాడేలో 81,607.84 వద్ద కనిష్టాన్ని తాకిన సూచీ

## రష్యా విమానాలను కూల్చేయాలి



3 లో
6 లో

- తాజా పరిస్థితిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో భేటీ
- యుద్ధం రష్యాను ఓ 'పేపర్ టైగర్'గా మార్చేసిందంటూ వ్యంగ్యాస్త్రాలు

## ఢిల్లీలో ఎనర్జీ లీడర్షిప్ సదస్సు



3 లో

- ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- భారత్ అంతర్జాతీయ ఇంధన రంగంలో కీలక పాత్ర పోషిస్తోందని వెల్లడి

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### కోటి మంది మహిళలను
## కోటీశ్వరులను చేయడమే లక్ష్యం



3 లో

- ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరాలి
- మరో 10 మందికి ఉపాధి ఇచ్చే స్థాయిలో మహిళా సంఘాలు
- రానున్న కాలంలో ఎరువుల సరఫరా బాధ్యత మహిళా సంఘాలకే : మంత్రి పొన్నం ప్రభాకర్

### సోషల్ మీడియాపై
## నియంత్రణ అవసరం

- ఎక్స్ వేసిన పిటిషన్ కొట్టేసిన హైకోర్టు
- ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా నిర్వహణ కుదరదు
- ఎట్టి పరిస్థితిలో వాదనలు అనుమతించబోమని వ్యాఖ్య



భారత ప్రభుత్వంపై ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్‌కు సంబంధించిన సోషల్ మీడియా ఎక్స్ దాఖలు చేసిన పిటిషన్ను కర్ణాటక హైకోర్టు కొట్టివేసింది.

6 లో

## ఇది పూర్వజన్మ సుకృతం



2 లో

- ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలతో నా కళ్లు చెమ్మగిల్లుతున్నాయి
- ఆరెంపులలో వేడుకగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## అంతా ఇంతే!



వాళ్లలో చీలికలంటే ఇదేనేమో సార్

### బీహార్‌లో విజయానికి..
## కాంగ్రెస్ కసరత్తులు

- 10 పాయింట్ల ప్రణాళిక ప్రకటించిన రాహుల్
- కాంట్రాక్టుల్లోఈబీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ
- అతి పిఛ్రా న్యాయ సంకల్ప్ సింపోజియంలో కాంగ్రెస్ ఎన్నికల సభ



వివరాలు-6లో

## నిరుద్యోగులకు భరోసా ఏది..?



3 లో

- ప్రభుత్వం స్పష్టత నివ్వకపోవడంతో నిరుద్యోగుల్లో పెరుగుతున్న ఆందోళన
- జాబ్ క్యాలెండర్‌ను వెంటనే ప్రకటించాలి
- ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 2లక్షల ఉద్యోగాల ఖాళీలు
- దశల వారీగా ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయాలి
- మంత్రి శ్రీధర్ బాబుతో బీసీ నేత కృష్ణయ్య భేటీ
- నిరుద్యోగ సమస్యను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని వినతి

### సీఎం రేవంత్ సమక్షంలో
## 26న బతుకమ్మ సంబురాలు

- బతుకమ్మ కుంటలో ముమ్మరంగా ఏర్పాట్లు
- 29న సరూర్ నగర్ స్టేడియంలో గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ బతుకమ్మ ఉత్సవం అధికారులతో సమీక్షించిన సి.ఎస్ కె. రామకృష్ణా రావు

ఈ నెల 26న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత బతుకమ్మకుంటలో నిర్వహించే బతుకమ్మ సంబురాలను విజయవంతం చేయడానికి సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు.



2 లో



"విజయం అనేది ఒక రోజు జరిగే సంఘటన కాదు, అది ప్రతి రోజూ జరిగే శ్రమ ఫలితం."
- ధోని



"నీకు నువ్వే గొప్ప పోటీ. నీ గతాన్ని నువ్వే ఓడించాలి."
- పీవీ సింధు



"బలహీనతలను గుర్తించు, వాటిని అధిగమించు."
- విరాట్ కోహ్లీ



### ప్రజా పాలనలో..

# అభివృద్ధి పథంలో మహిళలు

● మహిళా సంఘాల్లోని పారిశ్రామిక వేత్తలుగా రాణిస్తున్న 67 లక్షల మంది ● అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ● వైఎస్సార్ హయాంలో మహిళలకు పావలా వడ్డీ రుణాలు ● నేడు సీఎం రేవంత్ నాయకత్వంలో మహిళలకు వడ్డీలేని రుణాలు ● పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజా పాలనలో మహిళలు అభివృద్ధి పథంలో పయనించడం శుభ పరిణామమని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు.బంజారాహిల్స్ లోని ఎన్బిటి నగర్ లో రూ.93.50 లక్షలతో నిర్మించిన మహిళా భవన్ ను ప్రారంభించిన మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మహిళా సోదరీమణులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు. మహిళలు అభివృద్ధి పథంలో నడుస్తున్నారు. 67 లక్షల మంది మహిళలు మహిళా సంఘాల్లో ఉండి పారిశ్రామిక వేత్తలుగా రాణిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పొన్నం అన్న సారధ్యంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. వైఎస్సార్ హయాంలో మహిళలను పావలా వడ్డీ తోసుకొచ్చి లక్షాధికారులను చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం బ్యాంకు లు మహిళా సంఘాలు అంటే ఎంత లోనైన ఇస్తున్నారు. వడ్డీలేని రుణాలు మహిళా సంఘాలకు అందిస్తూ పెట్రోల్ బంకులు ,ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రములు ,కుట్టు మిషన్ లు ,పిల్లలకు మహిళా సంఘాలు ద్వారా బట్టలు కట్టించే కార్యక్రమాలు చేస్తున్నాం. మహిళా సంఘాల సభ్యులకు ఇన్సూరెన్స్ పెట్టాం. మహిళా సంఘం సభ్యులు ఏదైనా ప్రమాదం జరిగి చనిపోతే రూ.10 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తున్నాం. 410 మంది మరణిస్తే రూ.41 కోట్ల రూపాయలు భీమా చెల్లించాం. సాధారణంగా చనిపోతే లోన్ భీమా పథకం అమలు చేస్తున్నారు..దీని వల్ల మనం తీసుకున్న లోన్ నుండి 2 లక్షల రూపాయల మాఫీ అమలు అవుతుంది. మహిళా సంఘాలకు యూనిఫాం ఉండాలని చేనేత కార్మికులకు పని కల్పించి ఒక్కో మహిళకు రెండు చీరలు అందిస్తున్నాం. పోషణ మాసం ప్రారంభించాం..గర్భిణీ స్త్రీలు మంచి బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని పోషణ మాసం కార్యక్రమంలో వారికి అవగాహన కల్పిస్తున్నాం. గతంలో అంగన్వాడీ టీచర్ లకు సెలవులు ఉండకపోయేది..సమ్మర్ లో కూడా హాలిడేస్ ఇచ్చాం. అంగన్వాడీ టీచర్లకు ఇంగ్లీష్ ట్రైనింగ్ ఇచ్చాం గర్భిణీ స్త్రీలు వస్తే కింద కూర్చోవద్దని వారికి బల్లలు ఏర్పాటు చేస్తున్నాం. సాధారణ మహిళల నుండి ఈ స్థాయి కి ఎదిగాం. ఇందిరమ్మ ఉక్కు మహిళగా నిలబడింది.. ఎక్కడ రాజి లేకుండా యుద్ధాల్లో కూడా నిలబడి స్ఫూర్తిగా నిలిచింది. రెండు రోజుల్లో పెండింగ్ లో అర్పి ల జీతాలు వేస్తాం. రూ.93 లక్షలతో ఇక్కడ మహిళా భవనం ప్రారంభించుకున్నాం.. 30 లక్షలతో అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేసుకున్నాం అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

మంత్రి సీతక్కతో అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ భేటీ

సచివాలయంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కలిసిన ఐ ఎన్ టి యు సి అనుబంధ తెలంగాణ స్టేట్ ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు దసరా సెలవులు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడి లబ్ధిదారులకు టేక్ హోమ్ రేషన్ రూపంలో పౌష్టికాహారం అందజేస్తామని, అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు బతుకమ్మ ఆడుకునే అవకాశం కల్పించాలని మంత్రి సీతక్క కి వినతి పత్రం సమర్పించిన అంగన్వాడీ టీచర్లు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క. అంగన్వాడి కేంద్రాలకు దసరా సెలవులు ప్రకటించే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చిన మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపిన అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు.

# దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణలో అమలు

● సంక్షేమ పథకాల అమలుతో ప్రజల్లో సంతోషం ● గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం ● గత ప్రభుత్వంలో ఇక్కడ ఉపాధి ఉంటే..కొల్లూరులో ఇల్లు నిర్మాణం ● మా ప్రభుత్వంలో ఎక్కడ ఉపాధి ఉంటే అక్కడే ఇల్లు నిర్మించేలా ప్రణాళికలు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేస్తున్నదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం బంజారాహిల్స్ లోని ఎన్బిటి నగర్ లో రూ.93.50 లక్షలతో నిర్మించిన మహిళా భవన్ ను ప్రారంభం రూ.29.8 0 లక్షలతో ని అంగన్వాడి నూతన భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు.మహిళలకు బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు. చాలా కాలంగా మాటలకే పరిమితమై ఆచరణ కానీ పనులు ఇప్పుడు హైదరాబాద్ మొత్తం అమలవుతున్నాయి. తెలంగాణ మన నీళ్ళు నిధులు నియామకాల పై జరిగింది..తెలంగాణ కి అన్యాయం జరిగిందని రాష్ట్రం తెచ్చుకుంటే రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా హైదరాబాద్ కి అన్యాయం జరిగింది.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రాగానే అప్పుడు అమలు కానీ హామీలు ఇప్పుడు అమలు చేస్తున్నాం.. దానికి నిదర్శనం ఈ మహిళా భవనం ప్రారంభోత్సవం. నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం..ఎవరికైనా రాకపోతే రేషన్ కార్డు అప్లై చేసుకోవాలి. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. పేదలకే పరిమితమైన సన్న బియ్యం పేదలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున పంపిణీ చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదు. తెలంగాణ లో మాత్రం చేస్తున్నాం. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం. గత ప్రభుత్వం లో ఇక్కడ ఉపాధి ఉంటే..కొల్లూరు లో ఇల్లు నిర్మించారు. మా ప్రభుత్వంలో ఎక్కడ ఉపాధి ఉంటే అక్కడ ఇల్లు నిర్మించేలా ప్రణాళికలు వేస్తున్నాం. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. ఇప్పటి



వరకు 225 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు..7430 కోట్ల రూపాయల విలువైన ప్రయాణం చేశారు. మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నాం.. మొన్న 41 కోట్ల రూపాయలు వడ్డీ ప్రభుత్వం చెల్లించింది. పోషణ మాసం కార్యక్రమం నడుస్తుంది.పిల్లందరికి ఆరోగ్యంగా ఉంచేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.



# గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

● హైదరాబాద్‌లో హెచ్‌సిఏ హెల్త్ కేర్ ' జీసీసీ ప్రారంభం ● అమెరికా వెలుపల, భారత్‌లో మొట్టమొదటిది ఇదే ● 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి.... 3వేల మందికి కొత్తగా ఉద్యోగాలు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ను 'గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'హెచ్సీఏ హెల్త్కేర్' సంస్థ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. 'హెచ్సీఏ హెల్త్కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం 70 బిలియన్ డాలర్లు' అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. 'ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం. ఇది హైదరాబాద్కున్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం' అని పేర్కొన్నారు.

'4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా, ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ఐటీ, సప్లై చైన్, ప్రొక్యూర్మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయి' అని చెప్పారు. 'హైదరాబాద్ గ్లోబల్ హెల్త్కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోంది. ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోంది. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుంది' అని అన్నారు.

కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్ష్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రేవంత్ సమక్షంలో

# ఈనెల 26 న బతుకమ్మ సంబురాలు

● బతుకమ్మ కుంటలో ముమ్మరంగా ఏర్పాట్లు ● 29 న సరూర్ నగర్ స్టేడియంలో గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ బతుకమ్మ ఉత్సవం అధికారులతో సమీక్షించిన సి.ఎస్ కె. రామకృష్ణా రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఈనెల 29 న సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించే భారీ బతుకమ్మ కార్యక్రమంతో పాటు, ఈ నెల 26న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత బతుకమ్మకుంటలో నిర్వహించే బతుకమ్మ సంబురాలను విజయవంతం చేయడానికి సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. 29 న నిర్వహించే కార్యక్రమం గిన్నిస్ బుక్ రికార్డ్ లో నమోదయ్యే అవకాశం ఉన్నందున విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లపై నేడు సంబంధిత ఉన్నతాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ, అంబర్ పేట్ లో ప్రభుత్వం పునరుద్ధరించిన బతుకమ్మ కుంట లో నిర్వహించే బతుకమ్మ సంబరాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి 26 న పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో హాజరవుతున్నందున తగు ఏర్పాట్లను చేపట్టాలని జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులను ఆదేశించారు. బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఆహ్వానాలను ప్రజాప్రతినిధులు, వీఐపీ లకు సకాలంలో పంపించాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ను ఆదేశించారు. సాయంత్రం 4 గంటల నుండే పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మ కుంటకు చేరుకునే అవకాశమున్నందున శానిటేషన్, తగు బందోబస్తు, తాగునీటి సదుపాయం తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. అదేవిధంగా, 29 న సరూర్ నగర్ స్టేడియంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ కార్యక్రమం గిన్నెస్ బుక్ రికార్డ్ లో నమోదయ్యే అవకాశం ఉందని, ఈ కార్యక్రమంలో దాదాపు 10 వేలకు పైగా మహిళలు బతుకమ్మలతో హాజరవుతారని వెల్లడించారు. సరూర్ నగర్ స్టేడియంలోనూ మహిళలకు మౌలిక సదుపాయాల ఏర్పాటు తో పాటు స్టేజి ఏర్పాట్లు, విద్యుదీకరణ, శానిటేషన్ లను చేపట్టాలని రామకృష్ణా రావు స్పష్టం చేశారు. వీటితో పాటు, 27 న ట్యాంక్ బండ్ పై సాయంత్రం బతుకమ్మ కార్నివల్, 29 న పీపుల్స్ ప్లాజా, 30 న ట్యాంక్ బండ్ పై పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశామని టూరిజం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వెల్లడించారు. ఈ కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయడానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, నగర పోలీస్ కమీషనర్ సి.వీ. ఆనంద్, ఆర్టీసీ ఎం.డీ సజ్జనార్, హైడ్రా కమీషనర్ రంగనాథ్, జీహెచ్ ఎంసీ కమీషనర్ కర్ణన్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, టూరిజం ఎండీ వల్లూరు క్రాంతి, హైదరాబాద్, రంగా రెడ్డి జిల్లాల కలెక్టర్లు హరిచందన, నారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమీషనర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ.1618 కోట్లు చెల్లింపు

● జోరుగా కొనసాగుతున్న ఇండ్ల నిర్మాణాలు ● ప్రస్తుత వారంలోనే రూ. 188 కోట్లు విడుదల హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు రూ. 1612.37 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి వసతి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదనీ, ఈ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.12 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా, ఇంతవరకు సుమారు ఒక లక్షా యాభై వేలకు పైగా చెల్లింపులు చేసినట్లు ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటి నిర్మాణపు పనుల దశలను బట్టి లబ్ధిదారులకు విడతల వారీగా మొత్తం 5 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామని వివరించారు. లబ్ధిదారుల్లో ఎవరికైనా బిల్లు మొత్తం జమ కానిపక్షంలో, వారు తమ అక్కౌంట్ ఉన్న బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్ ను ఖాతాకు అనుసంధానించుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 వేల పైచిలుకు గ్రామాలు, సుమారు 4 వేల మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు జోరుగా సాగుతున్నాయని, అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అధునాతన టెక్నాలజీని వినియోగించుకుంటూ ప్రతి సోమవారం నాడు లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈ వారంలోనే (24 సెప్టెంబర్ నాటికి) రికార్డు స్థాయిలో 17 వేల ఇండ్ల పురోగతికి సంబంధించిన బిల్లుల నిమిత్తం రూ.188.35 కోట్లను లబ్ధిదారులకు విడుదల చేసినట్లు ఆ ప్రకటనలో తెలిపారు. ఇంతవరకు విడుదల చేసిన బిల్లుల వివరాలు ఇవీ.. బేస్ మెంట్ స్థాయి : రూ. 1210.76 కోట్లు (1,21,076 ఇండ్లకు), రూఫ్ లెవల్ (గోడలు పూర్తి) : రూ.252.64 కోట్లు (25,264 ఇండ్లకు), రూఫ్ క్యాస్టెడ్ (శ్లాబ్ పూర్తి) : రూ. 155.44 కోట్లు (7,772 ఇండ్లకు), ఈ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలకు ఆధార్ నెంబరు ఆధారంగా నేరుగా నిధులు జమ చేస్తున్నట్లు ఎండి వి.పి. గౌతం పేర్కొన్నారు.

### 1258 మంది సింగరేణి బదిలీ వర్కర్లను

# జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వుల విడుదల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ లో పనిచేస్తూ 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి - 1 గా క్రమబద్ధీకరించేందుకు వీలుగా సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది. 2024 డిసెంబర్ 31 మరియు అంతకు ముందు తమ సంవత్సరకాలం సర్వీసు చేసిన వారిని భూగర్భ గనుల్లో అయితే 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనుల్లో లేదా సర్ఫేస్ లో అయితే 240 మస్టర్లు పూర్తి చేసి ఉన్న బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించడానికి యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు లతో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు క్రమబద్ధీకరణ ప్రతిపాదనలు పంపించాల్సిందిగా జనరల్ మేనేజర్ (పర్సనల్) , ఐ ఆర్ పి ఎం బుధవారం అన్ని ఏరియాలకు ఒక సర్క్యులర్ జారీ చేశారు. కాగా , ఏరియాల వారీగా రామగుండం-2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించటం జరుగుతుంది. అలాగే భూపాలపల్లి ఏరియాలో 250 మందికి, శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, రామగుండం-3 అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం-1 లో 156 మందికి, మందమర్రిలో 64 మందికి, కార్పోరేట్ లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

## మేడారం అభివృద్ధి పనులపై వేగం పెంచిన ప్రభుత్వం

అధికారులతో మంత్రులు సీతక్క, సురేఖ సమీక్ష



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు సంబంధించి చేపట్టిన మేడారం అభివృద్ధి పనులపై ప్రభుత్వం వేగం పెంచింది. సీఎం రేవంత్ రెడ్డి మంగళ వారం నాడు అధికారికంగా ప్రణాళికను ఖరారు చేయగా, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనలతో సచివాలయం నుంచి మంత్రి సీతక్క, వరంగల్ నుంచి మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . సమావేశానికి దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, ఆర్ అండ్ బీ ఈఎన్సీ మోహన్ నాయక్, పంచాయతీ రాజ్ ఈఎన్సీ ఎన్. ఆశోక్, దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ, "మేడారం అభివృద్ధి ప్రణాళిక సీఎం రేవంత్ రెడ్డి ఖరారు చేయడంతో కౌంట్డౌన్ ప్రారంభమైంది. ఇది ఒక మహాఘట్టం. ఈ చరిత్రాత్మక పనిలో మీరు అందరూ భాగమవుతున్నారు. ఈ కృషి శాశ్వతంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. మేడారం కీర్తి వెయ్యేళ్లు నిలిచేలా అభివృద్ధి పనులు ఉండాలని....భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని అని మంత్రులు స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యాల కోసం మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులు ఆదేశించారు. అలాగే మేడారం అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించి వర్కింగ్ డ్రాయింగ్స్, స్ట్రక్చరల్ డిజైన్లు అత్యంత వేగంగా పూర్తి చేయాలని, తదనుగుణంగా పనుల అంచనాలను సిద్ధం చేసి టెండర్లు తక్షణమే పిలవాలని మంత్రులు ఆదేశించారు.

## ఇది పూర్వజన్మ సుకృతం

ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలతో నా కళ్లు చెమ్మగిల్లుతున్నాయి

● ఆరెంపులలో వేడుకగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు ● రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చూస్తుంటే ఆనందంతో తన కళ్లు చెమ్మగిల్లుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ జీవితానికి భగవంతుడు ఇచ్చిన ఈ అవకాశంతో మనసు ఉప్పొంగుతోందని, ఈ జన్మకు ఇంతకంటే మధురక్షణాలు లేవని ఆయన అన్నారు. తన పాలేరు నియోజకవర్గంలోని ఆరెంపుల గ్రామంలో బుధవారం జరిగిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల కార్యక్రమంలో ఆయన సంప్రదాయ వస్త్రాలతో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో మంత్రి పొంగులేటి తన అంతరంగాన్ని ఆవిష్కరించారు. ఎన్నకల హామీలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల గురించి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి గారు చెబితే ప్రతిపక్షాలు హేళన చేశాయని అన్నారు. ఈ ప్రభుత్వానికి నిధులు లేవని కేవలం ఇళ్లకోసం కాగితం ముక్కలిచ్చి ప్రజలను మోసం చేస్తారని ఎద్దేవా చేశారని గుర్తుచేశారు. అవన్నీ వట్టిమాటలేఅని నిరూపిస్తూ ఇప్పుడు రాష్ట్రంలో 4.50 లక్షల ఇండ్లను నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేయడమేగాక ఇప్పుడు గృహప్రవేశాలు ప్రారంభం కావడం ఆనందకరమన్నారు.గతంలో రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టించారని ఇప్పుడు మళ్లీ రేవంత్రెడ్డిగారి నాయకత్వంలో మళ్లీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఈ పథకాని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సహచర మంత్రులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున ఎక్కడా ఒక్క రూపాయి అవినీతి జరగకుండా ముందుకు సాగుతోందని అన్నారు. పాలేరు నియోజకవర్గ ప్రజల అభిమానంతో ఎమ్మెల్యేగా ఎన్నికై రాష్ట్ర మంత్రి వర్గంలో పేదలకు గూడు కల్పించే హౌసింగ్ శాఖకు మంత్రి కావడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. గత ప్రభుత్వం పేదలకు ఇండ్లు కడితే కమీషన్లు రావన్న ఆలోచనతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి భారీ అవినీతికి పాల్పడిందన్నారు. ఏకంగా గృహ నిర్మాణశాఖను చీలికలు పేలికలు చేసి చివరికి ఆ శాఖనే లేకుండా చేసిందన్నారు. అప్పటికి ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో ఏడాదికి లక్ష ఇండ్లు కట్టినా పదేళ్లలో పేదలకు పది లక్షల ఇండ్లు దక్కేవని అయితే కేవలం ధనాశతో ఈ పథకాన్ని పక్కన పెట్టారని ఆరోపించారు. కమీషన్ల కక్కుర్తితో కాళేశ్వరానికి పునాది వేసిందీవారే, ప్రారంభించిందే వారేనని అయితే భగవంతుడు ఈ అన్యాయాన్ని చూసినందున ఆ ప్రభుత్వాధినేత దొరవారు దిగిపోయే నెలన్నర ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోయిందని దీంతో వారి వ్యవహారం బట్టబయిలైందన్నారు. ఈ ప్రాజెక్ట్ లో అవినీతిపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తితో విచారణ జరిపిస్తే వారి అవినీతి కథకథలుగా బయటపడిందని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో 5లక్షల మెట్రిక్ టన్నులకూ పైగా కెపాసిటీ కలిగిన గోదాములు కట్టి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. రానున్న యాసింగిలో కూడా రైతులకు బోనస్ ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన రేషన్ కార్డుల మంజూరు, గత 21 నెలల్లో ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించి రానున్న కాలంలో ప్రజలు మరింత మద్దతు తెలపాలని మంత్రి పొంగులేటి కోరారు.కార్యక్రమంలో భాగంగా మహిళలకు రేషన్ కార్డుల అందజేశారు.

## తెలంగాణలో అల్పపీడన ప్రభావం

● ఈ నెల 30 వరకు భారీ వర్షాలు ● అధికారులు అప్రమత్తంగా ఉండాలి ● హెచ్చరించిన వాతావరణ శాఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అల్ప పీడనాల ప్రభావంతో తెలంగాణలో ఈ నెల 30వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న అల్పపీడనం 12 గంటల్లో బలహీనపడే అవకాశం ఉందని పేర్కొంది.. గురువారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, అది ఈనెల 26 నాటికి వాయుగుండంగా మారనుందని వాతావరణకేంద్రం వెల్లడించింది. తదుపరి ఈ వాయుగుండం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈనెల 27న తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఇవాళ, రేపు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శుక్రవారం భారి నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. బుధవారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది.



"తప్పులు చేయడం తప్పు కాదు, వాటినుండి నేర్చుకోకపోవడమే నిజమైన తప్పు."
- రతన్ టాటా



"కష్టాలనుండి పెరుగుదల పుడుతుంది."
- ఆర్నాల్డ్ శ్వార్జెనెగ్గర్



"ఆలోచనలు శక్తివంతమైన ఆయుధాలు, వాటిని సానగా మార్చుకోవాలి."
- ఐన్‌స్టీన్

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

● ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరాలి ● మరో 10 మందికి ఉపాధి ఇచ్చే స్థాయిలో మహిళా సంఘాలు
● రానున్న కాలంలో ఎరువుల సరఫరా బాధ్యత మహిళా సంఘాలకే రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రానున్న కాలంలో ఎరువుల సరఫరా మహిళా సంఘాలకే అప్పగించనున్నట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.బుధవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా, శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం)లో బ్యూటీషియన్, టైలరింగ్, జ్యూట్ బ్యాగ్, ఆటో డ్రైవింగ్ లో శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం, పోషణ మాస ఉత్సవం, బతుకమ్మ ఉత్సవాలకు మంత్రి సీతక్క రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్బంగా పోషణ మాసం, బతుకమ్మ వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్,సీతక్క. అనంతరం రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.రానున్న సీజన్లో ఎరువుల సరఫరా మహిళా రానున్న సీజన్లో సంఘాల ద్వారానే చేస్తాం.. స్వయం సహాయక సంఘాల మహిళలు ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. 7వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలు విజయవంతంగా నిర్వహించాయి.. మహిళా సంఘాల ద్వారా ఎరువుల సరఫరా కూడా విజయవంతం అవుతుంది.. మహిళా ప్రాంగణంలో విజయవంతంగా ఆటో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న 15 మంది మహిళలకు డ్రైవింగ్ లైసెన్సు ఫీజు భరిస్తాం..రాష్ట్రంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకొని సుమారు 225 కోట్ల ప్రయాణాలు చేశారని, తద్వారా 7500 కోట్ల రూపాయల ఆదా పొందారు..హైదరాబాదులో మహిళలకు ఐదువేల ఎలక్ట్రికల్ ఆటోలు తీసుకురానున్నం.. ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో చేరాలి రాష్ట్రంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణం, అర్హత ఉన్న వారందరికీ తెల్ల రేషన్ కార్డులు, సన్నబియ్యం, స్వయం సహాయక సంఘాలను బస్సులు, పెట్రోల్ బంకులకు యజమానులుగా చేయడం వంటి అనేక కార్యక్రమాలు విజయవంతంగా నడుస్తున్నాయి.

ఆర్టీసీలో మహిళ సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేశాం..ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 47 బస్సులు ఆర్టీసీలో మహిళా సంఘాల ద్వారా అద్దెకు నడుస్తున్నాయి.. తద్వారా మహిళా సంఘాలు ఆదాయం పొందుతున్నాయి..మహిళా ప్రాంగణానికి పూర్వ వైభవం తీసుకొచ్చామని, ఈ ప్రాంగణాన్ని మొక్కలు నాటి



అందంగా తీర్చిదిద్దాలి. మహిళా ప్రాంగణ స్థలంలో స్వయం సహాయక సంఘాల ద్వారా పెట్రోల్ బంకు ఏర్పాటుకు పరిశీలించాలని అధికారులను ఆదేశిస్తున్న అని మంత్రి పొన్నం పేర్కొన్నారు .

## టీజీ ఎస్పీడీసీఎల్లో
# ఘనంగా బతుకమ్మ వేడుకలు

● ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ స్వాగతం పలికిన సీఎండీ ముషారఫ్ ఫారూఖీ, డాక్టర్ ఎం. తులసి నాగరాణి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : టీజీ ఎస్పీడీసిఎల్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ మింట్ కంపౌండ్ లోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన బతుకమ్మ వేడుకలకు పర్యావరణం, అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగాను, సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ , ఐఏఎస్ గౌరవ అతిధులుగాను పాల్గొని బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించామని ఎలక్ట్రిసిటీ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, జనరల్ మేనేజర్ డాక్టర్ ఎం. తులసి నాగరాణి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మహిళా సోదరీమణులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మహిళలు అభివృద్ధి పథంలో నడుస్తున్నారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి పొన్నం సారథ్యంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన విషయాన్ని మరువరాదన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిన నేపథ్యంలో మహిళలు ప్రయాణాలు సాఫీగా సాగుతున్నాయన్నారు. రానున్న రోజుల్లోనూ మహిళలకు పెద్ద పీట వేస్తామని మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చారు. కాగా ఈ కార్యక్రమంలో పలువురు మహిళా ఉద్యోగినులు పాల్గొని భక్తి శ్రద్ధలతో బతుకమ్మకు పూజలు చేసి సంతోషంగా ఆడి పాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. తులసి నాగరాణి తో పాటు సంస్థ డైరెక్టర్లు శివాజీ, డా. నరసింహులు, చక్రపాణి, కృష్ణా రెడ్డి, సీజీఎంలు సుధా మాధురి, శోభారాణి, మహిళా సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ టీ. కవిత, ఫైనాన్స్ సెక్రటరీ కె.లత, ఉపాధ్యక్షురాలు మంగమ్మ , సత్యమ్మ , ఇతర ఉద్యోగినులు పాల్గొన్నారు.

# రూ 525.36 కోట్లతో మున్నేరుకు రిటైనింగ్ నిర్మాణం

● పనుల ప్రగతిని రెగ్యులర్‌గా మానిటరింగ్ చేస్తున్న మంత్రులు పొంగులేటి, తుమ్మల ● పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజా ప్రభుత్వం ● వరంగల్ నీట్ నిపుణులతో నాణ్యతా పరీక్షలు ● రెండు వైపుల సర్వీసు రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఖమ్మం నగర ప్రజల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంకై రూ 525.36 కోట్ల వ్యయంతో మున్నేరుకి రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణలో విద్య, వైద్యం, వ్యవసాయ మార్కెటింగ్, వర్తక, వ్యాపార రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఖమ్మం అగ్రగామిగా నిలుస్తుంది. అయితే ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగు ప్రతి ఏటా వర్షాకాలంలో ఉధృతంగా పొంగి, పరిసర ప్రాంతాల ఇండ్లు, వర్తక , వ్యాపార సంస్థలు, పంటలు వరద ముంపు కి గురవుతున్నాయి. మారిన వాతావరణ మార్పుల ప్రభావం వల్ల వస్తున్న ఆకస్మిక వర్షాలు, క్లౌడ్ బస్ట్ లతో ప్రభుత్వ మౌలిక వసతులకు కూడా తీవ్ర నష్టం జరుగుతున్నది. పనులకు వెళ్ళిన వారు, ఇంటికి వచ్చి సామాన్లు, నిత్యావసరాలు సర్దుకునే వెసులుబాటు లభించదు. దీనితో వందలాది కుటుంబాలు సర్వస్వం కోల్పోయి, కట్టు బట్టలతో రోడ్డున పడుతున్నాయి. రోడ్లు ,విద్యుత్ స్తంబాలు, సబ్ స్టేషన్లు, పాఠశాల భవనాలు, తాగునీటి వసతు లు, పైపు లైన్లు , ఆరోగ్య కేంద్రాలు దెబ్బతింటున్నవి. రూరల్ మండలం లో పంటలు ముంపుకు గురవుతాయి. ఉదాహరణకు 2024 సెప్టెంబర్లో సంభవించిన క్లౌడ్ బస్ట్ తో మున్నేరుకు వచ్చిన ఆకస్మిక వరద ముంపుతో ప్రభుత్వ మౌలిక సదుపాయాలకు రూ. 757 కోట్ల నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి పర్యటించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. మున్నేరు వాగు రివిట్మెంట్ వాల్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మున్నేరు వాగుకు 5,863 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుండి గరిష్టంగా 10 వేల క్యూమెక్స్ వరద ప్రవహిస్తుంది. ఖమ్మం నగరం మధ్య నుండి ప్రవహిస్తున్న మున్నేరు వాగుకు ఎడమ వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 379 క్యూమెక్స్ , కుడి వైపు డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా 605 క్యూమెక్స్ వరద డిశ్చార్జ్ అవుతుంది. పరివాహక ప్రాంతం, నగరం నుంచి వచ్చే వరద గరిష్ట స్థాయిని దృష్టిలో ఉంచుకుని, మున్నేరు వాగు కు రెండు వైపుల సిమెంట్ కాంక్రీట్ రక్షణ గోడ పనులను ప్రభుత్వం మంజూరు చేసింది.మున్నేరు వాగు వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రూ.525.36 కోట్ల వ్యయంతో మున్నేరు వాగు కు రెండు వైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను 2024 మార్చి నెలలో ప్రారంభించారు. మున్నేరు వాగుకు రెండు వైపుల ఖమ్మం రూరల్ మండలంలో 8.5 కిలోమీటర్లు, ఖమ్మం అర్బన్ మండలంలో 8.5 కిలోమీటర్లు మొత్తం 17 కిలోమీటర్లు పొడవున 10-15 మీటర్ల ఎత్తున రిటైనింగ్ వాల్ తో పాటు, సర్వీసు రోడ్డు , డ్రైనేజ్ వ్యవస్థ సదుపాయంతో ప్రారంభించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. పనుల నాణ్యతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది. వరంగల్ నీట్ నిపుణులతో పనుల ప్రమాణాలను తనిఖీ చేయిస్తున్నది. రిటైనింగ్ వాల్ పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ %డ% సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నారు.

ఖమ్మం అర్బన్ మండలం లో మల్లేమడుగు, దానవాయి గూడెం, బుర్హాన్ పురం, ఖమ్మం గ్రామాలు , ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, గొల్లపాడు, గుడిమల్ల, గుర్రాలపాడు, ఏదులాపురం గ్రామాలకు చెందిన మొత్తం 245.12 ఎకరాల భూసేకరణలో 106.21 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. 138.31 ఎకరాల పట్టా భూమిలో ఇప్పటివరకు 69.12 ఎకరాలను సేకరించడం జరిగింది. భూ సేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతున్నది.

నిర్వాసితులకు పరిహారంతో పాటు, ఇండ్ల స్థలాలు కేటాయించుటకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో 139.27 ఎకరాల్లో లే-అవుట్ ను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది. ఈ లే-అవుట్ నందు 1,666 కుటుంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించనున్నారు. అన్ని మౌలిక వసతులతో మోడల్ కాలనీగా ఇది అభివృద్ధి చెందుతుంది.మున్నేరు రీటైనింగ్ వాల్ పనులు పూర్తయితే, ఖమ్మం పురోభివృద్ధికి మైలు రాయిగా నిలుస్తుంది. దశాబ్దాల సమస్యను పరిష్కరించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుంది.

# నిరుద్యోగులకు భరోసా ఏది..?

● ప్రభుత్వం స్పష్టత నివ్వకపోవడంతో నిరుద్యోగుల్లో పెరుగుతున్న ఆందోళన ● జాబ్ క్యాలెండర్ను వెంటనే ప్రకటించాలి
● ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 2లక్షల ఉద్యోగాల ఖాళీలు ● దశల వారీగా ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయాలి
● మంత్రి శ్రీధర్ బాబుతో బీసీ నేత కృష్ణయ్య భేటీ ● నిరుద్యోగ సమస్యను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని వినతి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఓయూ విద్యార్థి నాయకులు ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో ఐటీ పరిశ్రమల శాఖ, సమాచార శాఖా మంత్రివర్యులు శ్రీధర్ బాబుతో చర్చలు జరిపారు. నిరుద్యోగ నాయకుడు అశోక్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష తొమ్మిది రోజులకు చేరుకున్నది. ఆయన ఆరోగ్యం బాగా క్షీణించినది. ఆయనతో చర్చలు జరిపి సమస్య పరిష్కరించడానికి చొరవ తీసుకోవాలని కోరారు. ఈ చర్చలలో గుజ్జ కృష్ణ, లాల్ కృష్ణ, చెరుకు మనికంఠ, రవి కుమార్ యాదవ్, అనంతయ్య, రాజు నేత, లింగం యాదవ్, రాజు గౌడ్, కోన మహేందర్, శివ, నరేష్, కులదీప్ సింగ్, లక్ష్మణ్, లక్ష్మి కాంత్, వీరేశ్, సునీల్ మనోజ్, ఓయూ విద్యార్థి నాయకులూ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కృష్ణయ్య మాట్లాడారు.ప్రభుత్వం వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీకై ఉన్నత స్థాయి సమావేశం జరపాలని కోరారు. ఎన్నికల వాగ్దానం ప్రకారం భర్తీ చేయాలనే తపన కనిపించడం లేదు అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికి ప్రత్యక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రైవేటు రంగం ఐటి తదిదర ఉద్యోగాలతో పాటు ప్రభుత్వ శాఖలలో అన్ని శాఖలలో ముఖ్యంగా విద్య, వైద్యం, రెవిన్యూ, పంచాయత్ రాజ్య శాక ఉద్యోగాలను పూర్తి స్థాయిలో భర్తీ చేయాలనీ కోరారు.కొత్త జిల్లాలు ఆఫీసులు ఏర్పాటు చేయడం వలన 40వల ఉద్యోగాలు వివిధ శాఖల, టీచర్ల పోస్టులు 30 వేలు, పోలీస్ శాఖలలో 20వేల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం జూన్ 2న తెలంగాణా ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా జాబ్ క్యాలెండరు ప్రకటిస్తారని నిరుద్యోగులంత ఎదురు చూశారు. కాని ప్రకటించ లేదు ఇప్పటి కైనా వెంటనే ప్రకటించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రేవంత్ ముఖమంత్రి కావడానికి నిరుద్యోగులు కారణమని వీరిని విస్మరించడం తగదని హెచ్చరించారు. రాష్ట్రంలో 7 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, అలాగే పెద్ద యెత్తున తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 డిఎస్పీ ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమిషనరేట్లు, 4.383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు పోస్టులు మంజూరు చేయలేదు. వీటికి పోస్టులు వెంటనే మంజూరు చేయాలి. వీటికి అన్ని స్థాయిలలో పోస్టులు మంజురు చేస్తే దాదాపు లక్ష పోస్టు అధనంగ వస్తాయి. ఇందులో డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా లెక్కించాలి. వాటిలో గ్రూప్-1 50 శాతం, గ్రూప్-2 లో 30 నుంచి 40 శాతం గ్రూప్ 4 తదితర పోస్టులు 100 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలి. ప్రభుత్వం 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కొందరు డైరెక్ట్ రిక్రూట్ మెంట్ కోటా క్రింద భర్తీ చేయవలిసిన గ్రూప్-1,2,3,4 సర్వీస్ ఉద్యోగాలను సరిగ్గా పూర్తి స్థాయిలో లెక్కించి గణన చేసి భర్తీ చేయడానికి ప్రతిపాదనలు పంప లేదు. ఎదో నామమాత్రంగా లెక్కించి ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికీ అన్ని శాఖలలో అడ్ హక్ ప్రమోషన్ల పేరుమీద భర్తీ చేశారు. కొందరు ఉన్నతాధికారులు డైరెక్టు రిక్రూట్ మెంట్ లెక్కించడంలో అన్యాయం చేస్తున్నారు. డైరెక్టు రిక్రూట్ మెంట్ కోటా పోస్టులను ప్రమోషన్ల క్రింద భర్తీ చేశారు. వెంటనే ఖాళీ ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని కృష్ణయ్య కోరారు.

# పత్రిక వార్తలతో పిటిషన్ సరికాదు

## పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు



తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణ హైకోర్టు బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది. విచారణ సందర్భంగా పిటిషనర్లపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎలాంటి ఆధారాలపై ఈ పిటిషన్లు వేశారని ప్రశ్నించింది. పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా పిటిషన్లు వేయడం సరికాదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికా కటింగ్స్ను ఆధారాలుగా పరిగణించలేమని హైకోర్టు పేర్కొంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం చట్టవిరుద్ధమంటూ ఇటీవల రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి, సిద్దిపేట జిల్లా చిన్నకోడూరుకు చెందిన జలపల్లి మల్లవ్వలు ఈ పిటిషన్లు వేశారు. ప్రభుత్వం 42% రిజర్వేషన్లతో పాటు పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రయత్నిస్తోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని వారు వాదించారు. రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదనే నిబంధనను ఉల్లంఘించిందని పేర్కొన్నారు. అందువల్ల పాత విధానంలోనే ఎన్నికలు నిర్వహించాలంటూ కోర్టును ఆశ్రయించారు. కానీ, ఈ వాదనలకు న్యాయపరమైన బలమేదీ లేదని హైకోర్టు స్పష్టం చేసి, పిటిషన్లను కొట్టివేసింది.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
సర్కిల్-2, ఉప్పల్
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
టెండరు నోటీసు నిట్ నెం.18/EEC-2/UPL/GHMC/2025-26, తేది: 23-09-2025
పని పేరు: 1 పని కోసం "ఉప్పల్ సర్కిల్-2 GHMCలో గుంతలను అటెండింగ్ చేయడానికి మరియు క్రాస్ కటింగ్ కోసం రోడ్డు మరియు గుంతల మరమ్మతు మిశ్రమాన్ని సేకరించడం". అంచనా వ్యయం: 4.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 26-09-2025 మ॥ 1.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ వి. హరిలాల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ డివిజన్ నెం. 2, GHMC, తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-2 ఉప్పల్, GHMC
DIPR.RO.No.8567-PP/CL/Advt/1/2025-26 , Dt: 24-09-2025

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
GHMC
గాజులరామారం సర్కిల్-26,
టెండరు ప్రకటన
నిట్ నెం.16/EE/Gajularamaram Circle/GHMC/2025-26, తేది: 24-09-2025
పనుల సంఖ్య: 3. పని పేరు: గాజులరామారం స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్వహణ మరియు నిర్వహణ వార్డు నెం. 125, గాజులరామారం, గాజులరామారం సర్కిల్ 26, కూకట్‌పల్లి జోన్, GHMC బేసిక్ అప్‌సెట్ ధర నెలకు: 330000/-,
సూరారం వార్డు.129, గాజులరామారం సర్కిల్ 26, కూకట్‌పల్లి మండలం, GHMCలోని TSIIC కాలనీలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్వహణ మరియు నిర్వహణ బేసిక్ అప్‌సెట్ ధర నెలకు: 265000/-,
వార్డ్ నెం. 129 TSIIC కాలనీలో స్పోర్ట్స్ థీమ్ పార్క్ నిర్వహణ మరియు నిర్వహణ. గాజులరామారం సర్కిల్‌లోని సూరారం 26 GHMC, కూకట్‌పల్లి జోన్, GHMC బేసిక్ అప్‌సెట్ ధర నెలకు: 100000/-. బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 25-09-2025 మ॥ 2.00 గం॥లకు. బిడ్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 08-10-2025 మ॥ 2.30 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్: 9849906776.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గాజులరామారం సర్కిల్-26, GHMC
DIPR.RO.No.8612-PP/CL/Advt/1/2025-26 , Dt: 24-09-2025

హైదరాబాద్ మెట్రోపోలిటన్ వాటర్ సప్లై & సీవరేజ్ బోర్డ్
చీఫ్ జనరల్ మేనేజర్ వారి కార్యాలయం (ఇంజనీరింగ్) ఓ & ఎం సర్కిల్ - III, గోషామహల్, హైదరాబాద్
ఇ-టెండర్ ప్రకటన
ETN.111/CGM(E)/O&MC-I/D1/2025-26/ Dt. 25.09.2025

| | టెండర్ ID | పనిపేరు | వ్యయం |
|---|---|---|---|
| 111 | 632087 | హసన్ నగర్ సెక్షన్, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ డివిజన్-I సబ్ డివిజన్ కింద ఒమర్ బిన్ ఖతార్ మసీదు సమీపంలోని H.No. 6-12-72,6-12-103, 6-12-105,6-12-132, 6-12-120 వద్ద 300mm డయా SWG మురుగునీటి లైన్‌ను పునర్నిర్మించడం, 300mm డయా SWG మురుగునీటి లైన్‌ను వేయడం. | Rs. 13,28,127/- |

(1) బిడ్ వివరాలు & పత్రాలు 25.09.2025 మధ్యాహ్నం 12.00 గంటల నుండి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి మరియు బిడ్ సమర్పణ ముగింపు తేదీ & సమయం 29.09.2025 మధ్యాహ్నం 12.00 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. (2) కాంట్రాక్టర్లు/సంస్థలు సమాచారాన్ని 'జిప్' ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయాలని కోరడమైనది. (3) మరిన్ని వివరాలను CGM (E)108,MC-1, గోషామహల్, హైదరాబాద్ (సింగిల్ కవర్ సిస్టమ్) నుండి పొందవచ్చు. (4) మరిన్ని వివరాలను https://tender.telangana.gov.in లో చూడవచ్చు.
సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజనీరింగ్)
ఓ & ఎం సర్కిల్-I గోషామహల్, హైదరాబాద్-012
Customer Care Center - Dial 155313

# గ్రూప్-1 అంశంలో టీజీపీఎస్సీకి ఊరట

## సింగిల్ బెంచ్ తీర్పుపై హైకోర్టు స్టే



తెలంగాణ బ్యూరోప్రతినిధి: గ్రూప్-1 అంశంలో టీజీపీఎస్సీ కి హైకోర్టులో ఊరట లభించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. గ్రూప్-1 నియామకాలు చేపట్టుకోవచ్చని స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల 15కి వాయిదా వేసింది. గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది. మెయిన్స్ జవాబు పత్రాలను 8 నెలల్లో పునఃమూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్లో అప్పీల్ చేసింది. దీనిపై నేడు హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్రెడ్డి వాదనలు వినిపించారు. "తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. మెయిన్స్ పత్రాలను పునఃమూల్యాంకనం చేయాలని ఆదేశించింది. 8 నెలల్లోపు చేయకపోతే మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని స్పష్టం చేసింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీంకోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామకాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారనడానికి ఎలాంటి ఆధారాలు లేవు" అని కోర్టుకు ఏజీ తెలిపారు. దీనిపై సీజే జస్టిస్ అపరేశ్కుమార్ సింగ్ స్పందిస్తూ మాల్ ప్రాక్టీస్, పేపర్ లీక్లాంటి ఘటనలు ఏమైనా చోటుచేసుకున్నాయా? పక్షపాతం చూపించారనడానికి ఏమైనా ఆధారాలున్నాయా?అని ఏజీని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆయన తెలిపారు. ఏపీలో నిర్వహించిన గ్రూప్స్ పరీక్షల్లో తెలుగులో రాసిన అభ్యర్థులు తక్కువగా ఎంపికయ్యారని చెప్పారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో పురుషులకు వాష్రూమ్లు లేవని.. అందుకే ఆ రెండు కేంద్రాల్లో మహిళలకు మాత్రమే కేటాయించామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగులను దృష్టిలో ఉంచుకుని వాళ్లకు సమీపంలోని కేంద్రాలు కేటాయించామన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్కు వేర్వేరు హాల్ టికెట్లు జారీ చేయడాన్ని సైతం తప్పుబట్టారని ఏజీ తెలిపారు. హాల్ టికెట్ల జారీ విషయంలో టీజీపీఎస్సీకి అధికారం ఉంటుందని.. పరీక్ష కేంద్రాల కేటాయింపును తప్పుబట్టలేమని సీజే అన్నారు. అనంతరం సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ డివిజన్ బెంచ్ ఆదేశాలు ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని సీజే జస్టిస్ ఏకే సింగ్ స్పష్టం చేశారు. డివిజన్ బెంచ్ స్టే విధించడంతో గ్రూప్-1 ర్యాంకర్లకు ఊరట లభించింది.

# ఢిల్లీలో ఎనర్జీ లీడర్షిప్ సదస్సు

● ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ● భారత్ అంతర్జాతీయ ఇంధన రంగంలో కీలక పాత్ర పోషిస్తోందని వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఢిల్లీలో జరిగిన ఎకనామిక్ టైమ్స్ ఎనర్జీ లీడర్షిప్ సదస్సులో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆయన ప్రసంగంలోకి ముఖ్యాంశాలు..శక్తికి ప్రతిరూపమైన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎనర్జీ లీడర్షిప్ సదస్సు ఏర్పాటు చేయడం, అందులో నేను పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. దేశంలో గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఇంధన ఎనర్జీ రంగంలో సరికొత్త ఆవిష్కరణలతో అద్భుతమైన అవకాశాలు అందిపుచ్చుకోవచ్చు. బొగ్గు, గనులు, పునరుత్పాదక శక్తి, క్రిటికల్ మినరల్స్ రంగాల్లో కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యల ఫలితంగా ఇవాళ భారత్ అంతర్జాతీయ ఇంధన రంగంలో కీలక పాత్ర పోషిస్తోంది.త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం రూపుదిద్దుకోనున్న నేపథ్యంలో మన ఎనర్జీ అవసరాలు భారీగా పెరగనున్నాయి. 2070 నాటికి నెట్ జీరో ఉద్గారాల దిశగా మన దేశాన్ని నడిపించే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోంది. మౌలిక వసతుల కల్పన వేగతవంతం చేయడు, ఆత్మనిర్భరత సాధించడం, అంతర్జాతీయంగా ఎదిగేందుకు వీలుగా పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది.అంతర్జాతీయంగా ప్రతికూల రాజకీయ, భౌగోళిక పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఇంధన భద్రతా రంగంలో అవకాశాలుగా మలుచుకుంటున్నాం. స్థాపిత పునరుత్పాదక శక్తి సామర్థ్యం విషయంలో భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో, వాయు పవన విద్యుత్లో నాలుగో స్థానంలో, సౌర విద్యుత్ ఉత్పత్తిలో మూడో స్థానంలో ఉంది. 2014 నుంచి పునరుత్పాదక శక్తి ఉత్పత్తి మూడు రెట్లు పెరిగింది. దేశంలోని విద్యుత్ అవసరాల్లో సగం మేర శిలాజేతర ఇంధనాల నుంచే ఉత్పత్తి అవుతోంది.అయితే, ఇప్పటికీ బొగ్గు వంటి సంప్రదాయ మూలాధారాల నుంచే ఎక్కువ శాతం విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. భవిష్యత్తులో కూడా మన విద్యుత్ భద్రత విషయంలో బొగ్గు ప్రధాన పాత్ర పోషిస్తుంది. గతేడాది రికార్డు స్థాయిలో 1 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగింది. 2030 నాటికి బొగ్గు డిమాండ్ 1.6 బిలియన్ టన్నులకు చేరుతుందని అంచనా. అందుకే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఇంధన రంగంలో సుస్థిరతను సాధించేందుకు పునరుత్పాదక శక్తి, క్రిటికల్ మినరల్స్ ఉత్పత్తిపై దృష్టి సారించాయి.ఇప్పటికే 1,900 మెగావాట్ల సోలార్, పవన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను స్థాపించాం. 2030 నాటికి 15 గిగావాట్ల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నాం. కోల్ గ్యాసిఫికేషన్ మిషన్ ద్వారా 2030 నాటికి 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నాం. భవిష్యత్తులో క్రిటికల్ మినరల్స్ అవసరం కూడా పెరగనుంది. ముఖ్యంగా లిథియం, నికెల్, కోబాల్ట్ అవసరాలు 2040 నాటికి భారీగా పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ద్వారా ప్రత్యేక వ్యవస్థను తీసుకొచ్చి, క్రిటికల్ మినరల్స్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. స్వదేశీ వస్తువులనే వాడాలంటూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు ఇటీవల పిలుపునిచ్చారు. ఇదే స్ట్రాటజీ ఖనిజ రంగం, ఇంధన రంగానికి కూడా వర్తిస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు గత 10 ఏళ్లుగా ఎంతో కృషి చేస్తున్నాం.బొగ్గు, గనుల రంగంలో గతంలో అవినీతి తాండవం చేసేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులను సమూలంగా మార్చేశాం. మన సంపద అన్యాక్రాంతం కాకుండా ఉండేలా పారదర్శకంగా వేలం ప్రక్రియ ప్రవేశపెట్టాం. కాబిల్, నాల్కో, హెచ్సీఎల్, ఎంఈసీఎల్ సంస్థల ఆధ్వర్యంలో అర్జెంటీనా వంటి విదేశాల్లో లిథియం గనులను మన అధీనంలోకి తీసుకుని, తవ్వకాలు ప్రారంభించాం.క్రిటికల్ మినరల్స్ను రీసైక్లింగ్ చేసేందుకు రూ.1500 కోట్లతో ఇన్సెంటివ్ పథకాన్ని తీసుకొచ్చాం. పరిశోధనా సంస్థలు, పరిశ్రమలు, సాంకేతిక నిపుణులను ఏకతాటిపైకి తెచ్చేందుకు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటుచేశాం. 2047 నాటికి వికసిత భారత్ సాధించేందుకు ఇంధన భద్రత, పర్యావరణ సుస్థిరత రెండు స్తంభాల్లాంటివి. వీటిని సాధించేందుకు బొగ్గు, గనుల రంగం అంకిత భావంతో పనిచేస్తోంది.జీఎస్టీ 2.0 ద్వారా బొగ్గుపై గతంలో ఉన్న సెస్ పూర్తిగా ఎత్తేశాం. దీంతో బొగ్గు ఆధారిత ఉత్పత్తులు, రంగాలలో ధరలు తగ్గుతాయి. ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించి, పండుగ కానుక అందించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
25 సెప్టెంబర్ 2025



# సంపాదకీయం



editpage@suryaa.com

## ట్రంప్ అరాచకాలు !

డొనాల్డ్ ట్రంప్ యొక్క ప్రసంగం ఆయన ప్రపంచాన్ని చూసే దృష్టి, వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాలను స్పష్టంగా చూపింది. ట్రంప్ అభిమానులు దీన్ని "ట్రంప్ సిద్ధాంతం నిజరూపంలో" అని అర్థం చేసుకుంటే, విమర్శకులు దీన్ని "ట్రంప్ సిద్ధాంతం అదుపు తప్పినది" అని భావించారు. ట్రంప్ యు ఎన్ వద్ద ప్రసంగం ప్రారంభించినప్పుడు, అమెరికా గొప్ప దేశమని, తన పాలనలో దేశం "స్వర్ణ యుగంలో" ఉందని చెప్పారు. తన అధ్యక్షత్వంలో జరిగిన ఏడు యుద్ధాలను ముగించడంలో తన పాత్రను వివరించి, అందుకు శాంతి బహుమతి పొం దే హక్కు ఉందని కూడా చెప్పారు. కానీ తరువాత, ట్రంప్ యు ఎన్ ను విమర్శించారు. ఈ సంస్థకు పెద్ద సామర్థ్యం ఉన్నప్పటికీ అది సరిగ్గా పని చేయడం లేదని, కేవలం లేఖలు రాసి, వాటిని అమలు చేయడంలో విఫలమవుతుందని అన్నారు. అలాగే, వలసదారుల కోసం ఇచ్చే సహాయాన్ని కూడా విమర్శించారు. చిన్న సమస్యల కోసం కూడా, ఉదాహరణకు యాంత్రిక లోపాలు, ప్రసంగ విఘాతం మొదలైన వాటికి ట్రంప్ తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ట్రంప్ యూరోప్ పై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అనియంత్రిత వలసలు, ప్రకృతి శక్తి ఆధారిత విద్యుత్ విధానాలు పాశ్చాత్య దేశాలను ఆర్థికంగా నష్టం చేస్తాయని, వాటి సంస్కృతిని హాని కలిగిస్తాయని అన్నారు. బ్రిటన్ దేశంలో నార్త్ సముద్ర తైలం పై కొత్త పన్నులు విధించడం కూడా ఆయనకు అసహ్యంగా అనిపించిందని చెప్పారు. ఆయన ప్రకారం, ప్రకృతి శక్తి ఆధారిత విద్యుత్ విధానాలు దేశాలను క్షీణతకు గురిచేస్తాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై ఆయన అభిప్రాయం కూడా స్పష్టంగా ఉంది. రష్యా సత్తా పరిమితం అని, ఉక్రెయిన్ యూరోపియన్ దేశాల సహకారంతో మాత్రమే తన భూభాగాన్ని తిరిగి పొందగలదని చెప్పారు. అమెరికా ప్రత్యక్ష మద్దతు గురించి ప్రసంగంలో ఆయన ప్రస్తావించలేదు. ప్రసంగం తర్వాత, ట్రంప్ మీడియా ద్వారా కూడా తన అభిప్రాయాలను మరింత స్పష్టంగా వెల్లడించారు. ఉక్రెయిన్ యుద్ధం, రష్యా వ్యూహాలు, యూరోప్ వలస విధానాలు, ప్రకృతి శక్తి ఆధారిత విద్యుత్ విధానాలపై ఆయన విమర్శలు కొనసాగాయి. డొనాల్డ్ ట్రంప్ 2025 జనవరిలో రెండవసారి అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, ఆయన విధానాలు అమెరికా మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాలను చూపిస్తున్నాయి. ప్రధానంగా, ఆయన విధించిన కస్టమ్ పన్నులు, వాణిజ్య యుద్ధాలు, మరియు అంతర్జాతీయ ఒప్పందాల నుండి ఉపసంహరణలు అమెరికా ఆర్థిక వ్యవస్థను నష్టపరిచాయి. ట్రంప్ ప్రభుత్వం 2025లో స్టీల్, అల్యూమినియం వంటి ఉత్పత్తులపై 50% వరకు కస్టమ్ పన్నులు విధించింది. అలాగే, మోటార్ వాహనాలు మరియు భాగాలపై 25% అదనపు పన్నులు విధించింది. ఈ చర్యలు అమెరికా వ్యాపారాలకు నష్టం కలిగించాయి, ఎందుకంటే ఈ పన్నులు ఎక్కువగా అమెరికా వ్యాపారాలపై పడుతున్నాయి, విదేశీ విక్రేతలపై కాదు. ఇది వినియోగదారుల ధరలను పెంచింది మరియు మార్కెట్ స్థిరత్వాన్ని క్షీణించింది.

ట్రంప్ ప్రభుత్వం ప్యారిస్ వాతావరణ ఒప్పందం నుండి రెండవసారి ఉపసంహరించుకుంది. అలాగే, ఇతర అంతర్జాతీయ వాతావరణ ఒప్పందాలపై కూడా ఆయన విమర్శలు చేశారు. ఈ విధానాలు ప్రపంచ వాతావరణ మార్పులపై చర్యలను తగ్గించాయి మరియు అంతర్జాతీయ సహకారాన్ని క్షీణపరిచాయి.

ట్రంప్ విధానాల కారణంగా, అమెరికా ఆర్థిక వృద్ధి 2024లో 2.8% నుండి 2025లో 1.8% కు తగ్గింది. ఈ తగ్గుదల ప్రధానంగా వాణిజ్య యుద్ధాలు, కస్టమ్ పన్నులు, మరియు వలస నియంత్రణల వల్ల జరిగింది. ప్రపంచ ఆర్థిక వృద్ధి కూడా 3.3% నుండి 3.2% కు తగ్గింది. ట్రంప్ విధానాలు అమెరికా మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాలను చూపిస్తున్నాయి. వాణిజ్య యుద్ధాలు, కస్టమ్ పన్నులు, మరియు అంతర్జాతీయ ఒప్పందాల నుండి ఉపసంహరణలు ఆర్థిక స్థిరత్వాన్ని క్షీణపరిచాయి. ఈ విధానాలు ప్రపంచ దేశాల మధ్య సహకారాన్ని తగ్గించాయి మరియు వాణిజ్య సంబంధాలను ప్రభావితం చేశాయి. ట్రంప్ తాజాగా విధించిన హెచ్-1బి వీసా ఫీజు పెంపు భారతదేశం సహా అనేక దేశాలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ పరంగా ప్రతికూల ప్రభావాలను చూపిస్తోంది. ప్రధానంగా, ఈ విధానం భారతదేశం యొక్క సేవా రంగం, ముఖ్యంగా ఐటీ రంగం, రిమిటెన్స్ ప్రవాహాలు, రూపాయి విలువ, మరియు వలస విధానాలపై తీవ్ర ప్రభావాలను చూపిస్తోంది. హెచ్-1బి వీసా ఫీజును %వి%100,000 కు పెంచడం, భారతదేశం నుండి అమెరికాకు వెళ్ళే ఐటీ నిపుణుల సంఖ్యను తగ్గించవచ్చని భావిస్తున్నారు. ఈ మార్పులు భారతదేశం యొక్క సేవా రంగం, ముఖ్యంగా రిమిటెన్స్ ప్రవాహాలను ప్రభావితం చేయవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాలో పనిచేసే భారతీయులు ప్రతి సంవత్సరం సుమారు %వి%35 బిలియన్ల వరకు రిమిటెన్స్ పంపుతారు, ఇది భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన భాగం. హెచ్-1బి వీసా ఫీజు పెంపు వల్ల ఈ రిమిటెన్స్ ప్రవాహాలు తగ్గవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా విధించిన కస్టమ్ పన్నులు మరియు వీసా విధానాల మార్పుల వల్ల భారత రూపాయి విలువ 88.8 వరకు పడిపోయింది. ఈ తగ్గుదల భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచింది. రూపాయి విలువ తగ్గడం వల్ల దిగుమతుల ధరలు పెరిగి, భారతీయులకు విదేశాల్లో చదవడం మరియు పనిచేయడం మరింత ఖరీదైనదిగా మారింది. ట్రంప్ విధానాలు భారతదేశం యొక్క వలస విధానాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి. వలస నియంత్రణలు కఠినతరం చేయడం వల్ల, భారతీయ వలసదారులు అమెరికాలో స్థిరపడటం కష్టతరం అవుతోంది. ఈ మార్పులు భారతదేశం యొక్క వలస విధానాలను ప్రభావితం చేస్తూ, గ్లోబల్ ఆర్థిక వృద్ధిని తగ్గిస్తున్నాయి. భారతదేశం ఈ సవాళ్లను ఎదుర్కొని, ఆర్థిక సంస్కరణలు చేపట్టి, ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషించడం ద్వారా ఈ పరిస్థితులను అధిగమించవచ్చు. అమెరికా విధానాలు భారతదేశం యొక్క ఆర్థిక, సామాజిక, రాజకీ య వ్యవస్థలను ప్రభావితం చేస్తూ, భారతదేశం యొక్క వృద్ధిని తగ్గిస్తున్నాయి. భారతదేశం ఈ సవాళ్లను ఎదుర్కొని, ఆర్థిక సంస్కరణలు చేపట్టి, ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషించడం ద్వారా ఈ పరిస్థితులను అధిగమించవచ్చు.

ట్రంప్ అవినీతిపూరిత విధానాలు, వ్యాఖ్యలు అమెరికా మరియు ప్రపంచానికి దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావాలను సృష్టిస్తాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం లేకపోవడం, వాణిజ్య యుద్ధాలు, హెచ్-1బి వీసా ఫీజు పెంపు వంటి చర్యలు, తక్కువ వృద్ధి, పెట్టుబడుల తగ్గుదల, వలసదారుల సమస్యలను సృష్టిస్తున్నాయి. ఇవి చివరికి అమెరికా ప్రపంచ ప్రతికూలతను ఎదుర్కోవాల్సి వస్తుంది. ట్రంప్ విధానాల వల్ల ఏర్పడిన సమస్యలు "బ్లో బ్యాక్" రూపంలో తిరిగి అమెరికా దేశానికి తగలవచ్చు. ఇలాంటి పరిస్థితిని ప్రపంచ దేశాలు గమనించాలి. వాణిజ్య విధానాలు, వీసా నియంత్రణలు, అంతర్జాతీయ ఒప్పందాల విరామం వంటి చర్యలకు తక్షణ చర్య తీసుకోవడం అవసరం. ఇతర దేశాలు ఐక్యతతో, పరస్పర సహకారంతో, బలమైన వ్యూహాలను రూపొందించాలి. ట్రంప్ విధానాల వల్ల సృష్టమయ్యే ఆర్థిక, సామాజిక, వాణిజ్య ప్రతికూలతలకు ప్రతిఘటనగా సమన్వయ చర్యలు తీసుకోవాలి. ప్రపంచ దేశాలు, ముఖ్యంగా భారత్, వాణిజ్య మార్గాలను విస్తరించడం, కొత్త మార్కెట్లను అన్వేషించడం, వలసదారుల సమస్యలను ఎదుర్కోవడానికి సరైన విధానాలను రూపొందించడం ద్వారా, ట్రంప్ విధానాల ప్రతికూల ప్రభావాన్ని తగ్గించవచ్చు. అంతర్జాతీయ సహకారం, చక్కటి వ్యూహాలు, సమన్వయ కృషి ద్వారా మాత్రమే, ఈ ఉద్రిక్త పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొని, దేశాల వృద్ధిని కాపాడుకోవచ్చు.

# పేదల ఆరోగ్యానికి భరోసా! ఆయుష్మాన్ భారత్




- పేదల/ మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య రక్షణ పథకం
- ఐదు లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం
- యాభై కోట్ల మందికి ఉచిత వైద్య సాయం
- ఆరోగ్య మౌలిక వసతులపై పెట్టుబడులు

**తేజస్వి**
**హైదరాబాద్**

భారతదేశంలో ఆరోగ్య రంగం ఎప్పటి నుంచో అత్యంత క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. దేశ ప్రజల్లో దాదాపు అరవై అయిదు శాతం మంది ప్రైవేట్ ఆసుపత్రులపైనే ఆధారపడాల్సి వస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు తక్కువగా ఉండటమే కాక, ఉన్న సౌకర్యాలు కూడా తగినంతగా లేవు. ఈ సమస్యను ఎదుర్కొని, పేదలకు ఏడు సంవత్సరాల కాలంలో ఆయుష్మాన్ భారత్ పథకం ఎంతవరకు ఫలితం ఇచ్చిందో అర్థం చేసుకోవాలంటే అధికారిక గణాంకాలు, లబ్ధిదారుల అనుభవాలను పరిశీలించాలి. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం ఇప్పటివరకు కోట్లాది మంది ఈ పథకం కింద ఉచిత వైద్య సేవలు పొందారు. వీరిలో ఎక్కువ శాతం మంది గ్రామీణ ప్రాంతాలకు చెందినవారే కావడం గమనార్హం. ఉదాహరణకు, ఒక రైతు కుటుంబం రోజువారీ ఆదాయం తక్కువగా ఉండి గుండె సంబంధిత వ్యాధికి చికిత్స చేయించుకోవడానికి దాదాపు రెండు నుండి మూడు లక్షల రూపాయలు అవసరమయ్యేది. ఇలాంటి సమయంలో ఆయుష్మాన్ భారత్ కారణంగా వారికి ఆసుపత్రి ఖర్చులు మొత్తం ఉచితంగా లభించాయి. ఇలాంటి వాస్తవ ఘటనలు దేశమంతటా విస్తృతంగా కనిపిస్తున్నాయి. పేదరికం కారణంగా చికిత్స వదిలేసుకునే పరిస్థితి చాలా వరకు తగ్గిపోయింది. అలాగే, కిడ్నీ డయాలిసిస్ వంటి చికిత్సలు కూడా ఈ పథకం కింద ఉచితంగా అందుతున్నాయి. ఒక డయాలిసిస్ సిట్టింగ్కు కనీసం రెండు నుండి మూడు వేల రూపాయలు ఖర్చవుతాయి. వారానికి రెండు, మూడు సార్లు డయాలిసిస్ చేయించుకోవాల్సిన రోగులకు ఇది జీవితంలో భారం అవుతుంది. కానీ ఆయుష్మాన్ భారత్ కారణంగా ఈ భారమంతా తొలగిపోయింది. దీని వల్ల పేద కుటుంబాలు కేవలం బతికే స్థితినుంచి, గౌరవంగా జీవించే స్థితికి చేరుకున్నాయి.

ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటి వరకు దాదాపు 6 కోట్లకుపైగా హాస్పిటలైజేషన్ కేసులు ఈ పథకం కింద నమోదు అయ్యాయి. వీటిలో గుండె సంబంధిత సమస్యలు, కేన్సర్ చికిత్సలు, ప్రసూతి సేవలు, ఆర్థోపెడిక్ సర్జరీలు, కంటి శస్త్రచికిత్సలు ముఖ్యమైనవి. అంతేకాదు, గ్రామీణ ప్రాంతాల ఆసుపత్రులు కూడా ఈ పథకంలో భాగస్వాములు కావడంతో ఆరోగ్య సేవలు అక్కడికక్కడే లభించడం మొదలైంది. ఒక ముఖ్యమైన ఉదాహరణగా బీహార్ రాష్ట్రాన్ని తీసుకుంటే, అక్కడ పేద కుటుంబాల సంఖ్య అధికం. గడచిన ఏడేళ్లలో అక్కడి నుండి లక్షలాది మంది ఆయుష్మాన్ భారత్ కింద చికిత్స పొందారు. అదే విధంగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా ఈ పథకం వల్ల వైద్య సౌకర్యాలపై నమ్మకం పెరిగింది.

దక్షిణ భారత రాష్ట్రాల్లో పరిస్థితి కొంత వేరుగా ఉంది. ఎందుకంటే తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇప్పటికే ఆరోగ్య భీమా పథకాలు అమలులో ఉండటంతో ఆయుష్మాన్ భారత్ వాటిని పూరకంగా పనిచేసింది. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఆరోగ్య శ్రీ" పథకం, ఆయుష్మాన్ భారత్తో కలసి మరింత విస్తృతమైన కవరేజీ ఇచ్చింది. దీంతో ఒకే కుటుంబం ఒకే సమయంలో రెండు పథకాల లబ్ధి పొందే అవకాశాలు పెరిగాయి. ఈ పథకం ప్రభావం కేవ లం వైద్య ఖర్చుల భారం తగ్గించడం వరకే పరిమితం కాలేదు. ఆసుప త్రుల్లో మౌలిక వసతులు మెరుగుపడేలా చేసింది. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం పథకం కింద చెల్లింపులు చేస్తుండటంతో ఆసుపత్రులు కూడా తమ సౌకర్యాలను అప్గ్రేడ్ చేయడం మొదలుపెట్టాయి. కొన్ని ప్రైవేట్ ఆసు పత్రులు మాత్రమే కాదు, ప్రభుత్వ ఆసుపత్రులు కూడా కొత్త పరికరాలు కొనుగోలు చేసి, నిపుణులైన వైద్యులను నియమించుకునే ప్రయత్నాలు ప్రారంభించాయి. అయితే, ఈ విజయాల మధ్య కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు లాభం కోసం అవసరం లేని టెస్టులు చేయడం, లేదా బిల్లులను కృత్రిమంగా పెంచడం వంటి ఆరోపణలు వెలువడుతు న్నాయి. అలాగే కొన్ని ప్రాంతాల్లో పేద ప్రజలకు సమాచారం సరిగా అందకపోవడం వల్ల వారు ఈ పథకం ఉపయోగించుకోలేక పోతున్నా రు. అంటే, పథకం అందిస్తున్న లాభం ఎంతమాత్రం ఉన్నప్పటికీ దాన్ని అన్ని వర్గాల ప్రజలు సమానంగా ఉ పయోగించుకునేలా ఇంకా కృషి చేయాల్సి ఉంది. మొత్తం మీద, గత ఏడేళ్లలో ఆయుష్మాన్ భారత్ కోట్లాది మందికి ప్రాణరక్షకంగా నిలిచిందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. పేదరికం కారణంగా చికిత్స వదిలేసుకునే పరిస్థితి తగ్గిపోవడం ఈ పథకం యొక్క అతిపెద్ద విజయంగా భావించవచ్చు.

ఏడు సంవత్సరాల ప్రయాణంలో ఆయుష్మాన్ భారత్ అనేక విజయాలను సాధించినప్పటికీ, కొన్ని లోపాలు ఇంకా మెరుగుదల అవసరమని సూచి స్తున్నాయి. పథకం ప్రారంభంలో కొన్ని ఆసుపత్రులు సకాలంలో హాస్పిట లైజేషన్ ఖర్చులను క్లెయిమ్ చేయడంలో ఆలస్యాలు చూపించా యి. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు లాభం కోసం అనవసర టెస్టులు చేయడం లేదా బిల్లులను కృత్రిమంగా పెంచడం వంటి ఆరోపణలు ఎదురయ్యాయి. పేద ప్రజలకు పథకం వివరాలు, కార్డ్ పొందే విధానం సరిగా తెలియకపోవడం కూడా ఒక సవాలు. ఈ కారణంగా పలు మంది లబ్ధిదారులు ఆయుష్మాన్ భారత్ ద్వారా లభించే లాభాన్ని పూర్తి స్థాయిలో పొందలేకపోయారు.

రైతులు, గ్రామీణ ప్రాంత ప్రజల పరిస్థితి కూడా ప్రత్యేక దృష్టి అవసరం. చాలా ప్రాంతాల్లో వైద్య సౌకర్యాల పరిమితి, డాక్టర్లు మరియు నర్సుల కొరత, ఆసుపత్రులలో ఆధునిక పరికరాల అందుబాటు తక్కువగా ఉండటం వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. పేద కుటుంబాలు నగరాలకు వెళ్లి చికిత్స పొందడం ఖర్చుతో కూడుకున్నందున, గ్రామీణ ప్రాంతాలలో ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. భవిష్యత్తులో ఈ సమస్యలను అధిగమిం చడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. మొదట, రైతు బీమా విధానంను కేంద్ర స్థాయిలో విస్తరించడం వల్ల రైతుల కుటుంబాలకు మరింత ఆర్థిక భద్రత కల్పించవచ్చు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న "రైతు బీమా" పథకం ఒక మంచి ఉదాహరణ. కేంద్రం ఈ పథకాన్ని ఆయుష్మాన్ భారత్ తో సమన్వయం చేస్తే, గ్రామీణ ప్రాంతాల రైతుల ఆరోగ్య రక్షణలో గణనీయమైన మార్పు రావచ్చు.

రెండవది, పేద కుటుంబాలు మరియు చిన్న పట్టణాల్లో పథకం వివరాల ను, ఉపయోగాన్ని సులభంగా అందించడానికి జాగ్రత్తతో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. డిజిటల్ టెక్నాలజీ, ఆన్లైన్ రిజిస్ట్రేషన్, మొబైల్ యాప్ ల ద్వారా పథకం లభ్యతను పెంచవచ్చు. అలాగే, ఆసుపత్రుల డేటాబేస్, క్లెయిమ్ ప్రక్రియలను మరింత సమర్థవంతంగా చేయడం ద్వారా లబ్ధిదారులకు సౌకర్యాన్ని కల్పించవచ్చు. మూడవది, వైద్య సౌకర్యాల విస్తరణ మరియు నిపుణుల నియామకం ప్రధానంగా అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునిక పరిక రాల తో సరసమైన స్థాయిలో అప్గ్రేడ్ చేయడం, ప్రైవేట్ ఆసుపత్రులను భాగస్వామ్యానికి తగిన ప్రమాణాలతో నియమించడం, అలాగే నిపుణులైన వైద్యులను నియమించడం ముఖ్యమే.

భారతదేశంలో రైతుల పరిస్థితి దాదాపు ప్రతి రాష్ట్రంలో ఒక ప్రధాన సవాలు. పేద రైతుల కుటుంబాలు అనారోగ్యం, ఆర్థిక సమస్యలు మరియు పంట నష్టాల కారణంగా ఎప్పుడూ ఆర్థిక రక్షణ అవసరంలో ఉంటాయి. ఈ పరిస్థితిని సరిచేయడానికి ఆయుష్మాన్ భారత్ పథకం రైతులకోసం ప్రత్యేకంగా బీమా, ఆర్థిక రక్షణ విధానాలను కలిగి ఉండాలి. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న "రైతు బీమా" పథకం ఈ విషయంలో ఒక మంచి నమూనా. ఇందులో ప్రతి రైతు మరణిస్తే లేదా పునరావాస సమస్యలు ఎదురైనప్పుడు, కుటుంబానికి ఐదు లక్షల రూపాయల బీమా ఇవ్వబడుతుంది. ప్రధాన విశేషం ఏమిటంటే, ఈ బీమా కోసం వాడే ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. అలాగే, క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రక్రియను కేవలం 24 గంటల్లో పూర్తి చేయడం వల్ల రైతుల కుటుంబాలు అనవసర ఆలస్యాలకు లోనవ్వవు. ఈ విధానం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రైతుల భద్రత మరియు ఆర్థిక స్థిరత్వం పెరుగుతోంది. కేంద్రం ఈ కేసీఆర్ మోడల్ను నేషనల్ స్థాయిలో అమలు చేస్తే, దేశంలో రైతుల ఆరోగ్య భద్రత మరింత బలపడుతుంది. ఆయుష్మాన్ భారత్ పథకం కింద రైతుల ఆరోగ్య బీమా, అనారోగ్య పరిస్థితుల్లో ఆర్థిక సాయం, ముఖ్యంగా ఖరీదైన చికిత్సలకు ఉచిత యాక్సెస్ వంటి అంశాలను కలిపి, పేద రైతు కుటుంబాలను పేదరికం నుంచి రక్షించవచ్చు.

అంతేకాక, భవిష్యత్తులో పథకాన్ని మరింత సమర్థవంతం చేయడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. మొదట, గ్రామీణ ప్రాంతాల ఆసుపత్రుల సామర్థ్యాన్ని పెంపొందించడం ప్రధాన అవసరం. ఆధునిక పరికరాలు, నిపుణులైన వైద్యులు, మెల్యాబ్ ఫ్యాసిలిటీస్ అందించడం ద్వారా గ్రామీణ రోగులకు నగరానికి వెళ్ళాల్సిన అవసరాన్ని తగ్గించవచ్చు. రెండవది, డిజిటల్ పథకాలు మరియు సాంకేతిక పరిష్కారాలను విస్తరించడం. మొబైల్ యాప్స్, ఆన్లైన్ రిజిస్ట్రేషన్, డేటాబేస్ మానిటరింగ్ ద్వారా పథకం లబ్ధిదారులు, ఆసుపత్రులు, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగవుతుంది. ఇలా చేస్తే, లబ్ధిదారులు సులభంగా సేవ పొందగలుగుతారు. మూడవది, పథకం కింద రాబోయే సంవత్సరాలలో మరింత ఎక్కువ రైతులు, పేద కుటుంబాలు లబ్ధి పొందేలా ప్రచార కార్యక్రమాలు, సర్టిఫికేషన్, లబ్ధి గుర్తింపు వంటి చర్యలు చేపట్టాలి. దీనివల్ల ప్రతి స్థాయిలో ప్రజలకు పథకం వివరాలు స్పష్టంగా చేరుతుంది.

రైతుల భద్రతకు కేంద్రం కేసీఆర్ మోడల్ వంటి సమర్థవంతమైన పథకాల నుండి ప్రేరణ పొందాలి. ఆయుష్మాన్ భారత్ కింద గ్రామీణ మరియు పేద కుటుంబాల ఆరోగ్య భద్రతను పెంపొందించడం, ఆసుపత్రుల సామర్థ్యాన్ని పెంచడం, డిజిటల్ పరిష్కారాలను ఉపయోగించడం మరియు ప్రచార కార్యక్రమాలు ద్వారా సులభంగా లబ్ధి పొందేలా చేయడం ద్వారా పథకం మరింత సమగ్రంగా, ప్రజల జీవితాలను మార్చే విధంగా రూపాంతరం చెందుతుంది.

ఏడు సంవత్సరాల ప్రయాణంలో, ఆయుష్మాన్ భారత్ పథకం భారతదేశంలోని ఆరోగ్య రంగంలో ఒక మహత్తరమైన మైలురాయి నిలిచింది. ఈ పథకం ద్వారా కోట్లాది పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ఉచిత వైద్య సేవలు పొందే అవకాశం పొందాయి. పేదరికం, అనారోగ్యం, ఖరీదైన చికిత్సల భారం వంటి సమస్యల నుండి ప్రజలను రక్షించడం ద్వారా ఆయుష్మాన్ భారత్ సమాజంలో సానుకూల మార్పులను తీసుకువచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రుల సామర్థ్యాన్ని పెంచడం, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఆసుపత్రులను భాగస్వామ్యంగా ఉపయోగించడం వంటి చర్యలు, పథకం విజయానికి కీలకంగా నిలిచాయి.

ఈ పథకం అమలు సమయంలో కొన్ని సవాళ్లు, లోపాలు ఇంకా ఉన్నా, భవిష్యత్తులో అవి అధిగమించదగినవి. పేద ప్రజలకు పూర్తి సమాచారం అందకపోవడం, కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల లాభముఖీ మార్పులు, ఆసుపత్రుల సామర్థ్య పరిమితులు వంటి సమస్యలు దృష్టిలో పెట్టుకోవాలి. రైతుల కోసం కేంద్ర స్థాయిలో ప్రత్యేక బీమా విధానాలు, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సౌకర్యాల విస్తరణ, డిజిటల్ సాంకేతిక పరిష్కారాలు, ప్రచార కార్యక్రమాలు వంటి మార్గాలను అమలు చేస్తే, పథకం మరింత సమగ్రంగా మరియు సమర్థవంతంగా పనిచేయగలదు.

ఆయుష్మాన్ భారత్ కేవలం వైద్య సేవల పథకం మాత్రమే కాదు, అది ప్రజల జీవితాలను మార్చే, ఆర్థిక భారం తగ్గించే, సమాజంలో ఆరోగ్య సమానత్వాన్ని పెంపొందించే ఒక స్రవంతి. రైతులు, పేద కుటుంబాలు, గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా ఈ పథకం ద్వారా సులభంగా లబ్ధి పొందగలిగితే, అది నిజంగా "ప్రజల ఆరోగ్య భద్రత" అనే ముఖ్య లక్ష్యాన్ని సాధించగలదు. భవిష్యత్తులో ఈ పథకం మరింత విస్తృతంగా, సమగ్రంగా అమలుచేయబడితే, భారతదేశం ఒక ఆరోగ్యకరమైన, సమర్థవంతమైన సమాజంగా ఎదగడం ఖాయం.

# కరప్షన్ కాదు 'కోపరేషన్' కావాలి




మన దేశాన్ని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ణించుకుంటున్నాం. అలాంటి ప్రజాస్వామ్యంలో ప్రజలు అనే మాటకు ఇస్తున్న విలువలకు చాలా దూరంగానే ఉన్నాం. స్వేచ్ఛ, న్యాయం, పారిదర్శకత, సంక్షేమ అభివృద్ధి ఇలాంటి విషయాల్లో పాలన లేనేలేదు. ప్రజా ప్రతినిధులు, అన్ని వ్యవస్థలు నియమ నిబంధనలను పాటించి విధులు నిర్వహిస్తేనే ప్రజాస్వామ్య మూల సిద్ధాంతం రక్షణగా ఉంటుంది. మారుతూ వస్తున్న ప్రభుత్వాలు, వాటికి అనుబంధంగా పనిచేస్తున్న వ్యవస్థలు ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయన్న అంశాలను చూస్తున్నాం. ఇది వాస్తవం. అందుకే ఈ రాజకీయ, సామాజిక పరిస్థితు లను ఫోకస్ చేస్తే... ఒక అంశం కనిపిస్తూనే ఉంటుంది అదే కరప్షన్.... కరప్షన్ లేని పాలన చూడగలుగుతామా..? సాధ్యపడుతుందా...? ఎన్నికలు జరిగే విధానం అవినీతికి తోవ అవుతుందా...?

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ముఖ్యమైన ప్రక్రియ. వాస్తవంగా ఇప్పటి ఎన్నికలు ధన ప్రభావంతోనే సాగుతున్న అన్నది బాధాకరమైన విషయమే కానీ దానికి మూల కారణం ఆశించకపోవడం. ఓట్ల కోసం వందల కోట్లు ఖర్చు చేసే రాజకీయ నేతలకు ఆ డబ్బు ఎక్కడి నుండి వస్తోంది..? అంత ఆదాయం ఎలా సంపాదిస్తారు..? డబ్బులు పెట్టుబడిగా పెట్టే ప్రజాస్వామ్యాన్ని గెలిచిన నేతలు.. తిరిగి సంపాదించేందుకు కరప్షన్ పెంచుకోవడంలో బిజీ అవుతారా...? ఈ ప్రశ్నలన్నింటికీ నిష్పక్షపాతం గా సమాధానాలు వెతికితే, అవినీతికి మూలం ఎక్క డుందో మనకు స్పష్టమవుతుంది. కోట్లను ఖర్చు పెడితే గాని గెలవని పరిస్థితులు ఏర్పడుతున్న ఈ రాజకీయ వ్యవస్థలో అభ్యర్థులు ఒక విధంగా బాధితులే అని చెప్పవచ్చు.

నిజాయితీగా పనిచేసిన ఒక ఉద్యోగి మంచిదే లక్షలు కోట్లు పరిమితమై తప్పితే ముందుకెళ్లే పరిస్థితి ఉండదు. రాజకీయాల్లో మాత్రం ఐదేళ్లలో వందల కోట్లు సంపాదన సాధారణమైన విషయం అయిపోయింది. జీవితాంతం సాధారణ మనిషి సంపాదించలేని ధనం 5 ఏళ్లలో ఒక రాజకీయ నాయకుడికి ఎట్లా వస్తుంది..? ఎలా సాధ్యం? దానికి ప్రధాన కారణం ఎన్నికల వ్యవస్థ. ఎందుకంటే మళ్లీ గెలవాలంటే వందల కోట్లు ఖర్చు పెట్టాల్సిందే. ఆ ఖర్చును తిరిగి సంపాదించాలనే రాజకీయ నేతలు లచ్చంగా పెట్టుకోవడం. ఇది కేవలం ప్రభుత్వ వ్యవస్థకు సంబంధించినది.. ప్రైవేట్ వ్యవస్థ అయితే మాత్రం ఇంకా చెప్పనక్కర్లే అవినీతికి ఆకాశమే హద్దు. అనేక ప్రైవేటు వ్యవస్థలు కూడా ఈ అవినీతి చక్రంలో భాగస్వాములు అవుతున్నాయి. సంపాదన కోసం సంఘవిద్రోహశక్తుల సహకారం రాజకీయ నేతలకు అవసరమవుతోంది. ఎన్నికల్లో ఖర్చు పెట్టింది తిరిగి సంపాదించాలనే కోరికే, అన్ని వ్యవస్థల అవినీతికి మూల కారణం.

ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజలే పరిపాలించే విధానం. కానీ ఈ పరిస్థితుల్లో ఎన్నికల గెలుపునకు వందల కోట్ల పెట్టుబడి అవసరమవుతున్నది. దీనికి కారణం ఓటు వేసే వ్యక్తి ఆశించడం. రాజకీయ నాయకులకూ, ఆ డబ్బులు ఆశించి అమ్మే ప్రజలకూ మధ్య ఓటుకు విలువ పోతోంది. ఓటమి ఆయుధం విలువ పోతే ప్రజాస్వామ్యంలో యుద్ధం చేయడం చాలా కష్టం. డబ్బు, మద్యం, బహుమతులు ఇవ్వడం, తీసుకోవడం ఫెస్టివల్ గా మారింది. ఇలాంటి సిస్టంతో నైతిక విలువలు, సమాజ అభివృద్ధిని దెబ్బతీస్తే... మరోవైపు విద్యావంతులై, నిజాయితీ గల నాయకులు ఎన్నికలలోకి రావడానికి అడ్డంకిగా మారుతోంది. ప్రజలను చైతన్యపరచాల్సిన నాయకులే అవినీతి చేస్తే... అవినీతి రహిత దేశం ఎట్లా అవుతుంది.

ప్రస్తుత కాలంలో పాలిటిక్స్ ఉంటే గిట్లనే ఉంటది.. పొలిటీషియన్ అంటే కరప్షన్ లేకుండా ఉండాడు అనే భావనలో ఉండడం మన తరుపున ప్రజాస్వామ్యానికి చేటు చేకూర్చడం అతి పెద్ద ముప్పు. ఇలాంటి సందర్భంలో అవినీతి రహిత సమాజం కావాలని కోరుకోవడం సాధ్యమేనా..? అలా అని పూర్తిగా అసాధ్యం మాత్రం కాదు...! అవినీతి రహిత లక్ష్యం సాధనకు ప్రజల్లో నోటుకు.. ఓటు వేయకూడదనే అవగాహన పెరగాలి. ప్రజలు స్వచ్ఛందంగా ఉండాలి. అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించే న్యాయవ్యవస్థ ఉండాలి. కానీ ప్రస్తుతం కరప్షన్ పై శిక్షలు వేయడం కరువు పరిస్థితుల్లోనే ఉంది. పగడ్బందీగా అమలు చేస్తే మార్పు వచ్చే పరిస్థితి ఉంటుంది. చిన్ననాటి నుంచే విద్యార్థుల మనసుల్లో సత్యం-అసత్యం, నీతి-అవినీతిపై చర్చకు వచ్చేలా చేయాలి. నిజాయితీ, బాధ్యత, ధర్మంపై విద్య స్థాయిలోనే ప్రతిక్షేపించి నట్లయితే వారే రేపటి సమాజాన్ని నిబద్ధతతో నడిపించే పౌర సేవకులు తయారవుతారు కరప్షన్ పై కఠిన తత్వం ఉండేలా ఆలోచనలను ప్రతిష్ట చేస్తే అవినీతి నేతలు ముందుకు వచ్చే పరిస్థితి ఉండదు. గిట్ల అంటే మార్పు కోట్లాది ప్రజల చైతన్యంతోనే వస్తుంది. ప్రతి ఓటర్ల గిట్ల అంటే భావన బలంగా ఉంటే అవినీతి రహిత దేశాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు రెడీగా ఉన్నట్లే....

**పట్ట. హరి ప్రసాద్**
**8790 84 3009**

# ప్రతి పండుగ వెనుక ఒక చారిత్రక నేపథ్యం

భారతదేశం అనేక భాషలు, జాతులు, సంప్రదాయాలు, మతాల సమ్మేళనం. ఈ వైవిధ్యాన్ని అత్యంత అందంగా ప్రతిబింబించే రూపం పండుగలు. ప్రతి పండుగ వెనుక ఒక చారిత్రక నేపథ్యం, ఒక ఆధ్యాత్మిక సందేశం, ఒక సామాజిక బంధం, ఒక ఆర్థిక ప్రేరణ దాగి ఉంటుంది. అందుకే పండుగలు ప్రజల జీవన విధానానికి కేవలం ఆనంద వేడుకలే కాకుండా జీవిత తాత్వికతను గుర్తు చేసే సందర్భాలుగా నిలుస్తాయి. సంక్రాంతి పండుగ రైతుల చెమట చుక్కలతో పండిన ధాన్యానికి కృతజ్ఞత తెలిపే ఉత్సవం. దీపావళి వెలుగుల పండుగగా చీకటిని జయించిన ఆనందానికి ప్రతీక. రంజాన్ ఉపవాసం ద్వారా ఆత్మశుద్ధిని బోధిస్తే, బక్రీద్ పంచుకోవడం, త్యాగం, కరుణ వంటి విలువలను గుర్తు చేస్తుంది. క్రైస్తవుల క్రిస్మస్ ప్రేమ, క్షమ, సహనానికి ప్రతీకగా నిలుస్తుంది. బౌద్ధజయంతి, మహావీర్ జయంతి అహింస, సమానత్వం, దయ అనే సార్వత్రిక విలువలను ప్రతిబింబిస్తాయి. ప్రతి ప్రాంతానికి ప్రత్యేకమైన పండుగలు ఉన్నాయి. తెలంగాణలో బతుకమ్మ, బోనాలు స్త్రీశక్తి, భక్తి భావనలను ప్రతిబింబిస్తాయి. ఆంధ్రప్రదే శ్లో పోలేరమ్మ, గంగమ్మ జాతరలు సామాజిక ఐక్యతకు చిహ్నాలు. ఉత్తర భారతదేశంలో హోలీ రంగుల పండుగగా ఆనందాన్ని పంచుతుంది. పశ్చిమ బెంగాల్లో దుర్గాపూజ శక్తి సాధనను సూచిస్తుంది. కేరళలో ఓణం పంటల పండుగగా మహాబలి పరిపాలన సువర్ణయుగాన్ని గుర్తు చేస్తుంది. ఇవన్నీ మన దేశపు సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే దర్పణాలు. పండుగల వల్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కలిసే అవకాశం లభిస్తుంది. ఒకరి ఇంటికి మరొకరు వెళ్లి మిఠాయిలు, పూలు, బహుమతులు పంచుకోవడం ద్వారా స్నేహబంధం పెరుగుతుంది. మత భేదాలను మరిచి ఒకరితో ఒకరు ఆనందాన్ని పంచుకునే సందర్భాలు కలుగుతాయి. పండుగలు సామాజిక ఐక్యతను బలపరుస్తాయి. అయితే ఈ పండుగలు కొన్నిసార్లు ఆర్భాటం, ఆడంబరాలకు వేదికలుగా మారుతున్నాయి. అవసరానికి మించి ఖర్చు చేయడం, అప్పులు చేయడం, ప్రతిష్ఠాపరంగా పోటీ పడడం వంటి దుష్ప్రభావాలు కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. పేద కుటుంబాలకు ఇది భారంగా మారుతోంది. పండుగల అసలు ఉద్దేశ్యం ఆనందాన్ని పంచుకోవడమే కానీ ఇప్పుడు అది ప్రతిష్ఠల ప్రదర్శనగా మారిపోతోంది.

పండుగల వల్ల ఆర్థిక వ్యవస్థలో చలనం వస్తుంది. బజార్లు కిటకిటలాడుతాయి. బట్టలు, బంగారం, వెండి, ఆహార పదార్థాలు, బహుమతులు, బాణాసంచా వ్యాపారాలు ఉత్సవాల వలన లాభపడతాయి. పర్యాటకం, రవాణా, హోటళ్లు కూడా ఉత్సవాల సమయంలో అభివృద్ధి చెందుతాయి. ఒకవిధంగా పండుగలు ఆర్థిక చక్రాన్ని కదిలించే ప్రధాన శక్తి. కానీ అదే సమయంలో అవివేకపు ఖర్చులు అప్పులు పెరగడానికి దారితీస్తున్నాయి. కొన్ని పండుగలు పర్యావరణ సమస్యలను సృష్టిస్తున్నాయి. దీపావళి సందర్భంగా బాణాసంచా వల్ల గాలి, శబ్ద కాలుష్యం పెరుగుతుంది. గణేష్ విగ్రహాల విసర్జనతో నీటి కాలుష్యం పెరుగుతోంది. హోలీ రంగులలో రసాయనాల వినియోగం హానికరంగా మారుతోంది. ఇవన్నీ మనం జాగ్రత్తగా ఎదుర్కోవలసిన సమస్యలు. పర్యావరణానికి మేలు చేసే ఉత్సవాల వైపు మలుపు తిప్పడం కాలం తీరిన అవసరం. మట్టి విగ్రహాలు, సహజ వర్ణాలు, శబ్ద రహిత వేడుకలు ప్రోత్సహించాలి.

పండుగలు మనిషి జీవన విలువలను గుర్తు చేసే సందర్భాలు. పేదవారితో పంచుకోవడం, అనాథాశ్రమాలలో ఆనందాన్ని పంచడం, వృద్ధాశ్రమాలలో సహవాసం చేయడం వంటి చర్యల ద్వారా పండుగల అసలు అర్థం వెలుగులోకి వస్తుంది. ఇవి సొంత సంతోషం మాత్రమే కాదు, సమాజం మొత్తం ఆనందాన్ని అనుభవించేలా మార్పు తీసుకువస్తాయి. మతపరంగా వేరువేరు పండుగలు ఉన్నా, వాటి మూల సారాంశం ఒకటే ప్రేమ, కరుణ, సహనం, పంచుకోవడం వంటి మానవ విలువల పరిరక్షణ. ఈ విలువలే సమాజానికి నిజమైన బలం. పండుగలు మానవత్వాన్ని గుర్తు చేసి ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయి. భారతీయ పండుగలు జాతీయ ఏకత్వానికి కూడా ప్రతీకలు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పండుగలు మతం, భాష, కులం అనే భేదాలను మించి ప్రతి భారతీయుడిలో ఒకే భావనను కలిగిస్తాయి. ఇవి మన అందరినీ ఒకే జెండా కింద కలిపి ఉంచే ఆధ్యాత్మిక శక్తి. పండుగల వల్ల సమాజానికి కొంత నష్టం ఉన్నప్పటికీ వాటి సానుకూలత ఎక్కువ. సరిగా సద్వినియోగం చేస్తే పండుగలు కుటుంబ బంధాలను బలపరుస్తాయి, ఆర్థిక వ్యవస్థను ముందుకు నెడతాయి, పర్యావరణాన్ని కాపాడతాయి, మానవ విలువలను నిలుపుతాయి. పండుగలు జీవితంలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. మనమందరం పండుగలను సద్వినియోగం చేసుకుంటూ, ఆర్భాటం కంటే విలువలకు ప్రాధాన్యం ఇస్తే సమాజం మరింత బలపడుతుంది. పండుగలు కేవలం ఉత్సవాలు మాత్రమే కాకుండా మానవత్వాన్ని, ఐక్యతను, ప్రేమను ప్రతిబింబించే దిశానిర్దేశాలు అన్న విషయాన్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

**తరిగోపుల నారాయణస్వామి - 9490738499**

# తిన్నింటి 'వీసాలు' లెక్కబెడుతున్నట్రంప్



అమెరికా అధ్యక్షుడు ట్రంప్, హెచ్ వన్ బి వీసా ఫీజుని ఎకా ఎకీ ఆరు రెట్లు పెంచి వెంటనే అమల్లోకి వస్తున్నట్లు ప్రకటించడం భారత్ లో ప్రకంపనలు రేపింది. అమెరికాలో ఉన్న కంపెనీలు ఆ దేశ పౌరులు కాని తమ ఉద్యోగుల్ని అక్కడ ఉండి పనిచేసుకోడానికి ఉద్దేశించి ఇప్పించే పర్మిట్ లే హెచ్ వన్ బి వీసాలు. అమెరికా వాటిని మూడు సంవత్సరాల వ్యవధి కి ఇస్తుంది. తర్వాత అవసరమైతే ఇంకో మూడేళ్లు పెంచుతుంది. ఆ ఫీజు సంవత్సరానికి లక్ష డాలర్లు అంటే ఎనభై లక్షల రూపాయలుగా అధ్యక్షుడు పెంచినట్లు ప్రకటన మొదట వచ్చింది. తర్వాత అది సంవత్సరానికి కాదు, వన్ టైమ్ కట్టాల్సింది, అదీ కొత్త దరఖాస్తుదారులకే అని వివరణ వచ్చింది. కొంత నయం. భారత్ లో అలజడి ఎందుకంటే ఆ తరహా వీసాదారుల్లో డెబ్బై శాతం మంది మన దేశం వారే. ఎక్కువగా సాఫ్ట్ వేర్ ఉద్యోగులు. ఈ నిర్ణయంతో బహుళజాతి కంపెనీలు అమెరికా బయటకు తమ కార్యస్థలాల్ని మార్చుకోవడమో, లేదా అక్కడి స్థానికుల్ని నియమించుకోవడమో చేయడం మాత్రమే లాభసాటిగా ఉంటుంది. అమెరికా దేశాన్ని తమ ఉద్యోగ క్షేత్రంగా ఆశించే యువత ఆశలపై ఇది నీళ్ళు జల్లడమే. ప్రపంచీకరణ యుగంలో మేధో వలసల్ని ప్రోత్సహించడం, ఆకర్షించడం ద్వారా పలు దేశాల బుద్ధిజీవుల వల్ల అమెరికా ప్రగతి సాధించింది. ఇప్పుడు ఏదో పేరుతో వారిని దూరం చేసుకుంటోంది. నిపుణుల కోసం ఉద్దేశించిన విధానాలు, నైపుణ్యం అవసరంలేని వారు కూడా వాడుకోవడం వల్ల తమ పౌరుల్లో నిరుద్యోగం పెరిగిందని చెప్తోంది. వారి వల్ల తమ యువతకు, ప్రగతికి నష్టం వాటిల్లుతుందని శాపనార్థాలు పెడుతూ, సామాజిక వైముఖ్యాన్ని పెంచుతోంది. ఇది ప్రమాదకర క్రీడ. ఏదైతేనేం. అది వారి ఇష్టం. మన దేశం మన యువత శక్తిని సంపూర్ణంగా వాడుకొనేటట్లు తయారుకావాలి. ఆ దిశగా నూతన విధానాలు, దేశీయ పరిస్థితులు చక్కదిద్దాలి. రానున్న పాతికేళ్లు యువశక్తి మెండుగా ఉన్న మన దేశానికి ఎంతో కీలకం. విద్యావిధానం, నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి కల్పనలపై దృష్టి పెడితే ప్రపంచ దేశాల అస్థిరపు విధానాల ప్రభావం తగ్గుతుంది.

**డా. డి. వి. జి. శంకరరావు, మాజీ ఎంపీ.**
**ఫోన్ : 9440836931.**

# జన్యుపరమైన గుండె ప్రమాదాన్ని కలిగించే రహస్య కారణం వెలుగు



ప్రపంచవ్యాప్తంగా గుండె సంబంధిత వ్యాధులు ప్రతిఏటా సుమారు 1.8 కోట్ల ప్రాణాలను బలితీస్తున్నాయి. ఈ మరణాల్లో సుమారు ఒక ఐదవ వంతు భారతదేశంలోనే జరుగుతున్నాయి. అయితే, ఈ భారీ గుండెపోటుల వెనుక ఉన్న లైపోప్రోటీన్ (ఎ) అనే జన్యుపరమైన ప్రమాద కారకం గురించి చాలా మందికి తెలియదు. భారతదేశంలో ప్రతి నలుగురిలో ఒకరికి ఈ స్థాయి ఎక్కువగా ఉన్నా, దీన్ని చాలా తక్కువగా పరీక్షిస్తున్నారు. ఇది తక్కువగా తెలిసిన, కానీ తీవ్రమైన ప్రభావం కలిగించే గుండె సంబంధిత ప్రమాదాన్ని కలిగించే కారణంగా పరిగణించబడుతోంది.

ఇటీవల జరిగిన వెబ్‌సెమినార్‌లో, వైద్య నిపుణులు, పాలసీ నిర్మాతలు, హృదయ రోగుల ప్రతినిధులు కలిసి, లైపోప్రోటీన్ (ఎ) గురించి అవగాహన పెంచాలని, గుండె ఆరోగ్యానికి అనివార్యంగా దీన్ని పరీక్షించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ఆసియా పసిఫిక్ మరియు మధ్యప్రాచ్య దేశాల్లో 66% మంది సాధారణ గుండె పరీక్షలు కూడా చేయించుకోరని, 45% మందికి జన్యుపరమైన గుండె ప్రమాదం గురించి తెలియదని తాజా సర్వేలు వెల్లడించాయి. కేవలం 7% మంది మాత్రమే ఈ పరీక్ష చేయించుకున్నారని తేలింది. నిపుణులు, పాలసీ మేకర్లు ఈ పరీక్షను దేశీయ గుండె ఆరోగ్య విధానాల్లో భాగం చేయాలని, దీని ద్వారానే ముందస్తు హెచ్చరికలతో ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు.

హృదయ రోగుల సంఘాల ప్రతినిధులు ప్రజల్లో అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. దీన్ని ఆరోగ్య విధానాల్లో భాగంగా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, న్యాయమైన ధరల్లో పరీక్షలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ ఈ అంశంపై అవగాహన కల్పించడం అత్యవసరం.

## మహేష్‌బాబు ఆటోగ్రాఫ్ ఎంబీ కలెక్షన్‌ను డెన్వర్‌తో ప్రారంభించారు




ప్రఖ్యాత పురుషుల సుగంధ ద్రవ్య బ్రాండ్ డెన్వర్, స్టార్ మహేష్‌బాబుతో కలసి సహ–సృష్టిగా రూపొందించిన ఆటోగ్రాఫ్ ఎంబి కలెక్షన్‌ను ఆవిష్కరించింది. ఈ పరిమిత సంచిక సేకరణలో మండే మాగ్నెట్, శనివారం సన్‌సెట్, విక్డ్ వెడ్‌నెస్‌డే అనే ప్రత్యేకమైన సుగంధ సమ్మేళనాలు ఉన్నాయి. మహేష్‌బాబుది ప్రత్యేక శైలి, వినయంతో కూడిన సాఫల్యం ప్రతిబింబించేలా ఈ కలెక్షన్ రూపొందించబడింది. ఇది డెన్వర్ బ్రాండ్‌లో అత్యుత్తమ స్థాయిని సూచించేందుకు రూపొందించబడింది. మహేష్‌బాబు మాట్లాడుతూ, డెన్వర్‌తో 2018 నుంచి ఉన్న అనుబంధం విశేషమైనదని, ప్రతి కొత్త ఆలోచన ప్రత్యేకమై ఉంటుందని చెప్పారు. ఈ సుగంధ సేకరణ విజయాన్ని, ఆధునికతను, విలాసవంతమైన జీవితశైలిని సూచించేందుకు రూపొందించబడిందని పేర్కొన్నారు. డెన్వర్ సిఇఒ సౌరభ్ గుప్తా తెలిపిన ప్రకారం, ఈ కలెక్షన్ మహేష్‌బాబు సాధించిన విజయాలను ఓ ఆటోగ్రాఫ్ రూపంలో పునఃరూపకల్పన చేస్తుంది. ఇది డెన్వర్‌కు ప్రీమియం విభాగంలో కొత్త దశను తెరలేపే ఘట్టంగా నిలుస్తుంది.

## టయోటా రూమియన్‌కి అన్ని మోడళ్లలో 6 ఎయిర్‌బ్యాగులు



టయోటా కిర్లోస్కర్ మోటార్ తన ప్రముఖ కుటుంబ కారైన రూమియన్‌లో అన్ని వేరియంట్లకు 6 ఎయిర్‌బ్యాగులు అనివార్యంగా అందిస్తోంది. ఇందులో ముందు, వైపు మరియు కర్టన్ ఎయిర్‌బ్యాగులు ఉండటంతో ప్రయాణికుల భద్రత మరింత బలపడింది. అగ్రశ్రేణి మోడల్‌లో టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ (టిపిఎంఎస్) కూడా పరిచయం చేయడం ద్వారా భద్రతతో పాటు ఇంధన సామర్థ్యం పెంచారు. రూమియన్‌లో విశాలమైన 7 సీటర్ వెసులుబాటు, ఆకర్షణీయమైన డిజైన్, డ్యూయల్‌టోన్ ఇంటీరియర్, మరియు టెక్నాలజీ ఫీచర్లు ఉన్నాయి. టయోటా ఐ-కనెక్ట్, స్మార్ట్ ప్లే కాస్ట్, ఆర్కమీస్ ఆడియో, వాయిస్ అసిస్టెంట్ వంటి సదుపాయాలు వినియోగదారులకు ఆధునిక అనుభూతిని ఇస్తాయి. 1.5 లీటర్ కె-సిరీస్ ఇంజిన్‌తో పెట్రోల్, సిఎన్‌జి వేరియంట్లు అందుబాటులో ఉన్నాయి. 3 సంవత్సరాల లేదా 1 లక్ష కిలోమీటర్ల వారంటీతో టయోటా నమ్మకానికి మరోసారి నిదర్శనం చూపుతోంది.

## విదా ఈవీ యాజమాన్యానికి పూర్తి రక్షణ



విదా – హీరో మోటోకార్ప్ ఆధ్వర్యంలో – ఈవీ యాజమాన్య ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు విస్తృత విలువ ఆధారిత సేవలను అందిస్తోంది. ఇందులో 5 సంవత్సరాలు లేదా 75,000 కిమీ వరకు ఉన్న విస్తృత వారంటీ, 5 సంవత్సరాలు లేదా 60,000 కిమీ వరకు బ్యాటరీ వారంటీ, మరియు 67.5% వరకు హామీ బైబ్యాక్ విలువతో భద్రత కల్పిస్తోంది. దీనితో పాటు విదా ఎడ్జ్ సబ్‌స్క్రిప్షన్ ద్వారా అపరిమిత ఫాస్ట్ చార్జింగ్ మరియు 40కి పైగా కనెక్టెడ్ ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. 24/7 రోడ్‌సైడ్ అసిస్టెన్స్ ద్వారా ఎప్పుడైనా, ఎక్కడైనా సహాయం పొందవచ్చు. విదా యొక్క కొత్త బ్యాటరీ-ఏజ్-ఎ-సర్వీస్ (బాస్) మోడల్ వినియోగదారులకు చక్రం మరియు బ్యాటరీని వేరుగా ఫైనాన్స్ చేసుకునే అవకాశం కల్పించి, ముందస్తు ఖర్చును తగ్గిస్తుంది. ఈ సేవలన్నింటి ద్వారా ఈవీ యాజమాన్యం మరింత సులభం, భద్రమైనదిగా మారుతుంది. విదా వీఎక్స్2 స్కూటర్ వినియోగదారుల నుండి అద్భుత స్పందన పొందుతోంది. విదా సంస్థ వినియోగదారులకు నిరంతర నమ్మకం కలిగించే విధంగా, వీటి విలువ ఆధారిత సేవలతో భారతదేశపు ఈవీ మార్కెట్‌లో తమ స్థానాన్ని బలపరుస్తోంది.

## పేటీఎం మని - జియోబ్లాక్‌రాక్ భాగస్వామ్యం

పేటీఎం మని, జియోబ్లాక్‌రాక్ తో కలిసి భారతదేశపు మొట్టమొదటి సిస్టమాటిక్ యాక్టివ్ ఈక్విటీ ఫండ్‌ను ప్రారంభించింది. ఈ కొత్త ఫ్లెక్సీ క్యాప్ ఫండ్, సెప్టెంబర్ 23 నుండి అక్టోబర్ 7, 2025 వరకు పేటీఎం మని యాప్లో అందుబాటులో ఉంటుంది. కేవలం ₹500తో పెట్టుబడి ప్రారంభించవచ్చు. బ్లాక్‌రాక్ అభివృద్ధి చేసిన %ఆల్ఫా% మోడల్‌కి ఇది భారతదేశంలో మొదటి ప్రయోగం. ఈ మోడల్‌లో కృత్రిమ మేధస్సు , మెషిన్ లెర్నింగ్ , మరియు విభిన్న డేటా వనరులను ఉపయోగించి పెట్టుబడి నిర్ణయాలు తీసుకుంటారు. ఈ ఫండ్ పెద్ద, మధ్య, చిన్న కంపెనీల్లో విస్తృతంగా పెట్టుబడులు చేస్తూ నియమిత పెట్టుబడి విధానాన్ని అనుసరిస్తుంది. దీని ఖర్చు నిష్పత్తి కేవలం 0.50% కాగా, ఎలాంటి ఎగ్జిట్ లోడ్ ఉండదు. పేటీఎం మని యొక్క డిజిటల్ విధానం, జియో కమీషన్ మోడల్ ద్వారా వినియోగదారులకు తక్కువ ఖర్చుతో నేరుగా పెట్టుబడి అవకాశాలు అందించబడుతున్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారా, అంతర్జాతీయ స్థాయిలో ఉపయోగించే పెట్టుబడి వ్యూహాలను ఇప్పుడు సాధారణ భారతీయులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

## జెన్ టెక్నాలజీస్: దేశం తొలి ఏఐ నౌకాశిక సిమ్యులేటర్



జెన్ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ ఏఅర్‌ఓ సిమ్యులేషన్ ఆధ్వర్యంలో భారత్ లో మొట్టమొదటి ఏఐ ఆధారిత ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్ (ఎఫ్ఎసి) సిమ్యులేటర్‌ను విశాఖపట్నంలో విడుదల చేసింది. ఇది నౌకాదళ సిబ్బందికి ఆధునిక సముద్ర యుద్ధ శిక్షణ కోసం రూపొందించబడిన అధునాతన పరిష్కారం. 360° విజువలైజేషన్, 6-డిగ్రీ మోషన్ ప్లాట్‌ఫార్మ్‌లు, ఇఒ/ఐఆర్ లక్ష్య వ్యవస్థలు కలిగి ఉన్న ఈ సిమ్యులేటర్, నిజమైన యుద్ధ వాతావరణాన్ని పునఃసృష్టిస్తూ నౌక నడపడం, దాడి వ్యూహాలు, ఆయుధ వినియోగం వంటి అంశాల్లో శిక్షణ ఇస్తుంది. ఈ సిమ్యులేటర్‌లో ప్రత్యేకతగా, ఏఐ ఆధారిత ఇన్‌స్ట్రక్టర్ ఆపరేటర్ స్టేషన్ (ఐఒఎస్) ఉంటుంది, ఇది వ్యక్తిగత నైపుణ్యాల ఆధారంగా ట్రైనింగ్‌ను అనుకూలంగా మార్చుతుంది. మెషిన్ గన్స్, రిమోట్ వెపన్ స్టేషన్లు, రికాయిల్ వ్యవస్థలు, తదితర యుద్ధ అంశాలను కూడా యథార్థంగా ప్రదర్శిస్తుంది. నౌకాదళానికి తక్కువ ఖర్చుతో, ఎక్కువ నైపుణ్యం, సమూహ సమన్వయం, వ్యూహాత్మక నిర్ణయాలను అభివృద్ధి చేసేలా ఈ సిమ్యులేటర్ రూపుదిద్దుకుంది. భారత తీర భద్రత మరియు నౌకాదళ సన్నద్ధతను పెంపొందించడంలో ఇది కీలకమైన స్వదేశీ పరిష్కారంగా నిలుస్తోంది.

## పోకో ఫెస్టివ్ మ్యాడ్‌నెస్: అద్భుతమైన డీల్స్ ప్రారంభం



పోకో ఇండియా, ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ 2025 సందర్భంగా తన స్పెషల్ ఫెస్టివ్ క్యాంపెయిన్ "పోకో పండుగ పిచ్చితనం" ద్వారా ఎక్స్, ఎఫ్, ఎమ్, సి సిరీస్ ఫోన్లపై భారీ రాయితీలు ప్రకటించింది. సెప్టెంబర్ 23 నుండి ప్రారంభమైన ఈ సేల్‌లో ₹5000 నుంచి ₹12,000 వరకు తగ్గింపులతో ఫోన్లు అందుబాటులో ఉన్నాయి. పోకో ఎం7 5జి ను ₹8,499కు, 7000ఎమ్ఏహెచ్ బ్యాటరీ కలిగిన ఎం 7 ప్లస్ 5జి ను ₹10,999కు, ఎక్స్ 7 ప్రో 5జి ను ₹19,999కు, ఎఫ్7 5జి ను ₹28,999కు పొందొచ్చు. అన్ని ఫోన్లు పవర్ యూజర్ల కోసం డిజైన్ చేయబడి, అత్యాధునిక ప్రాసెసర్లు, భారీ బ్యాటరీలు, వేగవంతమైన చార్జింగ్, పెద్ద డిస్ప్లేలు వంటి ఫీచర్లతో వస్తున్నాయి. ఫ్లిప్‌కార్ట్ ద్వారా ఈ ఫోన్లు నేరుగా ఆర్డర్ చేసుకోవచ్చు. పోకో మోడళ్లపై బ్యాంక్ ఆఫర్లు ద్వారా హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్, ఐసిఐసిఐ క్రెడిట్/డెబిట్ కార్డులకు ₹2,000 వరకు అదనపు తగ్గింపులు, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు మరియు నో కాస్ట్ ఈఎంఐ అవకాశాలు ఉ న్నాయి. పోకో సి71 ను ₹5,599, ఎం 7 ప్లస్ 5జి ను ₹11,499, ఎక్స్ 7 5జి ను ₹14,499 వంటి ధరలకు కొనుగోలు చేయవచ్చు.

# నాలుగోరోజూ నీరసమే..

### 25,100 దిగువకు నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల్లో వరుసగా నాలుగోరోజూ అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. హెచ్‌-1బీ వీసాలపై ఆందోళనలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. విదేశీ మదుపర్ల అమ్మకాలు ఇందుకు తోడయ్యాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్, ఐటీ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో సూచీలు డీలాపడ్డాయి. ఈ క్రమంలో నిఫ్టీ మళ్లీ 25,100 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 81,917.65 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,102.10) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,607.84 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 386.47 పాయింట్ల నష్టంతో 81,715.63 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 112.60 పాయింట్ల నష్టపోయి 25,056.90 వద్ద ముగిసింది.

డాలరుతో రూపాయి మారకం విలువ 88.71గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, బీఈఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ, ఆసియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.17 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3762.83 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# హైదరాబాద్‌లో ఆభరణాల వైభవం - జ్యువెల్లరీ ప్రపంచ ప్రదర్శన




హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్ వేదికగా అక్టోబర్ 3, 4, 5 తేదీలలో జరిగే జ్యువెల్లరీ వరల్డ్ ఎగ్జిబిషన్‌లో దేశవ్యాప్తంగా ప్రముఖ ఆభరణ డిజైనర్లు, జెమ్స్ నిపుణులు, కళాకారులు పాల్గొననున్నారు. ఈ మూడు రోజుల ప్రదర్శన ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో ఉంటుంది.

సంప్రదాయ పోల్కీ, కుందన్ నుంచి ఆధునిక డైమండ్, గోల్డ్ డిజైన్స్ వరకు వివిధ రకాల ఆభరణాలు ప్రదర్శించనున్నారు. వధూవరుల కుటుంబాలు, ఆభరణ ప్రేమికులు, వ్యాపార నిపుణులకు ఇది ఓ విలాసవంతమైన అనుభవాన్ని అందించనుంది. ఈ ప్రదర్శనలో జె.కె.జె జెమ్స్ (జైపూర్), ది జ్యువెల్లరీ ప్యాలెస్ (సూరత్), రిభట్ దాస్ ఉదయ్ చంద్ (ఉత్తరప్రదేశ్), బాహేతీ జెమ్స్ (జైపూర్), శ్రీ ఏకే గోల్డ్ (ఆంధ్రప్రదేశ్), మంగి లై హెచ్ఎస్‌ఆర్ (హైదరాబాద్), ఓజస్వర మంగత్రాయ్ (హైదరాబాద్), శ్రీభరత్ బ్రాండ్‌లు పాల్గొంటున్నాయి. వారసత్వ కళలతో కూడిన సంప్రదాయ డిజైన్లను తోడు ఆధునిక ధోరణిలో రూపొందిన మోడర్న్ కలెక్షన్ కూడా అందుబాటులో ఉంటుంది.

దీన్ని సందర్శించడం ద్వారా నూతన ట్రెండ్స్‌ను అన్వేషించేందుకు, పెట్టుబడిగా కొనుగోలుకు ఇదొక అద్భుతమైన అవకాశంగా మారనుంది.

# ఇరాన్‌లో నకిలీ ఉద్యోగాలకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక



2025 సెప్టెంబర్ 24న న్యూఢిల్లీ నుండి విడుదల చేసిన హెచ్చరికలో, భారత ప్రభుత్వం ఇరాన్‌లో ఉద్యోగం కోసం వెళ్లే భారతీయులకు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇటీవల కొందరు భారతీయులు నకిలీ ఉద్యోగ అవకాశాల పేరుతో ఇరాన్‌కి తీసుకెళ్లబడిన అనంతరం, అక్కడ వ్యక్తిగత నేర సమూహాల చేతిలో చిక్కుకుని, విడిపించేందుకు ఫిర్యాదు చేసినట్లుగా వేదింపులకు గురయ్యారు. వీసా లేకుండానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పే ఏజెంట్ల మాటలు నమ్మరాదని, ఇలాంటి ఆఫర్లు అక్రమ ముఠాలతో సంబంధం కలిగి ఉండే అవకాశం ఉందని విదేశీ వ్యవహారాల శాఖ స్పష్టం చేసింది. నిజానికి, ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని కేవలం పర్యాటక ప్రయాణాలకే అనుమతిస్తుందని, ఉద్యోగాల కోసం వీసా అవసరమేనని స్పష్టం చేసింది. భారతీయుల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యమని తెలిపిన కేంద్రం, విజిలెన్స్ వేగంగా చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# సిద్ధార్థ్ - కియారా వివో బ్రాండ్ అంబాసిడర్లుగా నియామకం




ప్రఖ్యాత గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ వివో, బాలీవుడ్ జంట సిద్ధార్థ్ మల్హోత్రా మరియు కియారా అద్వానీను భారత్‌లో తన కొత్త బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రకటించింది. వారిద్దరూ వ్యక్తిత్వంలో ఉన్న నిజాయితీ, అందరిని ఆకర్షించే అభినయం, జీవిత యాత్రలో చూపిన ప్రేరణాత్మకతను ప్రతిబింబిస్తూ, వివో విలువలతో సమ్మేళనంగా నిలిచారు. ఈ భాగస్వామ్యం, ముఖ్యంగా వివో వి సిరీస్‌పై దృష్టి సారిస్తుంది. ఇది 17.2 సెంటీమీటర్ల (6.77") క్వాడ్ కర్వ్ డిస్ప్లే, జైస్ సహ-అభివృద్ధి కెమెరా సిస్టమ్, క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ 7 జెన్4 ప్రాసెసర్, మరియు ఐపీ68/ఐపీ69 రేటింగ్‌తో వస్తోంది. దీని ప్రత్యేకతలు ఏఐ ఫోర్ సీజన్ పోర్ట్రెయిట్, గూగుల్ జెమిని వంటి ఫీచర్లు వాడకంలో సులభతనం, శైలి, నాణ్యతను అందించడమే లక్ష్యంగా ఉన్నాయి.

భారతీయ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే శుభప్రదమైన బంగారం, వెన్నెల నీలం, పొగమంచు బూడిద రంగు వంటి మూడు ఆకర్షణీయ రంగులలో ఇది అందుబాటులో ఉంది. ఈ కొత్త ప్రకటనతో వివో, భారత మార్కెట్లో తన స్థానాన్ని మరింత బలోపేతం చేయనున్నది.

# తెలంగాణలో టెర్రా మోటార్స్ విస్తరణ - డీలర్లకు అద్భుత అవకాశం




జపాన్‌కు చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ టెర్రా మోటార్స్, తన ప్రధాన ఈవీ మోడల్ అయిన కియోరో ఎలక్ట్రిక్ మూడు చక్రాల వాహనంతో తెలంగాణ మార్కెట్లోకి ప్రవేశించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కొత్త ఈవీ పాలసీని దృష్టిలో పెట్టుకుని, టెర్రా మోటార్స్ ప్రత్యేక డీలర్‌షిప్ మరియు డిస్ట్రిబ్యూటర్ భాగస్వామ్యాలను కోరుతోంది. రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు 2026 డిసెంబర్ వరకు వర్తించనుండటంతో, ఇది కొత్త డీలర్లకు లాభదాయకమైన వ్యాపార అవకాశం గా మారుతోంది.

కియోరో ఈ-ఆటోలో 200 కిలోమీటర్ల వరకు ప్రయాణించే సామర్థ్యం, 55 కిలోమీటర్లకు పైగా గరిష్ట వేగం, 11.7 కిలోవాట్ గంటల బ్యాటరీ, 2-స్పీడ్ గేర్‌బాక్స్, 22% హిల్ గ్రేడ్ ఎక్కే శక్తి ఉన్నాయి. ఇది కేవలం 4 గంటల్లో చార్జ్ అయ్యే సామర్థ్యంతో కలిసి, తక్కువ నిర్వహణ ఖర్చుతో కూడిన మల్టీ-బెనిఫిట్ ప్రదర్శనను అందిస్తుంది. వినియోగదారులకు 5 సంవత్సరాల వారంటీతో పాటు, జీరో డౌన్ పేమెంట్ ఫైనాన్స్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది.

ఉత్తర భారతదేశంలో విజయవంతమైన ప్రాజెక్టుల అనుభవంతో, టెర్రా మోటార్స్ ఇప్పుడు హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లో ప్రత్యేక డీలర్ ప్రాంతాలను అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నుండి లభిస్తున్న మద్దతుతోపాటు, కంపెనీ అందించే మార్కెటింగ్, సాంకేతిక మరియు ఆపరేషన్ సహాయం ద్వారా, డీలర్లు ముందుగానే భాగస్వామ్యం చేరడం వల్ల స్పష్టమైన పోటీదారుల మీద ఆధిక్యత లభిస్తుంది. "వ్యాపార లాభం కంటే ముందుగా, దీర్ఘకాలిక భాగస్వామ్య లక్ష్యంతో కలిసి ఎదగాలనే దృక్పథంతో ముందుకెళ్తున్నాం," అని టెర్రా మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ గో సుఖకీ పేర్కొన్నారు.

## హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో బీమా క్విజ్ జూనియర్ - దశాబ్దపు ప్రయాణానికి గర్వకార్యంగా ముగింపు



భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో నిర్వహించిన పదవ బీమా క్విజ్ జూనియర్ 2025 గ్రాండ్ ఫినాలే విజయవంతంగా ముగిసింది. దేశవ్యాప్తంగా ది570 నగరాలలోని ది3,600 పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనగా, 20% మంది స్థానిక మాధ్యమ పాఠశాలల విద్యార్థులు కావడం విశేషం. దీని ద్వారా బీమా పై అవగాహనను దేశవ్యాప్తంగా సమగ్రంగా వ్యాప్తి చేయగలిగిన సంఘటనగా ఇది నిలిచింది. తీవ్ర పోటీ అనంతరం వారణాసిలోని సన్‌బీమ్ లహర్తారా పాఠశాలకు చెందిన వ్యాస్‌రాజ్ సింగ్ మరియు సూర్యాంశ్ మిశ్రా జంట విజేతలుగా నిలిచారు. జైపూర్, వడోదర, భువనేశ్వర్, హైదరాబాద్, నామక్కల్‌లకు చెందిన పాఠశాలలు ఫైనల్ దశ వరకు చేరాయి. విజేతలకు ₹2.25 లక్షలు, మొదటి రన్నరప్‌కు ₹1.50 లక్షలు, రెండవ రన్నరప్‌కు ₹75,000 నగదు బహుమతులు లభించాయి. 45% మంది పాల్గొన్నవారు బాలికలు కావడం, చిన్న పట్టణాల నుంచి పెద్ద స్థాయిలో పాల్గొనడం ద్వారా ఆర్థిక అక్షరాస్యతకు బలమైన మద్దతుగా నిలిచింది. ఎంపికైన ఫైనలిస్టులందరినీ రాష్ట్రపతి భవన్‌కు ప్రత్యేక విహారయాత్రకు తీసుకెళ్లడం ద్వారా ఈ పోటీ విద్యార్థుల జీవితాల్లో మరపురాని గుర్తుగా నిలిచింది. హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో మేనేజింగ్ డైరెక్టర్ %ఎం% సీఈఓ అనుజ్ త్యాగి వ్యాఖ్యానిస్తూ, "ఇది కేవలం పోటీ కాదు, మార్పుకు ప్రేరణ ఇచ్చే ఉద్యమం. బీమా అక్షరాస్యతను గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించింది," అని పేర్కొన్నారు. 2016లో ప్రారంభమైన ఈ ప్రయాణం, ఇప్పుడు దేశవ్యాప్తంగా 25 లక్షల మందికి పైగా విద్యార్థులను ప్రభావితం చేయడమే కాకుండా, భారతదేశ బీమా దృక్పథంలో ఒక కొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించింది.

# పండుగల కోసం బోష్ క్రిస్ప్‌మాక్స్ ఎయిర్‌ఫ్ర్యయర్ ప్రవేశం



బిఎస్‌హెచ్ హోమ్ అప్లయన్సెస్ కంపెనీ భారత మార్కెట్‌లోకి తొలి ఎయిర్‌ఫ్రయర్ "బోష్ క్రిస్ప్‌మాక్స్"ని విడుదల చేసింది. రెండు వేరియంట్లలో — 4 లీటర్ల సిరీస్ 2, 7.2 లీటర్ల సిరీస్ 6 — అందుబాటులో ఉన్న ఈ ఉత్పత్తి, భారతీయుల క్రంచీ వంటకాలపై ప్రేమను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా రూపొందించింది. 95% తక్కువ నూనెతో మన ఆహారాన్ని ఆరోగ్యంగా, రుచిగా తయారుచేసేలా ఇది పని చేస్తుంది. పకోడీలు, కచోరీలు, వడలు, సమోసాలు వంటి వంటకాలను అసలైన రుచి, చిటపటలతో తక్కువ నూనెతో తయారు చేయగల సామర్థ్యం దీనికి ఉంది. ఇందులో ఉన్న ప్రీహీట్, కుక్, కీప్ వామ్ లాంటి స్మార్ట్ ఫంక్షన్లు, ఇంటెలిజెంట్ షేక్ రిమైండర్, టచ్ స్క్రీన్ కంట్రోల్స్ వంటివి వాడకాన్ని సులభతరం చేస్తాయి. పెద్ద వేయింపులో ఉండే లోపలి కాంతి మరియు గ్లాస్ విండో వంటివి వంటను మళ్లీ మళ్లీ చెక్ చేయాల్సిన అవసరాన్ని తగ్గిస్తాయి. మూడు భాగాలను ఒకేసారి ఉడికించగల సామర్థ్యం దీనికి ఉండగా, డిష్‌వాషర్-సేఫ్ లక్షణం నిర్వహణను తేలిక చేయుతుంది. ఆరోగ్యవంతమైన జీవనశైలి కోరుకునే వినియోగదారులకు ఇది స్మార్ట్, సురక్షితమైన మరియు సమర్థవంతమైన వంటకు అద్భుత ఎంపికగా నిలుస్తోంది.

## టర్కిష్ ఎయిర్‌లైన్స్ పోర్ట్ సూడాన్‌కు నూతన విమాన సేవలు ప్రారంభించింది




టర్కిష్ ఎయిర్‌లైన్స్ తన ఆఫ్రికా నెట్‌వర్క్‌ను మరింత విస్తరించుతూ, సూడాన్ దేశంలోని ప్రధాన పోర్ట్ నగరం పోర్ట్ సూడాన్కు నేరుగా విమాన సేవలు ప్రారంభించింది. ఇప్పటికే ఆఫ్రికాలో అత్యధిక గమ్యస్థానాలకు సేవలు అందిస్తున్న టర్కిష్ ఎయిర్‌లైన్స్, ఈ కొత్త మార్గంతో తన ఆఫ్రికా గమ్యస్థానాల సంఖ్యను 63కు పెంచుకుంది. సెప్టెంబర్ 29 వరకు వారానికి రెండు సార్లు, ఆ తర్వాత సోమవారం, బుధవారం, శుక్రవారం అనే మూడు రోజులు సేవలు అందించనున్నారు. ఈ మార్గంపై ప్రయాణం చేయదలచుకున్న వారు, డిసెంబర్ 15, 2025 లోపు టిక్కెట్లు కొనుగోలు చేస్తే, ఇస్తాంబుల్ నుండి పోర్ట్ సూడాన్‌కు ప్రారంభ ధర డాలర్లు 585, పోర్ట్ సూడాన్ నుండి ఇస్తాంబుల్‌కు డాలర్లు 638గా లభిస్తుంది. పోర్ట్ సూడాన్ రెడ్ సీ తీరంలో ఉన్న ఒక కీలక ఓడరేవు నగరం, ఇది సూడాన్ అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రధాన ద్వారం. ఇక్కడ నౌకాశ్రయ పరిశ్రమ, చారిత్రక ప్రాముఖ్యత, సాంస్కృతిక వైవిధ్యం, మరియు సముద్ర పర్యాటకాలు పోర్ట్ సూడాన్‌ను ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయి.

## నెస్లే ఇండియా: జీఎస్టీ తగ్గింపుతో వినియోగదారులకు లాభం

నెస్లే ఇండియా ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జీఎస్టీ రేటు తగ్గింపులను స్వాగతిస్తూ, వాటి లాభాన్ని వినియోగదారులకు నేరుగా అందించనున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 22, 2025 నుండి ఈ తగ్గింపు ప్రయోజనాలు అమలులోకి వచ్చాయి. నెస్లే ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ తివారీ ప్రకారం, ఈ చర్య భారతీయ వినియోగదారులకు మేలు చేయడమే కాకుండా, దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందన్నారు. వినియోగదారులకు లాభాలు సులభంగా అందించేందుకు నెస్లే దేశవ్యాప్తంగా ప్రింట్ మీడియా ప్రకటనల ద్వారా సమాచారాన్ని పంచుకుంది. అలాగే, అన్ని హోల్‌సేల్, డిస్ట్రిబ్యూటర్లు మరియు రిటైలర్లకు ఈ జీఎస్టీ తగ్గింపు వివరాలు పంపిణీ చేయబడినట్లు సంస్థ తెలిపింది. వినియోగదారులను కేంద్రబిందువుగా చేసుకుని 113 ఏళ్లుగా దేశంలో సేవలందిస్తున్న నెస్లే, ప్రతి మార్పును బాధ్యతగా, పారదర్శకంగా అమలు చేస్తుందని తెలిపింది.

## హైదరాబాద్‌లో 50 వేల చదరపు అడుగుల కొత్త సిడీకే కేంద్రం ప్రారంభం



ఆటోమోటివ్ రిటైల్ సాఫ్ట్‌వేర్ అగ్రగామిగా నిలిచిన సిడీకే, హైదరాబాద్‌లో మాదాపూర్ రహేజా మైండ్‌స్పేస్‌లో 50,000 చదరపు అడుగుల విస్తీర్ణంతో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. ఈ కేంద్రం ఉత్తర అమెరికా పరిశోధన మరియు అభివృద్ధి బృందాలతో కలిసి పనిచేసి, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఉద్దేశించబడింది. ఇక్కడ ఏఐ సాంకేతికతను ఉపయోగిస్తూ కొత్త సాఫ్ట్‌వేర్‌లను అభివృద్ధి చేయనుంది. ఓపెన్ వర్క్‌స్పేస్‌లు, సమావేశ గదులు, వినోద ప్రాంతాలతో ఈ కార్యాలయం సృజనాత్మకతను పెంపొందించి, ఉద్యోగులకు ప్రపంచ స్థాయి వాతావరణాన్ని కల్పిస్తుంది. సిడీకే ఇండియా ఎండీ సందీప్ కుమార్ జైన్ మాట్లాడుతూ, ఈ కేంద్రం ద్వారా నైపుణ్యాలను మెరుగుపరచి, ఆటోమోటివ్ రంగంలో విప్లవాత్మక పరిష్కారాలను అందించడంలో సంస్థ కీలకంగా నిలబడే దాన్ని ఉందని పేర్కొన్నారు. విద్యుత్ వాహన డీలర్లు ప్రకారం, ఏఐ, డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లుగా భారత్ ముఖ్య కేంద్రంగా ఎదుగుతోంది. సిడీకే సిఈఓ అలెక్స్ చేయ్ ఈ కొత్త కేంద్రం భవిష్యత్తు అవసరాలకు తగ్గ సాంకేతిక పరిష్కారాలను రూపకల్పన చేయడంలో కీలకమని అభిప్రాయపడ్డారు.

## లాక్టోస్-రహిత, చక్కెరలేని మిల్క్‌షేక్‌లు జూమి ప్రారంభం



హైదరాబాద్‌లో స్థాపితమైన బీనర్ ఫుడ్స్ సంస్థ జూమి అనే బ్రాండ్ పేరుతో లాక్టోస్-రహిత, చక్కెరలేని, శుద్ధపరచబడిన మిల్క్‌షేక్‌లను విడుదల చేసింది. ఈ పానీయాలు పేగు సమస్యలు ఉన్నవారికి, ఫిట్‌నెస్ ప్రేమికులకు, ఆరోగ్యానికి దృష్టి పెడుతున్న వారికి అనుకూలంగా రూపొందించబడి ఉన్నాయి. మంకీఫ్రూట్, జగ్గరీతో సహజంగా తీపిగా చేసిన ఈ మిల్క్‌షేక్‌లు రోజ్ ఖుల్ఫీ, కుల్ఫీ, చాక్లెట్ రుచులలో అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం బెంగళూరు, హైదరాబాద్, చెన్నై నగరాల్లో విక్రయాలు ప్రారంభమయ్యాయి. జూమి టెట్రా ప్యాక్, స్టార్ట్-అప్ ఇండియాతో కలిసి నిర్వహించిన స్టార్ట్-అప్ ఛాలెంజ్ 2024 లో విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా జూమి కి ఉత్పత్తి అభివృద్ధి, మెంటార్‌షిప్, మార్కెటింగ్ సహాయం లభించాయి. సంస్థ దీన్ని మరిన్ని నగరాల్లో విస్తరించడంతో, కొత్త రుచులు, పేపర్ ఆధారిత ప్యాకేజింగ్ ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన, సౌకర్యవంతమైన పానీయాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## బెంగళూరులో మారియట్ ఎగ్జిక్యూటివ్ అపార్ట్మెంట్స్ ప్రారంభం



మారియట్ ఎగ్జిక్యూటివ్ అపార్ట్మెంట్స్ బెంగళూరు యూబి సిటీలో 190 సర్వీస్ అపార్ట్మెంట్లతో లాంచ్ అయింది. వ్యాపార ప్రయాణికులు, విదేశీ నివాసులు, దీర్ఘకాలిక ప్రయాణీకులకు అనువైన ఈ అపార్ట్మెంట్లు వసతి, సౌకర్యాలు, సమగ్రతను అందిస్తూ "హోమ్ అవే ఫ్రామ్ హోమ్" అనుభవాన్ని ఇస్తాయి. బెంగళూరు కేంద్ర వ్యాపార జిల్లాలో ఉన్న ఈ అపార్ట్మెంట్లు, కిచెన్ సహా ప్రత్యేక వసతులు, ఉచిత వై-ఫై, హౌస్‌కీపింగ్ వంటి అనేక సౌకర్యాలతో రూపొందించబడ్డాయి. ఇది బెంగళూరులోని వివిధ రకాల అపార్ట్మెంట్లను అందిస్తూ %-% స్టూడియో, ఒకటి, రెండు, మూడు బెడ్‌రూమ్ మరియు ప్రెసిడెన్షియల్ సూట్లు. ఆహారానుభవం కోసం ద మెర్కెట్, మద్రాస్ కిచెన్, ది బార్, గ్రాబ్ %ఎం% గో, ది రూఫ్ వంటి రెస్టారెంట్లు ఉన్నాయి. 24/7 ఫిట్‌నెస్ సెంటర్, యోగా రూమ్, ఇన్ఫినిటీ పూల్, స్పా వంటి రిలాక్స్ సౌకర్యాలతో ఉండి, ఇక్కడ ఉండటం కేవలం లాగిన్ కాకుండా జీవించడమే గానీ అని మేనేజర్ పేర్కొన్నారు.

## టాటా ఏఐఏ శుభ్ మహా లైఫ్ ఆర్థిక రక్షణ పథకం

టాటా ఏఐఏ శుభ్ మహా లైఫ్ ఒక జీవితకాల ఆదాయ రక్షణ, పొదుపు పథకం, ఇది జీవితంలోని ప్రతి దశకు తగిన విధంగా రూపొందించబడింది. యువకులతో కుటుంబ రక్షణపై దృష్టి పెట్టడం నుండి, వృద్ధాప్యంలో స్థిరమైన, పన్ను రహిత ఆదాయం సృష్టించడం వరకు ఈ పథకం ఉపయోగపడుతుంది. ఇది పెరుగుతున్న ఆర్థిక బాధ్యతలకు తగ్గట్లుగా జీవిత రక్షణను అందిస్తూ, ఆరోగ్య సంరక్షణకు దీర్ఘకాలిక రక్షణను కూడా కల్పిస్తుంది. ఈ పథకం నాలుగు ప్రత్యేక ప్యాకేజీలలో అందుబాటులో ఉంది: శుభ్ మహా లైఫ్ గోల్డ్, ప్లస్, గోల్డ్ హెల్త్ మరియు ప్లస్ హెల్త్. వీటిలో వివిధ రైడర్లు, ప్రమాద మరణ బీమా, దీర్ఘకాలిక క్రిటికల్ ఇల్‌నెస్ రక్షణ లభిస్తాయి. పదవీకాలం ముగిసిన తర్వాత పెన్షన్, లేదా ఏకమొత్తం ఆదాయం లేదా లంప్ సమ్ మాదిరిగా తమ అవసరాలకు అనుగుణంగా ఎంచుకునే వెసులుబాటు ఇందులో ఉంది. టాటా ఏఐఏ హెల్త్ ఐడీ సేవలతో పథకం ఆరోగ్య సంరక్షణను కూడా ప్రోత్సహిస్తుంది.

## హైదరాబాద్‌లో ప్రతిఘటన అధిక రక్తపోటు సమస్యగా ఎదుగుతోంది



భారతదేశంలో 20 కోట్ల మందికి అధిక రక్తపోటు ఉన్నప్పటికీ, కేవలం 2 కోట్ల మంది మాత్రమే రక్తపోటును నియంత్రించుకున్నారు. ప్రత్యేకించి ప్రతిఘటన అధిక రక్తపోటు ఉన్నవారు, అతి ఎక్కువ మందికి మందులు కూడా ప్రభావితం కావడం లేదు. హైదరాబాద్‌లో ఈ సమస్య 22.6% స్థాయిలో ఉంది. ఎఐజి హాస్పిటల్ వైద్యులు దీనిని తగ్గించేందుకు రెనల్ డినర్వేషన్ (ఆర్‌డిఎన్) అనే సురక్షిత, తక్కువ హానికర పద్ధతిని పరిచయం చేశారు. ఇది మెదడు మరియు మూత్రపిండాల మధ్య ఉన్న నరాల సిగ్నల్స్‌ను తగ్గించి రక్తపోటును స్థిరపరుస్తుంది. ప్రస్తుత చికిత్సలతో రక్తపోటు అదుపులో లేకపోవడం వల్ల హృద్రోగం, స్ట్రోక్, మూత్రపిండ సమస్యలు పెరుగుతాయి. రెనల్ డినర్వేషన్ ద్వారా సిస్టోలిక్ బీపీ సగటున 50 ఎంఎంహెచ్‌జి వరకు తగ్గినట్లు క్లినికల్ అనుభవాలు తెలిపాయి, దీని వల్ల మందుల సంఖ్య తగ్గి దుష్ప్రభావాలు కూడా తగ్గుతాయి. దీన్ని ఉపయోగించడంతో రోగులు మెరుగైన ఆరోగ్యంతో సాధారణ జీవనశైలిని గడపగలరని వైద్యులు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై భారం తగ్గుతుంది అభిప్రాయపడ్డారు.

## సామ్‌సంగ్ బెస్పోక్ ఏఐ ఫెస్టివల్ డీల్స్, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు




భారతదేశంలో ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్ బ్రాండ్ సామ్‌సంగ్ 'ది బిగ్ బెస్పోక్ ఏఐ ఫెస్టివల్'ను ప్రకటించింది. ఈ వేడుకలో వినియోగదారులకు ప్రత్యేకంగా తీర్చిదిద్దిన ఏఐ ఆధారిత రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండిషనర్లు మరియు మైక్రోవేవ్‌లపై భారీ తగ్గింపులు, రూ. 50,000 వరకు క్యాష్‌బ్యాక్, ప్రత్యేక పండగ రివార్డులు అందుబాటులో ఉంటాయి. సెప్టెంబర్ 22 నుండి నవంబర్ 10, 2025 వరకు బెస్పోక్ ఏఐ ఎయిర్ కండిషనర్ కొనుగోళ్లపై అదనపు రూ. 21,000 వరకు ఆదా పొందవచ్చు. 20/5 నో-కాస్ట్ ఈఎంఐ పథకం ద్వారా జీరో డౌన్ పేమెంట్ మరియు మొదటి ఈఎంఐ చెల్లింపు సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ పథకం ద్వారా వినియోగదారులు తమ ఇళ్లకు ఆధునిక సాంకేతికతతో కూడిన పరికరాలను సులభంగా అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. సామ్‌సంగ్ డిజిటల్ ఇన్వర్టర్ కంప్రెసర్ మరియు మోటార్‌పై 20 సంవత్సరాల వారంటీ అందిస్తోంది, ఇది దీర్ఘకాలిక నమ్మకాన్ని ప్రదర్శిస్తుంది. ఆఫర్లు అక్టోబర్ 26, 2025 వరకు Samsung.com, ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు మరియు దేశవ్యాప్తంగా ఉన్న ఎన్నిక రిటైల్ అవుట్‌లెట్‌లలో చెల్లుబాటులో ఉంటాయి. అలాగే, పండుగ సీజన్ ఉత్సాహాన్ని పెంచేందుకు, సామ్‌సంగ్ మైక్రోవేవ్ కొనుగోలుదారులకు ఉచిత బోరోసిల్ కిట్ అందిస్తోంది. ఈ ప్రత్యేక ఆఫర్లు, క్యాష్‌బ్యాక్, పొడిగించిన వారంటీలు వినియోగదారులకు ఆధునాతన, శక్తి-సమర్థవంతమైన సాంకేతికతతో తమ గృహాలను మెరుగుపరుచుకునేందుకు అద్భుతమైన అవకాశాన్ని ఇస్తున్నాయి. సామ్‌సంగ్ ఈ పండుగ కాలంలో భారతీయ వినియోగదారులకు ఆధునిక, సౌకర్యవంతమైన జీవనశైలి అనుసంధానంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు అంకితభావంతో ముందుకు సాగుతోంది.



విశ్వాసం కోల్పోతే నీవు ఏమి కోల్పోయావో అర్థం కాదు- కానీ గెలవలేవు."

- రామోజీ రావు



"అనుభవం చెబుతుంది, ఓపికే గొప్ప ఆయుధం అని."- బాలచందర్



"నీ నిజాయతీ నీ గొప్ప సంపద.'
కే.వి.ఆర్. రెడ్డి



# భారత్ మావైపే ఉంది

### ట్రంప్ ఆరోపణల వేళ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యలు



**మాస్కో:** రష్యా నుంచి పెద్ద ఎత్తున ఇంధనం కొనుగోలు చేస్తూ యుద్ధానికి భారత్ వనరులు అందిస్తోందంటూ ట్రంప్ మరోసారి విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందించారు. రష్యాతో జరుగుతున్న యుద్ధంలో భారత్ ఎక్కువగా ఉక్రెయిన్‌వైపే నిలిచిందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంలో భారత ఇంధనపరమైన సంక్లిష్టతలను అర్థం చేసుకోగలనని ఆయన చెప్పారు.
ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల కోసం న్యూయార్క్ వెళ్లిన ఆయన ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలను వెల్లడించారు. రష్యాతో భారత ఇంధన ఒప్పందం సమస్యగా మారినప్పటికీ దీనిని ట్రంప్ పరిష్కరించగలరని భావిస్తున్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. రష్యా నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకొనే విషయంలో మోదీ ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

**ఎలాంటి ప్రయోజనం లేదని చైనా భావించడమే!**

ఐరోపా దేశాలకు భారత్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయన్న ఆయన ఉక్రెయిన్ కూడా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అయితే భారత్‌లా చైనా తమకు మద్దతిస్తుందని చెప్పలేమని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. రష్యాతో జరుగుతున్న యుద్ధం ముగియడం వల్ల తమకు ఎలాంటి ప్రయోజనం లేదని చైనా భావించడమే ఇందుకు కారణమన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి భారత్, చైనాలు నిధులు సమకూరుస్తున్నాయని ఐరాస వేదికపై ట్రంప్ ఆరోపించిన నేపథ్యంలో జెలెన్‌స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే ఐరాస సర్వప్రతినిధి సభ సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. చమురు కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి భారత్, చైనాలు నిధులు సమకూరుస్తున్నాయని విమర్శించారు. నాటో దేశాలు కూడా రష్యా నుంచి ఇంధనాన్ని, ఇంధన ఉత్పత్తులను కొనుగోలు చేయడం తగ్గించలేదని తెలిపారు. అందువల్లే ఈ యుద్ధాన్ని ఆపడానికి మరిన్ని శక్తిమంతమైన సుంకాలను విధించడానికి సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. అవి త్వరలోనే అమల్లోకి వస్తాయన్నారు.
మరోవైపు రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా విధించిన అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచే భారత్‌లో అమల్లోకి వచ్చాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్ వంటి దేశాలపై ఆంక్షలు విధించడం సరైన నిర్ణయమేనని అప్పట్లో ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్యాఖ్యానించారు. ఇప్పుడు భారత్ తమవైపే ఉందని తెలిపారు. అయితే ఏడాది క్రితం అమెరికా తీవ్ర ఇబ్బందుల్లో ఉందని, తన పాలనలో పరిస్థితుల్లో మార్పు వచ్చిందని ట్రంప్ పేర్కొన్నారు. తమ దేశానికిది స్వర్ణయుగమని పేర్కొన్నారు. ఏ దేశమూ తమ దరిదాపుల్లో లేదని వ్యాఖ్యానించారు. కేవలం ఏడు నెలల్లో ప్రపంచవ్యాప్తంగా ఏడు యుద్ధాలను ఆపానని, అందులో భారత్-పాకిస్థాన్ ఒకటని చెప్పారు. "ఏడు నెలల్లో ఏడు యుద్ధాలు ఆపాను. అవి ఎన్నటికీ ముగియనవని భావించారు. కొన్ని 31ఏళ్లుగా కొనసాగగా, ఒకటి 36 ఏళ్లుగా సాగింది. అన్ని యుద్ధాల్లోనూ వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు" అని ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్, భారత్-పాకిస్థాన్, రువాండా- డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, థాయిలాండ్-కంబోడియా, ఆర్మేనియా-అజర్‌బైజాన్, ఈజిప్టు-ఇథియోపియా, సెర్బియా-కొసావో దేశాల మధ్య యుద్ధాలను ఆపానని ట్రంప్ గొప్పలు చెప్పుకున్నారు. ఏటిపి నుంచి ఐటెమ్ పంపుతున్నారు కానీ ఫోటోలు రావటం లేదు... గమనించండి ఎఫ్ఎంజీ విద్యార్థులకు శాశ్వత రిజిస్ట్రేషన్ మా ప్రభుత్వం సానుభూతితో వ్యవహరిస్తోంది .

**అర్హతలున్న వారికి ఎప్పటికప్పుడు ఎపిఎంసి క్లియర్ చేస్తోంది.**

ఎన్ఎంసీ మార్గదర్శకాల పాటిస్తున్న ఎపిఎంసి .

**17 నెలలుగా శాశ్వత రిజిస్ట్రేషన్లు జరగడంలేదనేది అవాస్తవం**

లిదౌత్య కార్యాలయాల ద్వారా డిగ్రీ గుర్తింపు నిర్ధారణ త్వరగా జరిగేలా కేంద్ర మంత్రికి లేఖ రాసాం

శాసన మండలిలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ సెప్టెంబర్ 24**

విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులు (ఎఫ్ఎంజీ) ఏపీ వైద్య మండలి ద్వారా శాశ్వత రిజిస్ట్రేషన్ కల్పించే విషయాన్ని సానుభూతితో పరిశీలిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలు అనుసరిస్తూ విద్యార్థులకు న్యాయం చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిగణనలోనికి తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర శాసన మండలిలో బుధవారం సభ్యులడిగిన ప్రశ్నలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ సమాధానమిచ్చారు.
ఎన్ఎంసీ నుంచి వచ్చే మార్గదర్శకాలు, సూచనలనుసరించి విదేశాల్లో వైద్య విద్య పూర్తిచేసిన వారికి ఏపీ వైద్య మండలి శాశ్వత రిజిస్ట్రేషన్లు కల్పిస్తుంది. కొవిడ్-19, ఉక్రెయిన్ యుద్ధంవల్ల ఆన్లైన్లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన విద్యార్థులకు శాశ్వత రిజిస్ట్రేషన్లు ఎన్ఎంసీ 2022 నుంచి సమయానుకూలంగా మార్గదర్శకాలు విడుదలచేస్తూనే ఉంది. ఆన్లైన్లో క్లినికల్ ట్రైనింగ్ చేసినట్లు విద్యార్థులు కొందరు విద్యార్థులు ఏపీ వైద్య మండలి కార్యాలయానికి కంపెన్సిటేరి లేఖలు సమర్పించారు.
అయితే.. ఎన్ఎంసీ మాత్రం ఆన్లైన్లో చదివిన కోర్సును ఆన్లైన్లోనే పూర్తిచేయాలని స్పష్టంచేసింది. దీనివల్ల ఎన్ఎంసీ మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం అనుసరించక తప్పని పరిస్థితి. ఎన్ఎంసీ మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు రాజస్థాన్ వైద్య మండలి రిజిస్ట్రార్ సస్పెండ్ అయ్యారు. కర్ణాటక వైద్య మండలి రిజిస్ట్రార్ విధుల నుండి తప్పించారు' అని మంత్రి సత్యకుమార్ వివరించారు.

# రాష్ట్ర హోదా కోసం లద్దాఖ్‌లో ఆందోళనలు

### లేహ్‌లో బీజేపీ ఆఫీస్‌కు నిప్పు



**లద్దాఖ్:** కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌లో బుధవారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్ర హోదా కోసం డిమాండ్ చేస్తూ లద్దాఖ్ రాజధాని లేహ్‌లో పెద్ద ఎత్తున నిరసనలు చెపట్టారు. వారిని చెదరగొట్టేందుకు వచ్చిన పోలీసులతో కొంతమంది ఆందోళనకారులు ఘర్షణకు దిగారు. అధికారులపై రాళ్లు రువ్వి, ఆ తర్వాత బీజేపీ కార్యాలయానికి, తపోలీసు వాహనాలకు నిప్పు పెట్టారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని కోరుతూ లేహ్ ఏపెక్స్ బాడీ (ఎల్ఏబీ) యువ విభాగానికి చెందిన 15 మంది యువత సెప్టెంబర్ 10 నుంచి 35 రోజుల నిరాహార దీక్షకు దిగారు. వారిలో ఇద్దరి పరిస్థితి క్షీణించడంతో మంగళవారం సాయంత్రం ఆస్పత్రికి తరలించారు. దీంతో ఎల్ఏబీ యువజన విభాగం బుధవారం బంద్, నిరసనకు పిలుపునిచ్చింది. వందలాది యువత వీధుల్లోకి వచ్చి నిరసనలు చేశారు. వారిని చెదరగొట్టేందుకు వచ్చిన పోలీసులతో ఘర్షణకు దిగారు. ఆగ్రహానికి గురైన ఆందోళనకారులు పోలీసులపై రాళ్లు రువ్వారు. శాంతించని నిరసనకారులు బీజేపీ కార్యాలయంపై దాడి చేసి నిప్పు పెట్టారు. ఈ ఘర్షణల్లో ఓ పోలీసు వాహనాన్ని కూడా తగులబెట్టారు. వారిని కట్టడి చేసేందుకు పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. పరిస్థితులను అదుపులోకి తీసుకొచ్చేందుకు అదనపు బలగాలను మోహరించారు. అయితే లద్దాఖ్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తడం ఇదే తొలిసారి. ప్రజల డిమాండ్లపై చర్చించేందుకు లద్దాఖ్ ప్రతినిధులు అక్టోబర్ 6న సమావేశానికి రావాలంటూ కేంద్రం ఆహ్వానించిన సమయంలో ఈ ఆందోళనలు చేపట్టారు. ఈ నిరాహార దీక్షకు ప్రముఖ వాతావరణ కార్యకర్త సోనమ్ వాంగ్ చుక్ నేతృత్వం వహిస్తున్నారు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370ని ఎన్డీయే ప్రభుత్వం 2019, ఆగస్టు 5న రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని జమ్ముకశ్మీర్, లద్దాఖ్ అని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఆ తర్వాత నుంచి లద్దాఖ్ రాష్ట్రహోదా పునరుద్ధరణ కోసం ఎప్పటినుంచో డిమాండ్లు వస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే లద్దాఖ్‌కు రాష్ట్రహోదా, భారత రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ చేర్చాలనే డిమాండ్‌తో ఆందోళనకారులు బుధవారం ఉదయం లేహ్ వీధుల్లోకి వచ్చారు .

# 'సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం'

### ఎక్స్ వేసిన పిటిషన్ కొట్టేసిన హైకోర్టు -ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా నిర్వహణ కుదరదు

### ఎట్టి పరిస్థితిలో వాదనలు అనుమతించబోమని వ్యాఖ్య



**న్యూఢిల్లీ :** భారత ప్రభుత్వంపై ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్‌కు సంబంధించిన సోషల్ మీడియా ఎక్స్ దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు కొట్టివేసింది. కేంద్ర ప్రభుత్వం చట్టవిరుద్ధంగా కంటెంట్ను నియంత్రిస్తోందని, ఏకపక్షంగా సెన్సార్‌షిప్‌నకు పాల్పడుతోందని ఆరోపిస్తూ వేసిన పిటిషన్‌ను జస్టిస్ నాగప్రసన్న నేతృత్వంలోని బెంచ్ తిరస్కరించింది. సోషల్ మీడియాపై నియంత్రణ అవసరమని, ఈ వేదికలపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా నిర్వహించడానికి అనుమతించబోమని తెలిపింది. భారత ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి సోషల్ మీడియా సంస్థలు పనిచేసేందుకు అనుమతి లేదని స్పష్టం చేసింది. దేశంలో కార్యకలాపాలు నిర్వహించే ప్రతి ఒక్క సంస్థ ఈ విషయాన్ని తెలుసుకోవాలని చెప్పింది. దేశంలోని చట్టాలను ఎక్స్ సంస్థ పాటించాల్సిందేనని ఆదేశించింది. ఆర్టికల్ 19 ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛ కేవలం భారత పౌరులకు మాత్రమేనని, విదేశీ సంస్థలకు కాదని కర్ణాటక హైకోర్టు వెల్లడించింది. ఈ ఆర్టికల్ పౌరుల కేంద్రంగానే రూపొందించిందని గుర్తు చేసింది. అమెరికాలోని న్యాయవ్యవస్థను భారతీయ చట్టాల్లోకి అనుమతించలేరని తెలిపింది. ఎక్స్ సంస్థ అమెరికా చట్టాలను పాటిస్తుందని, కానీ భారత చట్టాలను అనుసరించేందుకు నిరాకరిస్తుందని పేర్కొంది. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ నియంత్రణకు సంబంధించిన నిబంధనలు కూడా మార్పు చెందాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. భారత మార్కెట్‌లను ఆట స్థలాలుగా పరిగణించలేమని, ఏ సోషల్ మీడియా వేదికైనా ఇక్కడి చట్టాల నుంచి మినహాయింపు పొందలేదని స్పష్టం చేసింది. కాగా, ఐటీ చట్టం, సహ్యోగ్ పోర్టల్ నిబంధనలు తమకున్న చట్టబద్ధమైన రక్షణలను ఉల్లంఘించేలా ఉన్నాయని, ఇది తమపై అనధికారికంగా సెన్సార్ చేయడం కిందికే వస్తుందని ఎక్స్ సంస్థ తన పిటిషన్‌లో ఆరోపించింది. ప్రభుత్వం ఐటీ చట్టంలోని సెక్షన్ 79(3)(బి)ని దుర్వినియోగం చేస్తోందని పిటిషన్‌లో పేర్కొంది. ఐటీ చట్టం ప్రకారం బ్లాక్ చేసిన కంటెంట్‌ను తొలగించకపోతే, ఎక్స్ తన చట్టబద్ధమైన రక్షణ కోల్పోయే అవకాశం ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఈ సెక్షన్ కింద కంటెంట్ బ్లాక్ చేసే అధికారాన్ని ప్రభుత్వానికి ఇవ్వలేదని ఎక్స్ అంటుంది. సెక్షన్ 69ఏని పక్కదారి పట్టించడానికి అధికారులు ఈ నిబంధనను దుర్వినియోగం చేస్తున్నారని వాదిస్తోంది. అదే సమయంలో సెక్షన్ 79(3)(బి) స్పష్టమైన నియమాలు, తనిఖీలు లేకుండా సమాచారాన్ని బ్లాక్ చేయడానికి అధికారులు అనుమతి ఇస్తున్నారని ఎక్స్ పిటిషన్‌లో ప్రస్తావించింది. ఇది విస్తృతమైన సెన్సార్‌షిప్‌నకు దారితీస్తోందని ఆరోపించింది. అయితే, దేశంలో అల్లర్లు, ఘర్షణలకు కారణమయ్యే పోస్టులు, పూర్తి వివరాలు లేకుండా సృష్టించిన ఖాతాలపై నియంత్రణ విధించేందుకు సెక్షన్ 69-ఎ ప్రకారం కేంద్రానికి అధికారం ఉంటుంది. మరోవైపు ఎక్స్ దాఖలు చేసిన దావాపై కేంద్ర ప్రభుత్వవర్గాల నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వం చట్టాన్ని అనుసరించి ముందుకెళ్తుందని, సోషల్ మీడియా సంస్థలు నిబంధనలు పాటించాల్సిందేనని వివరించాయి.

# రష్యా విమానాలను కూల్చేయాలి

### ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల లో ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
### తాజా పరిస్థితిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ
### నాటో దేశాల గగనతల సరిహద్దులను ఉల్లంఘించిన రష్యా
### యుద్ధం రష్యాను ఓ 'పేపర్ టైగర్'గా మార్చేసిందంటూ వ్యంగ్యాస్త్రాలు



**వాషింగ్టన్ :** ప్రపంచంలోని రెండు భారీ శక్తుల మధ్య వివాదం ముదురుతోంది. నాటో కూటమి దేశాల గగనతల సరిహద్దులను ఉల్లంఘించి రష్యా ఫైటర్ జెట్లు దూసుకురావడంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే రష్యా విమానాలను కూల్చేస్తామన్నారు. ఆయన ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఆ తర్వాత ఓ విలేకరి "అలాంటి పరిస్థితుల్లో నాటో సభ్యదేశాలు రష్యా విమానాలను కూల్చేయాలా?" అని ప్రశ్నించారు.
దీనికి ట్రంప్ 'అవును.. కూల్చేస్తాం' అని బదులిచ్చారు. ఇటీవల కాలంలో నాటో దేశాలైన పోలాండ్, ఎస్తోనియా సహా పలు నాటో సరిహద్దుల్లోకి రష్యా ఫైటర్‌జెట్లు చొరబడిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ట్రంప్ రష్యా, ఉక్రెయిన్‌పై ట్రూత్‌లో ఓ పోస్టు పెట్టారు. ఉక్రెయిన్ 2014 నుంచి కోల్పోయిన తన భూభాగం మొత్తం తిరిగి పొందగలదని తాను అభిప్రాయానికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ యుద్ధం రష్యాను ఓ 'పేపర్ టైగర్'గా మార్చేసింది. ఈ యుద్ధం వల్ల దానికి భారీగా డబ్బు ఖర్చవుతోంది.. పెట్రోలియం విక్రయాలతో నిధుల సంపాదన కష్టంగా మారిందన్నారు.
"సమయం, ఓపిక, ఐరోపా సమాఖ్య, ముఖ్యంగా నాటో మద్దతుతో ఉక్రెయిన్ తన భూభాగం తిరిగి పొందడం ఎందుకు సాధ్యం కాదు. అంతకుమించి కూడా పొందవచ్చేమో ఎవరికి తెలుసు. పుతిన్, రష్యా భారీ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయి. ఉక్రెయిన్ చేతలకు సమయం ఆసన్నమైంది" అని ఆ పోస్టులో హెచ్చరించారు.
ట్రంప్ పోస్టు భారీ మార్పునకు చిహ్నమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. అమెరికా నాయకుడు ఓ గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు. ట్రంప్‌తో భేటీ సమయంలో యుద్ధక్షేత్రంలో ఏం జరుగుతోందో తాను వివరించినట్లు చెప్పారు. ఆయనకు మరిన్ని విషయాలు కూడా తెలుసని చెప్పారు.

**భారత్‌పై టారిఫ్‌లను సరిచేయవచ్చు : మార్కో రూబియో**

ట్రంప్ పోస్టు చేసిన కొద్దిసేపటికి అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో మాత్రం దీనికి భిన్నంగా స్పందించారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని సైనిక చర్యలతో ముగించలేమన్నారు.



# రష్యా 'పేపర్ టైగర్' కాదు.. 'బేర్'

### - ట్రంప్‌నకు క్రెమ్లిన్ కౌంటర్

**మాస్కో :** ఉక్రెయిన్‌పై సుదీర్ఘకాలంగా యుద్ధం చేస్తున్న రష్యా ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై క్రెమ్లిన్ స్పందించింది. ఈ సందర్భంగా రష్యా 'పేపర్ టైగర్'గా (పైకి బలంగా కనిపించినప్పటికీ బలహీనంగా ఉందని) మారిందని ట్రంప్ వ్యాఖ్యలకు దీటుగా బదులిచ్చింది. మాస్కో 'బేర్' అని.. 'పేపర్ బేర్' ఉండదంటూ వ్యాఖ్యానించింది. "రష్యా పులి కాదు.. బేర్‌తో ఎక్కువ సంబంధం ఉంది. పేపర్ బేర్ మనుగడలో లేదు. రష్యా ఆర్థికంగా బలంగా ఉంది. ఉక్రెయిన్‌లో తమ బలగాలు పైచేయి సాధిస్తున్నాయి" అని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. నష్టాన్ని తగ్గించేందుకు అత్యంత జాగ్రత్తగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ క్రమంలో తమ సైన్యం సామర్థ్యాలను తక్కువ అంచనా వేయొద్దని, వ్యూహాలకు అనుగుణంగా నడుచుకుంటున్నాయని చెప్పారు.

**రష్యా విమానాలను కూల్చేయాలి: ట్రంప్ సంచలన వ్యాఖ్యలు**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే శాంతి ఒప్పందానికి తన వంతు ప్రయత్నాలు చేసిన ట్రంప్.. తాజాగా స్వరం మార్చినట్లు కనిపించింది. ఐరాస సాధారణ సభ సమావేశాల సందర్భంగా ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ అయ్యారు.
అనంతరం ట్రూత్ సోషల్‌లో అమెరికా అధ్యక్షుడు స్పందిస్తూ.. మూడున్నరేళ్లుగా సాగుతున్న యుద్ధం రష్యాను ఓ 'పేపర్ టైగర్'గా మార్చేసిందన్నారు. గతంలో కోల్పోయిన భూభాగాన్ని ఉక్రెయిన్ తిరిగి పొందగలదన్నారు. యుద్ధం వల్ల రష్యాకు భారీగా ఖర్చవుతోందని, చమురు విక్రయంతో నిధులు సమకూర్చుకోవడం మాస్కోకు కష్టంగా మారిందన్నారు

# బిహార్‌కు కేంద్రం వరాల జల్లు



**న్యూఢిల్లీ :** అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య (పీజీ, యూజీ) సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

**భగ్గుమన్న లద్దాఖ్..రాష్ట్రహోదా కోసం ఆందోళనలు..**

బిహార్‌లో రైల్వేకు సంబంధించి రూ.2192 కోట్లతో భక్తియార్‌పూర్-రాజ్‌గిర్-తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్-అరెరాజ్-బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా-బెతియా మధ్య కనెక్టివిటీ మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటితోపాటు దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

**5వేల పీజీ మెడికల్ సీట్లు..**

దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం (%జూా%) మూడో ఫేజ్ కింద 2028-29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది.

# రష్యా, చైనాలతో భారత్‌కు పోలిక లేదు



**హెల్సింకి:** భారతదేశం.. రష్యా, చైనాల మాదిరి కాదని..అదొక అభివృద్ధి చెందుతున్న సూపర్ పవర్ అని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ పేర్కొన్నారు. రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణను పరిష్కరించడంలో భారతదేశ భౌగోళిక, రాజకీయ పాత్రను, శాంతి చర్చలలో భాగస్వామ్యాన్ని ఆయన వివరించారు. సాంకేతిక, వాణిజ్యంలో సహకారం ద్వారా భారత్- ఫిన్లాండ్ సంబంధాలను బలోపేతం చేయడానికి మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు.
ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ భారతదేశ అభివృద్ధిని కొనియాడుతూ పాశ్చాత్య దేశాలు ఆ దేశంతో మరింత సన్నిహితంగా మెలగాలని కోరారు.
బ్లూమ్‌బెర్గ్ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ భారతదేశం, రష్యా, చైనా మధ్య పెరుగుతున్న సమన్వయంపై తన అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశం అటు యూరోపియన్ యూనియన్‌కు, ఇటు యునైటెడ్ స్టేట్స్‌కు సన్నిహిత మిత్రదేశం. అందుకే రష్యా, చైనా దేశాల జాబితాలో భారత్‌ను చేర్చనన్నారు. భారతదేశం ఒక అభివృద్ధి చెందుతున్న సూపర్ పవర్. అందుకే పశ్చిమ దేశాలు భారతదేశంతో కలిసి పనిచేయడం చాలా ముఖ్యమని అన్నారు. రష్యా- చైనా ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉన్నాయని భావిస్తున్నానని, 1990ల ప్రారంభంలో చైనా-రష్యా ఒకే పరిమాణంలో ఆర్థిక వ్యవస్థలను కలిగి ఉన్నాయన్నారు. అయితే ఇప్పుడు చైనా 10 రెట్లు వృద్ధి సాధించింది. ఇప్పుడు రష్యా నుంచి చమురు,గ్యాస్ కొనుగోలు, సాంకేతిక మార్పిడితో పరస్పర సహకారం అందిస్తోంది. ఇది రష్యా యుద్ధ తంత్రానికి అవకాశం కల్పిస్తుంది. అందుకే ఆ దేశాల మధ్య దగ్గరి సంబంధం ఉన్నదని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ పేర్కొన్నారు.
భారతదేశంతో ఇతర దేశాల భాగస్వామ్యం కోసం ఫిన్లాండ్ పిలుపు నివ్వడం ఇది మొదటిసారి కాదని, అంతకుముందు, హెల్సింకి సెక్యూరిటీ ఫోరం 2025లో కోరామన్నారు. తాను ఇటీవల ప్రధాని మోదీతో ఉక్రెయిన్ పరిస్థితి గురించి మాట్లాడానని, తొలుత కాల్పుల విరమణ అవసరమని, ఆ తర్వాతనే శాంతి చర్చలను ప్రారంభించగలమని మోదీ పేర్కొన్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు హాజరైన షాంఘై సహకార సంస్థ (ఎసీసీఓ)సమ్మిట్‌కు హాజరయ్యారని, ఆ సమయంలో వారి మధ్య స్నేహాన్ని ప్రపంచమంతా చూసిందన్నారు.

# బీహార్‌లో విజయానికి.. కాంగ్రెస్ కసరత్తులు

### 10 పాయింట్ల ప్రణాళిక ప్రకటించిన రాహుల్



**న్యూఢిల్లీ:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి గెలిస్తే, రూ. 25 కోట్లకు పైగా విలువైన ప్రైవేట్, ప్రభుత్వ కాంట్రాక్టులలో అత్యంత వెనుకబడిన తరగతులకు (ఈబీసీ) రిజర్వేషన్లు కల్పిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. పట్నాలో జరిగిన అతి పిఛ్రా న్యాయ సంకల్ప్ సింపోజియంలో రాహుల్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని హామీనిచ్చారు. నేటికీ ఈ దేశంలో అత్యంత వెనుకబడిన తరగతులు, దళితులు, గిరిజనులు, మైనారిటీలవారు ఉన్నారు. వారిలోని అర్హులైనవారికి అన్నింటా భాగస్వామ్యం లభించడం లేదు. దేశం అంతటా ఇలానే ఉంది. తాము కుల గణన నిర్వహించి, ఈ దేశంలో దళితులు, అత్యంత వెనుకబడిన తరగతుల నిజమైన జనాభాను చూపించాలనుకుంటున్నామని రాహుల్ పేర్కొన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై విమర్శలు గుప్పిస్తూ, జేడీయూ ప్రభుత్వం ఈబీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నదని ఆరోపించారు. న్యాయ సంకల్ప్ సింపోజియంలో పది అంశాల తీర్మానాన్ని రాహుల్ ఆవిష్కరించారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చినప్పుడు దీనిని అమలు చేస్తామని తెలిపారు. 'ఎక్స్'లో కాంగ్రెస్ పోస్ట్ లోని వివరాల ప్రకారం **పది అంశాలు..**

1. అత్యంత వెనుకబడిన తరగతులపై దురాగతాల నివారణ చట్టానికి ఆమోదం.
2. పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల్లో ఈబీసీలకు రిజర్వేషన్లను 20శాతం నుండి 30శాతానికి పెంచడం.
3. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేయడానికి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌ను సవరించడం.
4. నియామకాలలో సముచితమైనది కాదు (ఎన్ఎఫ్ఎస్) నిబంధన చెల్లదని ప్రకటించడం.
5. ఈబీసీ జాబితా రూపకల్పనలో సమతుల్యానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం.
6. భూమిలేని కుటుంబాలకు భూమిని కేటాయించడం.
7. పట్టణ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ఈబీసీల గుర్తింపునకు ప్రత్యేక చర్యలు.
8. విద్యా హక్కు చట్టం (2010) కింద ప్రైవేట్ పాఠశాలల్లో రిజర్వ్ చేసిన సీట్లలో సగం ఈబీసీ, ఓబీసీ, దళిత, గిరిజన వర్గాల పిల్లలకు కేటాయింపు. 9 .రూ.25 కోట్ల వరకు ప్రభుత్వ కాంట్రాక్టులలో ఈబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించడం.10. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(5) కింద అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలలో రిజర్వేషన్లను వర్తింపజేయడం.

బీహార్ ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం ప్రముఖ పార్టీల మధ్య సీట్ల పంపకాల చర్చలు కొనసాగుతున్నాయి.

# సింగిల్ మార్కెట్లపై ఆధారపడటం తగ్గిద్దాం

### ఐరాస సాధారణ సభ 80వ సెషన్‌లో కేంద్ర మంత్రి జైశంకర్

న్యూఢిల్లీః ప్ర పంచ దేశాలపై సుంకాలతో అమెరికా విరుచుకుపడుతుండటం, మార్కెట్లు అనిశ్చితులకు గురవుతున్న వేళ భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సరఫరా గొలుసును సుస్థిరపరచుకోవడం ద్వారా సింగిల్ మార్కెట్, ఒకే సరఫరాదారుపై ఆధారపడటం తగ్గించుకోవాలని గ్లోబల్ సౌత్ దేశాలకు విజ్ఞప్తి చేశారు. ఐరాస సాధారణ సభ 80వ సెషన్‌లో భాగంగా భావసారూప్యత కలిగిన దక్షిణాది దేశాల ఉన్నత స్థాయి సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు."పెరుగుతున్న అనిశ్చితులు, ప్రపంచ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్న సమయంలో మనం సమావేశం అయ్యాం. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. మహమ్మారి నుంచి తేరుకోక ముందే ఉక్రెయిన్, గాజా యుద్ధాలు మొదలు ప్రతికూల వాతావరణ సంఘటనలు, అస్థిర వాణిజ్యం.. పెట్టుబడుల ప్రవాహం, వడ్డీ రేట్లలో అనిశ్చితితోపాటు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల అజెండాలో గణనీయ క్షీణత కనిపించడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నాం" అని జైశంకర్ పేర్కొన్నారు.



"నీవు చదువుకున్నంతవరకే కాదు, నీవు అవలంబించే విలువలే నిన్ను గొప్పవాడిని చేస్తాయి." - కోనేరు హంపి



"బుద్ధి వృద్ధి కంటే మనస్సు శాంతి మిన్న." - రామణ మహర్షి



"కష్టాలు పర్వాలేదు. అవే మనల్ని కంచెపొంగే ఉక్కులా తీర్చిదిద్దతాయి." - ఎల్జిబెత్ హెలెన్

# సమాజ చైతన్యంలో కవులు, కళాకారుల పాత్ర కీలకం

## కవి సమ్మేళనంలో మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్ : సమాజ చైతన్యంలో కవులు, కళాకారుల పాత్ర కీలకమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా బుధవారం రవీంద్రభారతీలో ఏర్పాటుచేసిన కవి సమ్మేళనం కార్యక్రమాన్నిజ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... స్వాతంత్రోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులు, సాహితీవేత్తలు పాత్ర అమోఘమని, ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఎంతగానో కృషి చేశారని అన్నారు. మన తెలుగు సాహిత్యానికి ఏనలేని చరిత్ర ఉందని, నన్నయ, తిక్కన, ఎర్రప్రగడ నుంచి కృష్ణ శాస్త్రి, శ్రీశ్రీ తర్వాత ధాశరది, కాళోజీ లాంటి వారి రచనలు ప్రజలను చైతన్యం, జాగృత పరిచాయని చెప్పారు. ప్రాచీన కాలం నుంచి ఆధునిక కాలం వరకు కవులు, పండితులు, రచయితల ద్వారా సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా వారిలో ఉన్న సృజనాత్మకతను బయటకు తెచ్చి సమాజంలో మార్పుకోసం కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు. సామాజిక రుగ్మతలు, యువతలో పెడధోరణులు నేటి సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను రేపటి పౌరులుగా గురువులు తీర్చిదిద్దినట్లు, సమాజాన్ని తట్టిలేపే శక్తి కవులు, కళాకారులు, సాహితీవేత్తలకే ఉందని చెప్పారు. తెలంగాణ సమాజంలో ఒక సామాజిక చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత కవులు, రచయితలు, సాహితీవేత్తలు, మేధావులు, కళాకారులపై ఉందన్నారు. సమాజాన్ని అవలోకనం చేసుకుంటూ అందరి మన్ననలు పొందుతూ కవులు చైతన్యస్ఫూర్తితో తమ రచనలు కొనసాగిస్తూ.. సమాజ చైతన్య ఉన్నతికి కృషి చేయాలని కోరారు. రచయితలు, సాహితీవేత్తలు, కవులు, కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, మీరిచ్చే సలహాలు సూచనలను స్వీకరిస్తామని మంత్రి తెలిపారు. ప్రజల వద్దకు సాహిత్యాన్ని తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన, పుస్తకాలను గ్రామగ్రామాన చేరవేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, నెల్లుట్ల రమాదేవి, ఇతర కవులు, సాంస్కృతిక శాఖ సలహామండలి సభ్యులు సదస్సులో పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

### కాంగ్రెస్, బీఎస్పీ నుంచి పలువురు

# తెలంగాణ జాగృతిలో చేరిక

● సామాజిక తెలంగాణ కోసం రావటం చాలా సంతోషం ● ఇలాంటి శక్తులు మనకు ఒక్కో జిల్లాలో చేరుతున్నారు

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో పలువురు తెలంగాణ జాగృతి లో చేరారు. బంజారాహిల్స్ జాగృతి కార్యాలయం లో బుధవారం నాడు చేరిన వారిలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు పాండురంగా రెడ్డి, బీఎస్ పీ మల్కాజిగిరి ఇన్ చార్జి అందుగుల సత్యనారాయణ సహా పలువురు ఉద్యమకారులు ఉన్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ మనందరం ఆనాడు ఉద్యమంలో పనిచేశాం. రాష్ట్రాన్ని సాధించిన విన్నింగ్ టీమ్ గా నిలిచాం ఇప్పుడు మన ముందున్న లక్ష్యం ఒక్కటే. . సామాజిక తెలంగాణను సాధించుకోవాలి. తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు బాగుండాలి యువతరం, ఆడబిడ్డలు అందరూ బాగుండాలి. ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని ఆలోచన చేస్తున్నాం. పెట్టుకున్న కొత్త లక్ష్యం కోసం పాత ఉద్యమకారుల పునరేకికరణ జరుగుతోంది. పాత శక్తులందరం కలిసిన సందర్భంగా మన పవర్ ఏంటన్నది తెలంగాణ సమాజం గమనిస్తది. ఇలాంటి పునరేకికరణ ద్వారా సమాజానికి మంచి జరుగుతుంది. పాండురంగారెడ్డి అన్న డెడికేషన్ గురించి తెలంగాణ మొత్తం తెలుసు. ఆయన మీద ఎన్నో కేసులున్నాయి. ఆయన ఉద్యమంలో కీలకంగా ఉన్నారు. తమ్ముడు యాదయ్య చనిపోతే పాండురంగారెడ్డి గారు చాలా ఎమోషనల్ అయ్యారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన వ్యక్తి. అలాంటి తను సామాజిక తెలంగాణ కోసం రావటం చాలా సంతోషం. ఇలాంటి శక్తులు మనకు ఒక్కో జిల్లాలో యాడ్ అవుతూ ఉన్నారు. వారందరినీ ఓపెన్ హార్ట్ తో వెల్ కమ్ చేస్తున్నాం. ఉద్యమకారులు కూడా ఉద్యమకారుల ఫోరమ్ పేరుతో పనిచేసేందుకు ముందుకు వస్తున్నారు. కళాకారులు కూడా తమ పోరాటానికి మద్దతివ్వాలని కోరుతున్నారు. ముఖ్యంగా పేదల పక్షాన నిలవటమే జాగృతి ప్రధాన లక్ష్యం. కుత్బుల్లాపూర్ లో హైడ్రా పేదల ఇళ్లు కూల్చితే మొదట వారికి మద్దతుగా నిలిచింది జాగృతియే. పేదల పక్షాన పనిచేసే శక్తిగా తెలంగాణ జాగృతి ఎదుగుతుంది. జాగృతి లో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తాం అని కల్వకుంట్ల కవిత అన్నారు. వర్గల్ లో జ్ఞాన సరస్వతి దేవి దర్శనం కాగా సిద్దిపేట జిల్లా వర్గల్ లోని జ్ఞాన సరస్వతి దేవాలయంలో అమ్మవారిని కల్వకుంట్ల కవిత దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల ?కవితకు జాగృతి కార్యకర్తలు, అభిమానులు, ఆలయ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ వర్గల్ సరస్వతి అమ్మవారి ఆలయానికి నవరాత్రి ఉత్సవాల సమయంలో రావడం నా అదృష్టం. అమ్మవారు ఇక్కడ కొలువై ఉండటం మన అదృష్టం. ?అమ్మవారి దయతో అందరూ సంతోషంగా ఆనందంగా ఉండాలి.- ?అమ్మవారి దయతో రాష్ట్రంలోని అమ్మాయిలందరి చదువుల్లో రాణించాలని కోరుకుంటున్నాను.

### ఐటీడీఏ నూతన భవనాల

### నిర్మాణం కోసం రూ. 15 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ

**పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క హర్షం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఐటీడీఏ ఏటూరు నాగారం, ఐటీడీఏ ఉట్నూరు ల నూతన భవనాల నిర్మాణం కోసం రూ. 15 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ కావటం పట్ల పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేసారు అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్నప్పుడు ఐటిడిఏ ఉట్నూరు భవనం, తన సొంత నియోజకవర్గంలోని ఏటూరు నాగారం ఐటిడిఏ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని గుర్తించి అప్పటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ల దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సీతక్క శిథిలావస్థలో ఉన్న ఆ రెండు భవనాల స్థానంలో అధునాతన సదుపాయాలతో భవనాలు నిర్మించాలని, అనుగుణంగా నిధులు మంజూరు చేయాలని సీఎం డిప్యూటీ సీఎం ను విజ్ఞప్తి చేసిన మంత్రి సీతక్క తాజాగా ఐటిడిఏ ఉట్నూరు నూతన భవన నిర్మాణం కోసం 15 కోట్లు, ఐటిడిఏ ఏటూరు నాగారం నూతన నిర్మాణం కోసం రూ.15 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు, నిధుల మంజూరుకు సహకరించిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క.

### అభివృద్ధి నిరోధక బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలి

**టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ డిమాండ్**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రీజినల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులు స్థానిక ఎన్నికలు బహిష్కరించాలని అభివృద్ధి నిరోధకుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునివ్వడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. స్వార్థ రాజకీయాల కోసం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేటీఆర్ మాటలను తెలంగాణ సమాజం ఖండించాల్సిన అవసరం ఉన్నదన్నారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందన్న విషయం అనేక పదవులు పొందిన కేటీఆర్ కు తెలియదా? అని బండి ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణమైతే తెలంగాణ దశ, దిశ మారిపోయి, రాష్ట్రం అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. ఈనాడు మనందరం అనుభవిస్తున్న సౌకర్యాలు రోడ్లు, విద్యుత్తు, నీటి ప్రాజెక్టులు, మెట్రో నిర్మాణాలన్నీ... ఆనాడు ఎందరో ప్రజలు భూములిస్తేనే కదా? వాటి నిర్మాణాలు జరిగాయి అని గుర్తు చేశారు. ఈ వాస్తవాలను ప్రజలకు వివరించి రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి భూములివ్వాలని కోరాల్సిన కేటీఆర్... స్థానిక ఎన్నికలను బహిష్కరించాలని కోరడమంటే రాజ్యాంగ విరుద్ధమేనని బండి సుధాకర్ గౌడ్ అన్నారు. హైడ్రా కూల్చివేతల వల్లగానీ, మూసీ నది ప్రక్షాళన, పునరుద్ధరణ వల్లగానీ నిర్వాసితులైన పేదలకు పక్కా ఇళ్లు కట్టి ఇవ్వడానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ సర్కారు సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు ప్రతిపక్షాల ఊబిలో చిక్కుకోవద్దన్నారు. రాష్ట్ర ఖజానా అంతా రాబందుల్లా దోచుకొని, సకల సంపదలూ కొల్లగొట్టిన బీఆర్ఎస్ నేతలకు నాయకుడైన కేటీఆర్ అధికారం కోల్పోయిన అక్కసుతో అబద్ధాలు వల్లెవేస్తూ గడుపుతున్నాడన్నారు. పదేళ్లు మీరే అభివృద్ధి చేశామంటున్నారు కదా... మరి, ఇండ్లు లేని లక్షల మంది పేదలు ఇంకా ఎందుకున్నారని బండి సుధాకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటుకే సార్థకత లేకుండా చేసిన కేటీఆర్ ఇంకా కలల లోకంలోనే విహరించకుండా, కిందకు దిగి వాస్తవాల్లో జీవించాలని సుధాకర్ గౌడ్ సూచించారు. అవకాశం ఉందన్నారు. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని.

### కేటీఆర్, హరీష్ మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు

**టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు,కేటిఆర్ శ్రీరంగ నీతులు చెప్తున్నారని, వారి వాళ్ళ మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి ఆరోపించారు. బధవారం గాంధీ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని 50 ఏండ్లు వెనక్కి తీసుకపోయారు. కులగణన, బిసి బిల్లును అసెంబ్లీ లోపెట్టిన గొప్ప నాయకుడు రేవంత్ రెడ్డి. మళ్ళీ అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నాయకులు పగటి కలలు కంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్కు గుండు సున్నా ఖాయం. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటలను ప్రజలతో పాటు,మీడియా గమనించాలి. ఇప్పటికైన నిర్మాణాత్మక ప్రతి పక్షంగా ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను స్వాగతించండి.ప్రభుత్వం తీసుకవస్తున్న విప్లవాత్మక మార్పులకు ప్రజలు తోడుగా ఉండాలని మల్లు రవి పేర్కొన్నారు.

### రూ. 29.21 కోట్ల వ్యయంతో

# హఫీజ్‌పేట రైల్వే స్టేషన్ పునరుద్ధరణ

**శరవేగంతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు ఇప్పటికే ముగింపు దశకు...**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దార్శనికతతో, భారతీయ రైల్వేలు రైల్వే స్టేషన్లను భారీ స్థాయిలో పునారభివృద్ధి చేయడం ద్వారా ఒక పెద్ద పరివర్తనను చేపడుతున్నాయి. "అమృత్ భారత్ స్టేషన్ పథకం" (ఏ.బి.ఎస్.ఎస్.)కింద, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్లను రూ. 2,750 కోట్ల అంచనా వ్యయంతో పునరాభివృద్ధి చేస్తున్నారు. ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి ఇవి ఉపయోగపడతాయి. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆగస్టు, 2023 మరియు ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేసినప్పుడు ఈ మిషన్కు గొప్ప విశిష్టత లభించింది. ఈ జాబితాలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ మరియు లింగంపల్లి రైల్వే స్టేషన్ల ప్రధాన పునారభివృద్ధి కూడా ఉంది, వీటి కోసం ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున పనులు చేపట్టబడ్డాయి. రైలు ప్రయాణ నాణ్యతను తదుపరి స్థాయికి తీసుకువెళ్లడానికి భారతీయ రైల్వేలు "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్) అనే చొరవను చేపట్టింది. ఇది రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణముగా వివిధ కీలక అంశాల అభివృద్ది పై ఆధారపడింది.



హఫీజ్పేట అమృత్ రైల్వే స్టేషన్స్

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణ వ్యాప్తంగా పునరాభివృద్ధి చేయబడుతున్న 40 రైల్వే స్టేషన్లలో హఫీజ్పేట రైల్వే స్టేషన్ ఒకటి హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగర ప్రాంతంలోని ముఖ్యమైన సబర్బన్ రైల్వే స్టేషన్లలో ఒకటిగానున్న ఈ స్టేషన్ సబర్బన్ గ్రేడ్ -3 (ఎస్.జి-3) గా వర్గీకరించబడింది. ప్రస్తుతం, ఈ స్టేషన్ ప్రధానంగా సబర్బన్ ప్రయాణీకులు మరియు స్వల్ప దూర రైళ్ల ప్రయాణీకుల అవసరాలను తీరుస్తోంది. స్టేషన్కు సగటున రోజుకు 9,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ స్టేషన్లో దాదాపు 60 ఎం.ఎం.టి.ఎస్ రైళ్లు మరియు 8 ఎక్స్ప్రెస్ రైళు ఆగుతాయి. హైదరాబాద్ నగరంలోని పశ్చిమ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి మరియు హఫీజ్పేట స్టేషన్ పశ్చిమాన మరియు ఐటీ కంపెనీలకు దగ్గరగా ఉండటంతో, ఈ స్టేషన్ రోజురోజుకూ దాని ప్రాముఖ్యతను పెంచుకుంటోంది. హఫీజ్పేట స్టేషన్ పునరాభివృద్ధికి అంచనా వ్యయం రూ.29.21 కోట్లు.

**అమృత్ భారత్ స్టేషన్స్ పథకం కింద ప్రణాళిక చేయబడ్డిన సౌకర్యాలు :**

1 ప్రస్తుత స్టేషన్ భవనానికి మెరుగుదలలు
2 స్టేషన్ ఆవరణ ప్రాంత అభివృద్ధి
3 2 లిఫ్టులు మరియు 2 ఎస్కలేటర్ల తో పాటు 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం
4 ప్లాట్ఫామ్ పై కప్పు అదనంగా ఏర్పాటు
5 ప్లాట్ఫామ్ ఉపరితలాన్ని మెరుగుపరచడం
6 వెయిటింగ్ హాల్ పునరుద్ధరణ
7 టాయిలెట్ బ్లాక్స్

పునరాభివృద్ధి పనుల ప్రస్తుత స్థితి

ప్లాట్ఫామ్ పై కప్పు, సర్క్యులేటింగ్ ఏరియా మరియు స్టేషన్ భవనం యొక్క నిర్మాణ పనులు పూర్తయ్యాయి. చివరి దశలో వెయిటింగ్ హాల్ పునరుద్ధరణతో పాటు స్టేషన్ భవనానికి మెరుగుదలలు. ప్లాట్ఫామ్ ఉపరితలం మెరుగుదల, లిఫ్ట్ మరియు ఎస్కలేటర్లతో పాటు 12 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వేగంగా అభివృద్ధి చెందుతోంది. సూచిక బోర్డులు, టాయిలెట్ బ్లాక్లు, ముఖభాగం లైటింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి. పనులు వేగంగా జరుగుతున్నాయి మరియు ఒకటి లేదా రెండు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది.

## 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**అభయహస్తం డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కార్మికులకు ముఖ్యంగా 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అభయహస్తం డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారం కోసం అడ్డమైన హామీలు ఇచ్చి అమలుచేయకపోవడాన్ని కాంగ్రెస్ అలవాటుగా మార్చుకుందన్నారు. తెలంగాణ భవన్ లో కేటీఆర్ ను కలిసి తమ సమస్యలు చెప్పుకున్న తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ఫారమ్ వర్కర్స్ యూనియన్ బృందం సభ్యులు అభయహస్తం డిక్లరేషన్లో గిగ్, ప్లాట్ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ను విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక ఈ సంగతే పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇవాళ తెలంగాణ భవన్ లో కేటీఆర్ ను తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ఫారమ్ వర్కర్స్ యూనియన్ బృందం సభ్యులు కలిశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చింది కాని అందులో ఏ ఒక్క దాన్ని అమలుచేయడం లేదన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, గిగ్ వర్కర్స్ కు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గిగ్ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని లదీస్తామన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టుగా గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపును వెంటనే అమలుచేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్కర్లైన అహ్మద్ బిన్ అబ్దుల్ ఖుదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేష్ లకు ప్రభుత్వం ప్రకటించిన ?5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదన్నారు. వీరి కుటుంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటుంబాలకు తక్షణమే ?5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలన్నారు కేటీఆర్. ఇంతేకాదు గిగ్, ప్లాట్ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందన్న కేటీఆర్, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు

● దసరా ఇన్సెంటివ్ ఇవ్వాలి

● పవర్ ఎంప్లాయిస్ జేఏసీ నేత వజీర్ విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యుత్ శాఖ పరంగా టీజీ జెన్కోలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులు కార్మిక ఇతర ఉద్యోగ సిబ్బంది కి దసరా పండుగ సందర్భంగా 15 రోజుల జనరేటింగ్ ఇన్సెంటివ్ ఇవ్వాలని విద్యుత్ శాఖ సీఎండీ డీ. క్రిష్ణ భాస్కర్, దక్షిణ తెలంగాణ విద్యుత్ సీఎండీ ఎండీ ముషారఫ్ ఫరూఖీలకు విన్నవిస్తున్నామని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ 1535 యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు ఎంఏ వజీర్, సెంట్రల్ కమిటీ సెక్రటరీ డీ. రాధాక్రిష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్నిసిఎండి ఉన్నతాధికారులకు ఈ మెయిల్ ద్వారా కూడా పంపామని తెలిపారు. టీజీ జెన్కో లోని విద్యుత్ ఉత్పాదక కేంద్రాలలో, జల విద్యుత్ కేంద్రాలతోపని చేస్తున్న ఆర్టిజన్ కార్మికుల పట్ల యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సింగరేణి యాజమాన్యం గుడ్న్యూస్ చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూ... దసరా పండగ సందర్భంగా.. ఉద్యోగులకు అడ్వాన్సు చెల్లించాలని నిర్ణయించుకుందని, రెగ్యులర్ సిబ్బందికి రూ.25 వేలు.. తాత్కాలిక ఉద్యోగులకు రూ.12,500 ముందస్తు చెల్లింపులు ఇస్తున్నారని, అది కూడా పండగకు వారం రోజుల ముందే ఈ అడ్వాన్సును అందించడం తెలిసిందేనన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా ఆర్టిజన్ ఉద్యోగులు కార్మిక ఇతర ఉద్యోగ సిబ్బంది కి దసరా పండుగ సందర్భంగా 15 రోజుల జనరేటింగ్ ఇన్సెంటివ్ ఇవ్వాలని కోరుతున్నామన్నారు.


**తెలంగాణ ప్రభుత్వము**
రెవిన్యు (భూసేకరణ) శాఖ
(చట్టం 30/2013 లోని 19 (1) లోని సబ్ రూల్-(1) రూల్ 25 ప్రకారం)
కలెక్టర్/సంయుక్త కలెక్టర్,/ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ)/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ)
ఫారం-7
**రూఢీ ప్రకటన**

గెజిట్ నెం. / 8/ 2025 తేది: 20-09-2025
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి
ఫైల్ నెం. జి4/2395/2025 తేది: 18-09-2025
ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) యాదాద్రి భువనగిరి
ఫైల్ నెం. ఎ/43/2025 తేది: 16-09-2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ (యం) మండలం బిజిలపురం గ్రామములో విస్తీర్ణం ఎ.7.27 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగాదిగువ చూపిన భూమి అవసరమైయున్న దని నిర్ణయించినారు.

కావున యాదాద్రి భువనగిరి జిల్లాలో మోత్కూర్ (యం) మండలం బిజిలపురం గ్రామములో విస్తీర్ణం ఎ.7.27 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైనందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం (డిక్లరేషన్) జారీచేయనైనది.

**షెడ్యూలు**

జిల్లా: యాదాద్రి భువనగిరి మండలం :మోత్కూర్ (యం)
గ్రామం : బిజిలపురం

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి/భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి/భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | చెట్లు/ కట్టడములు |
|---|---|---|---|---|
| 26 ఖుష్కి/పటా ఎ.0.15 గుం॥ | వెన్నపూసల యాదమ్మ భర్త కొమురయ్య | వెన్నపూసల యాదమ్మ భర్త కొమురయ్య | 0.03.5 | - |
| | వెన్నపూసల లింగయ్య తండ్రి సత్తయ్య | వెన్నపూసల లింగయ్య తండ్రి సత్తయ్య | 0.03.5 | - |
| | తులసి బిక్షపతి తండ్రి పిచ్చయ్య | తులసి బిక్షపతి తండ్రి పిచ్చయ్య | 0.07 | - |
| | గూదే మల్లయ్య తండ్రి రామయ్య | గూదే మల్లయ్య తండ్రి రామయ్య | 0.01 | - |
| 29 ఖుష్కి/పట్టా ఎ.0.03 గుం॥ | నర్గే లత భర్త వెంకన్న | నర్గే లత భర్త వెంకన్న | 0.03 | సమాధి |
| 39 ఖుష్కి/పట్టా ఎ.0.16 గుం॥ | చేతరాసి యాదగిరి తండ్రి కనకయ్య | చేతరాసి యాదగిరి తండ్రి కనకయ్య | 0.16 | - |
| 37 ఖుష్కి/పటా ఎ.0.10 గుం॥ | నర్గే భూమయ్య తండ్రి గంగయ్య | నర్గే భూమయ్య తండ్రి గంగయ్య | 0.10 | - |
| 40 ఖుష్కి/పటా ఎ.0.16 గుం॥ | వెన్నపూసల లింగమల్లు తండ్రి చిన్న ఇస్తారి | వెన్నపూసల లింగమల్లు తండ్రి చిన్న ఇస్తారి | 0.12 | - |
| | గౌర శివకుమార్ తండ్రి నర్సయ్య | గౌర శివకుమార్ తండ్రి నర్సయ్య | 0.02 | సమాధి |
| | దయ్యాల బీరయ్య తండ్రి శివలింగయ్య | దయ్యాల బీరయ్య తండ్రి శివలింగయ్య | 0.02 | - |
| 41 ఖుష్కి/పటా ఎ.0.15 గుం॥ | దయ్యాల మల్లయ్య తండ్రి శివలింగయ్య | దయ్యాల మల్లయ్య తండ్రి శివలింగయ్య | 0.15 | - |
| 65 ఖుష్కి/పటా ఎ.0.31 గుం॥ | దయ్యాల లక్ష్మమ్మ భర్త నర్సయ్య | దయ్యాల లక్ష్మమ్మ భర్త నర్సయ్య | 0.10 | - |
| | హమీదా భర్త మొహమ్మద్ గౌస్ | హమీదా భర్త మొహమ్మద్ గౌస్ | 0.11 | - |
| | మహమద్ నూర్ తండ్రి గులాం నబీ | మహమద్ నూర్ తండ్రి గులాం నబీ | 0.10 | - |
| 64 ఖుష్కి/పటా ఎ.0.10 గుం॥ | గౌర శివకుమార్ తండ్రి నర్సయ్య | గౌర శివకుమార్ తండ్రి నర్సయ్య | 0.03 | - |
| | దయ్యాల సామయ్య తండ్రి పిచ్చయ్య | దయ్యాల సామయ్య తండ్రి పిచ్చయ్య | 0.01 | - |
| | దయ్యాల లక్ష్మమ్మ తండ్రి నర్సయ్య | దయ్యాల లక్ష్మమ్మ తండ్రి నర్సయ్య | 0.02 | - |
| | దయ్యాల మల్లయ్య తండ్రి శివలింగయ్య | దయ్యాల మల్లయ్య తండ్రి శివలింగయ్య | 0.01 | - |
| | దయ్యాల బీరయ్య తండ్రి శివలింగయ్య | దయ్యాల బీరయ్య తండ్రి శివలింగయ్య | 0.01 | - |
| | మిగులు వంపులు వర్రెలు (బాటలు) | మిగులు వంపులు వర్రెలు (బాటలు) | 0.02 | - |
| 63 ఖుష్కి/పటా ఎ.0.18 గుం॥ | దయ్యాల నర్సయ్య తండ్రి మల్లయ్య | దయ్యాల నర్సయ్య తండ్రి మల్లయ్య | 0.05 | - |
| | దయ్యాల మల్లయ్య తండ్రి శివలింగయ్య | దయ్యాల మల్లయ్య తండ్రి శివలింగయ్య | 0.10 | వేప(02), సాండ్రా (02) మోదుగ (02) |
| | దయ్యాల శివ కుమార్ తండ్రి మల్లయ్య | దయ్యాల శివ కుమార్ తండ్రి మల్లయ్య | 0.03 | |
| 62 ఖుష్కి/పటా ఎ.0.06 గుం॥ | యం.డి. గౌసియా బేగం భర్త మహ్మద్ | యం.డి. గౌసియా బేగం భర్త మహ్మద్ | 0.01.5 | |
| | యం.డి జహంగీర్ తండ్రి ఖాదర్ | యం.డి జహంగీర్ తండ్రి ఖాదర్ | 0.01.5 | - |
| | మహమ్మద్ టహూరా ఫిర్దౌస్ తండ్రి మహమ్మద్ అక్బర్ | మహమ్మద్ టహూరా ఫిర్దౌస్ తండ్రి మహమ్మద్ అక్బర్ | 0.01 | - |
| | మహమ్మద్ అస్జీద్ తండ్రి మహమ్మద్ అక్బర్ | మహమ్మద్ అస్జీద్ తండ్రి మహమ్మద్ అక్బర్ | 0.01 | - |
| | యం.డి. అన్వర్ తండ్రి ఖాదర్ | యం.డి. అన్వర్ తండ్రి ఖాదర్ | 0.01 | - |
| 61 ఖుష్కి/పటా ఎ.1.20 గుం॥ | దయ్యాల లక్ష్మమ్మ భర్త నర్సయ్య | దయ్యాల లక్ష్మమ్మ భర్త నర్సయ్య | 0.10 | - |
| | చింతల శ్రీనివాసరెడ్డి తండ్రి నర్సీ రెడ్డి | చింతల శ్రీనివాసరెడ్డి తండ్రి నర్సీ రెడ్డి | 0.21 | - |
| | చింతల నారాయణ రెడ్డి తండ్రి నర్సిరెడ్డి | చింతల నారాయణ రెడ్డి తండ్రి నర్సిరెడ్డి | 0.29 | - |
| 60 ఖుష్కి/పటా ఎ.0.32 గుం॥ | సారగండ్ల నర్సయ్య తండ్రి రాములు | సారగండ్ల నర్సయ్య తండ్రి రాములు | 0.06.5 | - |
| | సారగండ్ల రాములు తండ్రి నర్సయ్య | సారగండ్ల రాములు తండ్రి నర్సయ్య | 0.25.5 | - |
| 59 ఖుష్కి/పటా ఎ.1.09 గుం॥ | సారగండ్ల కిష్టయ్య తండ్రి నర్సయ్య | సారగండ్ల కిష్టయ్య తండ్రి నర్సయ్య | 0.23 | - |
| | సారగండ్ల లక్ష్మి భర్త మల్లయ్య | సారగండ్ల లక్ష్మి భర్త మల్లయ్య | 0.08 | - |
| | సారగండ్ల తాతయ్య తండ్రి ముత్తయ్య | సారగండ్ల తాతయ్య తండ్రి ముత్తయ్య | 0.05 | - |
| | సారగండ్ల వెంకన్న తండ్రి ముత్తయ్య | సారగండ్ల వెంకన్న తండ్రి ముత్తయ్య | 0.05 | - |
| | సారగండ్ల లక్ష్మి భర్త మల్లయ్య | సారగండ్ల లక్ష్మి భర్త మల్లయ్య | 0.08 | - |
| 58, ఖుష్కి/పట్టా ఎ.0.06 గుం॥ | సారగండ్ల చంద్రయ్య తండ్రి ఆంజనేయులు | సారగండ్ల చంద్రయ్య తండ్రి కిష్టయ్య | 0.06 | - |
| బాటా ఎ.0.07 గుం॥ | బాటా | ప్రభుత్వ బాటా | 0.07 | - |
| 109 ఖుష్కి/పట్టా ఎ.0.13 గుం॥ | రచ్చ వెంకట్ రెడ్డి తండ్రి రామరెడ్డి | రచ్చ వెంకట్ రెడ్డి తండ్రి రామరెడ్డి | 0.06.5 | - |
| | రచ్చ కృష్ణారెడ్డి తండ్రి రామరెడ్డి | రచ్చ కృష్ణారెడ్డి తండ్రి రామరెడ్డి | 0.06.5 | - |
| | | మొత్తము : | 7-27 | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్ల రేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునారావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.

భూసేకరణలో తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళనందు చూసుకొనవచ్చును.

సం/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్.అండ్ ఆర్, విభాగము - 2, ఇరిగేషన్ ప్రాజెక్ట్సు, యాదాద్రి భువనగిరి జిల్లా

సం/ అదనపు కలెక్టర్ యాదాద్రి భువనగిరి

సం/ జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR.Ro.No.641/LA-PP/ADVT/PUB/2025-26

# విశ్వాన్ని సృష్టించిన దేవత

# కూష్మాండ దుర్గ



**నవదుర్గల్లో నాలుగో అవతారం.**

**నవరాత్రుల్లో నాలుగో రోజైన ఆశ్వీయుజ శుద్ధ చవితి నాడు ఈ అమ్మవారిని పూజిస్తారు.**

**"కు" అంటే చిన్న, "ఊష్మ" అంటే శక్తి, "అండా" అంటే విశ్వం.**

**తన శక్తితో ఈ విశ్వాన్ని సృష్టించింది అని అర్థం .**

**ఈ అమ్మవారిని పూజిస్తే ఆరోగ్యం, ఐశ్వర్యం, శక్తీ లభిస్తాయి.**

:కూష్మాండా దుర్గా ధ్యానశ్లోకం:
"సురాసంపూర్ణ కలశం రుధిరప్లుత మేవ చ దధాన హస్త
పద్మాభ్యాం కూష్మాండా శుభమస్తు మే"

:పాలక గ్రహం: కుష్మండ దేవి సూర్యుడికి దిశ మరియు శక్తిని **అందిస్తుంది. అందువల్ల సూర్యభగవానుని కుష్మండ దేవత నిర్వహిస్తుంది**

**కుష్మండ దేవత ఇష్టమైన పువ్వు: ఎరుపు రంగు పువ్వులు**

**కుష్మండ దేవత మంత్రం: దేవ్యై కూష్మాండ్యైనమహః**

**:కూష్మాండా దుర్గా రూపం వర్ణన:** కుష్మాండా దుర్గా దేవి 8 చేతులతో ఉంటుంది. ఆ చేతులలో చక్రం, ఖడ్గం, గద, పాశం, ధనువు, బాణాలు, ఒక తేనె భాండం, ఒక రక్త భాండం ఉంటాయి. ఈ అమ్మవారి వాహనం పులి/సింహం. విశ్వ సృష్టికర్తగా గౌరవించబడే కూష్మాండ దుర్గ అనహత చక్రంతో ముడిపడి ఉంది. ఈ చక్రం ప్రేమ, కరుణ మరియు సమతుల్యతకు కేంద్రం. కూష్మాండ శక్తి ప్రేమ, సామరస్యం మరియు అన్ని జీవులతో పరస్పర సంబంధం యొక్క భావాన్ని పెంపొందిస్తుంది, భావోద్వేగ స్పష్టత మరియు ఆధ్యాత్మిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది.

**విశ్వ ఆవిర్భావం:** ఈ విశ్వం లేనప్పుడు, అంతా చీకటే అలుముకున్నప్పుడు ఈ విశ్వాన్ని సృష్టించి, తన చిరునవ్వుతో వెలుగును ప్రసాదించింది అమ్మవారు. సూర్యునికి వెలుగును ఇచ్చింది కుష్మాండా దుర్గా దేవి అని పురాణోక్తి. సూర్యుని మధ్యభాగంలో ఈ అమ్మవారు నివసిస్తుందని చెప్తుంది దేవీ పురాణం.



**త్రిమూర్తులు, త్రిమాతల సృష్టి :**

**మహాకాళీ :** కుష్మాండా దుర్గాదేవి ఎడమ కంటి కాంతి నుంచి నల్లటి రూపంతో ఒక అమ్మవారు జనించింది. ఈమె చాలా ఉగ్ర స్వరూపమైనది. ఈ అమ్మవారికి పది తలలు, పది చేతులు, పది కాళ్ళు, 30 కళ్ళు, 30 చేతి వేళ్ళు, 30 కాలి వేళ్ళు ఉన్నాయి. చిందరవందరగా ఉండే జుట్టుతో, నాలుకలు బయట పెట్టి ఉంటుంది. ఆమె తెల్లటి పళ్ళు, తన 10 నాలుకలను కొరుకుతున్నట్టుగా ఉంటాయి. మండుతున్న చితిపై కూర్చుని ఉంటుంది ఈ అమ్మవారు. ఆయుధం, త్రిశూలం, చక్రం, బాణం, డాలు, తెంచిన రాక్షసుని తల, పుర్రె, నత్త గుల్ల, ధనువు, కర్ర ధరించి ఉంటుంది కాళీ. కూష్మాండా దేవి ఈమెకు మహాకాళీ అని పేరు పెట్టింది.

**మహాలక్ష్మి:** కుష్మాండా దుర్గాదేవి మూడో కంటి నుంచి ఒక ఉగ్రమైన స్త్రీ ఉద్భవించింది. బంగారు వర్ణంలో ఉన్న ఈ అమ్మవారు 18 చేతులతో ఉంది. ఈమె కాషాయ రంగు వస్త్రాలు, కవచం, కిరీటం ధరించింది. ఆ చేతుల్లో గొడ్డలి, త్రిశూలం, చక్రం, గద, పిడుగు, బాణం, ఖడ్గం, కమలం, జపమాల, నత్తగుల్ల, ఘంట, ఉచ్చు, బల్లెం, కొరడా, ధనువు, డాలు, మధుకలశం, నీటిపాత్రలు పట్టుకుని ఉంది. కమలంపై కూర్చున్న ఈ అమ్మవారు మధువును తాగి, గట్టిగా గర్జించిందిట. అలా ఉన్న ఆ అమ్మవారికి కూష్మాండా దేవి మహాలక్ష్మి అని నామకరణం చేసింది.

**మహాసరస్వతి:** కుష్మాండాదేవి కుడి కంటి కాంతి నుంచి శాంతమూర్తి అయి, తెల్లని శరీర ఛాయ కలిగిన ఒక స్త్రీ జనించింది. తెల్లటి బట్టలు కట్టుకుని, తలపై చంద్రవంకతో ఉన్న ఆమెకు 8 చేతులు ఉన్నాయి. వాటిలో త్రిశూలం, చక్రం, చిన్న ధమరుకం, నత్తగుల్ల, ఘంట, విల్లు, నాగలి ఉన్నాయి. ఆమె ముఖం చంద్రబింబంలా వెలిగిపోతోంది. ముత్యాల నగలు అలంకరించుకున్న ఆమె రత్నాలతో చేసిన సింహాసనంపై కూర్చుని ఉంది. కుష్మాండాదేవి ఆమెను మహా సరస్వతి అని పిలిచింది.

**శక్తి :** కుష్మాండాదేవి దృష్టి మహాకాళిపై పడగానే, ఆమె నుండి ఒక స్త్రీ, పురుషుడు పుట్టారు. పురుషునికి 5 ముఖాలు, 15 కళ్ళు, 10 చేతులు ఉన్నాయి. అతని చర్మం పులి చర్మంలా ఉంది. అతని మెడ చుట్టూ ఒక పాము ఉంది. తలపై చంద్రవంకను ధరించి ఉన్నాడు. అతని చేతుల్లో గొడ్డలి, జింక, బాణం, ధనువు, త్రిశూలం, పిడుగు, కపాలం, ఢమరుకం, జపమాల, కమండలం ఉన్నాయి. కూష్మాండా దుర్గా అతనికి శివుడు అని పేరు పెట్టింది. మహాకాళీ శరీరం నుంచి పుట్టిన స్త్రీ తెల్లగా ఉండి, నాలుగు చేతుల్లో పాశం, జపమాల పుస్తకం, కమలం ఉన్నాయి. ఆమెకు శక్తి అని పేరు పెట్టింది కుష్మాండా దేవి. ఇలా కలసి పుట్టిన శివుడు, శక్తి(సరస్వతీదేవి) లు అన్నాచెల్లెళ్ళు అని అంటారు.

**బ్రహ్మ/లక్ష్మి:** కుష్మాండా దేవి మహాలక్ష్మిని చూడగానే ఆమె శరీరం నుండి ఒక స్త్రీ, ఒక పురుషుడు వచ్చారు. నాలుగు ముఖాలతో, నాలుగు చేతులతో ఎరుపు రంగు శరీరంతో కాషాయ వస్త్రాలతో ఉన్నాడు. ఖరీదైన నగలు ధరించిన అతను తామరపువ్వు, పుస్తకం, జపమాల, కలశం పట్టుకుని ఉన్నాడు. అతనికి బ్రహ్మ అని పేరు పెట్టింది కుష్మాండా దేవి. స్త్రీకి నాలుగు చేతులు ఉన్నాయి. అందంగా, లేత ఎరుపు వర్ణంలో ఉన్న ఆమె పై రెండు చేతుల్లో తామరమొగ్గలు, కింద రెండు చేతులూ అభయ ముద్రలోనూ ఉన్నాయి. లెక్కలేనన్ని ఆభరణాలు ధరించి ఉంది అమె. కుష్మాండా దేవి ఆమెకు లక్ష్మి అని పేరు పెట్టి పిలిచింది. ఇలా కలసి పుట్టిన బ్రహ్మ, లక్ష్మీదేవిలు కూడా అన్నాచెల్లెళ్ళే.

**కుష్మండ దుర్గా ఆలయం:** వారణాసిలో నవదుర్గ ఆలయాలు ప్రత్యేకమైనవి. ఈ ఆలయం దుర్గా కుండ్ వద్ద ఉంది. దీనిని మంకీ టెంపుల్ లేదా దుర్గా మందిర్ అం టారు. వారణాసిలోని అత్యంత ప్రసిద్ధ దేవాలయాలలో ఒకటి, దుర్గా కుండ్ మందిర్ లేదా మంకీ టెంపుల్ మా దుర్గకుఅంకితం చేయబడింది.

18 వ శతాబ్దంలో బెంగాల్ రాణిచే నిర్మించ బడిన ఈ ఆలయంలో ఒక కుండ్ లేదా చిన్న దీర్ఘచతురస్రాకార జలాశయం ఉంది, ఇది అంతకు ముందు గంగానదికి అనుసంధానించబడి ఉంది. నగరంలోని చాలా దేవాలయాల మాదిరిగానే, ఈ ఆలయంలో కూడా దీనికి సంబంధించిన కథ ఉంది, మరియు దేవత యొక్క విగ్రహం ఇక్కడ స్వయంగా కనిపించిందని మరియు ఏ వ్యక్తి చేత సృష్టించబడలేదని చెప్పబడింది. ఇది హిందు వుల పవిత్ర గ్రంథమైన దేవి భాగవత పురాణంలో కూడా దాని ప్రస్తావనను కనుగొంది. దుర్గాదేవి పవిత్ర నగరమైన వారణాసిని అనేక శతాబ్దాలుగా రక్షించిందని చెబుతారు. ఈ నిర్మాణం ఉత్తర భారత ఆలయ నిర్మాణ శైలిలో నిర్మించబడింది. ఎరుపు మరియు ఓచర్ పెయింట్ చేసి ఉంది. మంకీ టెంపుల్ అంటే ఇక్కడ పెద్ద సంఖ్యలో కోతులు ఉన్నందున దీనికి ఇచ్చిన పేరు.

**కుష్మండ దేవత స్తుతి**
**యాదేవీ సర్వభూతేషు కూష్మాండ**
**రూపేణ సంస్థితా నమస్తస్మై**
**నమస్తస్మై నమస్తస్మై నమో నమః**



**డా. ఈడ్పుగంటి పద్మజారాణి**
**జ్యోతిష్యము &**
**వాస్తు నిపుణురాలు**



## పిఠాపురం మహా శక్తిపీఠం



ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలోని ఉప్పాడ దగ్గరగా ప్రసిద్ధ శైవక్షేత్రాలన్నింటిలో పాదగయ క్షేత్రం విశిష్టమైంది. కుక్కుటేశ్వర స్వామి సమేతయై ఉన్న అమ్మవారు పురుహూతికాదేవితో దక్షిణ కాశీగా విరా జిల్లుతున్న ఈ క్షేత్రం ఎన్నో ప్రత్యేకతలకు నిలయం. అష్టా దశ శక్తి పీఠాల్లోని దశమ శక్తిపీఠం ఇక్కడే కొలువుదీరింది. సతిని పురుహూతికగా శివుడిని కుక్కుటేశ్వర స్వామిగా పూజిస్తారు.అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటీ పిఠా పురంలో కొలువైన పురూహుతికా అమ్మవారి ఆలయం.10వ మహా శక్తిపీఠం (పీఠికాయాం పురుహూతికా) 'పురుహూతికాదేవి శక్తిపీఠం' పీఠిక్య లేదా పిఠాపురం, ఇక్కడ సతీదేవి పీఠబాగం పడిన చోటు కాబట్టి, ఈ ప్రదేశానికి పిఠాపురం అనేపేరు వచ్చిందని పురాణలు తెలుపుతు న్నాయి. స్వయంభూ దత్తాత్రేయుడి అవతారం లోనే శ్రీపాద వల్లభుడూ కొలువై ఉన్నారు. జన్మస్థలం కూడా ఇదే. వ్యాసమహర్షి తన శిష్య బృందంతో ఈ క్షేత్రాన్ని దర్శించుకున్నట్లు స్థల పురాణాలు పేర్కొంటున్నాయి.

**:స్థలపురాణం:** దక్షుడు నిర్వహిస్తున్న యజ్ఞంలో తన భర్త అయిన శివుడికి జరిగిన అవమానాన్ని సహించలేని సతీదేవీ ఆ యజ్ఞవాటికలోనే ఆత్మాహుతి చేసుకుంది. దీంతో కోపోద్రిక్తుడ్కెన శంకరుడు ఆ యజ్ఞాన్ని భగ్నం చేశాడు. భార్యపై ఉన్న అనురాగంతో ఆమె మృతదేహాన్ని భుజంపై వేసుకుని విలయ తాండవం చేశాడు మహేశ్వరుడు. విష్ణుమూర్తి తన సుదర్శన చక్రంతో సతీ మృతదేహాన్ని విచ్ఛిన్నం చేయగా, అవి ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో పడ్డాయనీ, ఇలా సతీదేవి శరీరభాగాలు పడిన ప్రదేశాలే ఈ యుగంలో శక్తిపీఠాలుగా పూజలందుకుంటున్నాయనీ పురాణాలు తెలియజేస్తున్నాయి. వీటిలో సతి పిరుదుల భాగం పడిన ప్రాంతం పిఠాపురం. మిక్కిలి ప్రసిద్ధిచెందిన అత్యంత శక్తివంతమైన అష్టాదశ శక్తిపీఠాల్లో ఇది పదవది. పురూహుతికా దేవిగా అమ్మవారు ఇక్కడ పూజలందుకుంటోంది. తొలుత ఈ ప్రాంతాన్ని పీఠికాపురంగా పిలిచిన కాలక్రమంలో పిఠాపురంగా స్థిరపడింది.శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయ సముదాయంలో కుంతిమాధవ స్వామి ఆలయం మరియు శ్రీ పాద వల్లభ అనఘ దత్త క్షేత్రానికి కూడా ప్రసిద్ధి చెందింది. శివుడిని ఇక్కడ స్వయంభు లింగం రూపంలో పూజిస్తారు, ఇది ప్రత్యేకంగా కోడిపిల్లను పోలి ఉంటుంది. ఈ తెల్లని పాలరాయి లింగం దాదాపు రెండు అడుగుల పొడవు ఉంటుంది. ఆలయం ముందు, ఒకే రాయి నుండి చెక్కబడిన ఏక శిల నంది అని పిలువబడే ఆకట్టుకునే నంది విగ్రహం ఉంది. ఇది ఈ రకమైన రెండవ అతిపెద్దది, లేపాక్షిలోని బసవేశ్వర నంది మాత్రమే అధిగమించింది

ఆలయంలోకి ప్రవేశించగానే పాదగయ సరోవరం (పాద గయ సరోవరం) అని పిలువబడే ఒక చెరువు ఉంది. యాత్రికులు ఈ చెరువులో పవిత్ర స్నానం చేస్తారు. ఈ సముదాయంలో స్నానం చేసిన తర్వాత ప్రజలు తమ పూర్వీకులకు ప్రార్థనలు చేస్తారు, ఎందుకంటే ఈ ఆలయ సముదాయాన్ని పాద గయ అని పిలుస్తారు. దీనిలో గయాసురుడి పాదాలు (పాదాలు) మరియు విష్ణు పాదాలు (పాదాలు) ఉన్నాయి. గయాసురుడి శరీరం మూడు భాగాలుగా నరికివేయబడింది మరియు ఆ తల సిరో గయ (బీహార్‌లోని గయ అని పిలుస్తారు) వద్ద పడిపోయింది, ఛాతీ (నభి) క్రింద భాగం నభి గయ (ఒరిస్సాలోని జాజ్‌పూర్) లో పడిపోయింది మరియు కాళ్ళు (పాదాలు) ఇక్కడ పడిపోయాయి కాబట్టి దీనిని పాద గయ అని పిలుస్తారు. పిఠాపురం శక్తి పీఠం పాద గయ సరోవర్ కు కూడా ప్రసిద్ధి చెందింది, ఇది పవిత్రమైన చెరువు, దీనిలో స్నానం చేసేవారికి మోక్షం (ముక్తి) ప్రసాదిస్తుంది. గయాసురుడి పాదాల చెంత కూర్చుని శివుడు యజ్ఞం చేసిన కారణంగా 'పాదగయ'గా ఈ శక్తిపీఠం పిలవబడుతోంది. కుక్కుటేశ్వర స్వామి ప్రధాన ఆలయం చెరువుకు కుడి వైపున ఉంది. కుక్కుటేశ్వర స్వామి ఆలయం యొక్క ఈశాన్య మూలలో పురుహూతికా దేవి ఆలయం ఉంది. ఇది దక్షిణం వైపు ముఖంగా నిర్మించబడింది. పురుహూతికా దేవి ఆలయం పరిమాణంలో చిన్నది కానీ దాని గోడలపై అష్టాదశ శక్తి పీఠాల చెక్కడాలతో చాలా అందంగాకనిపిస్తుంది .ఆలయం లోపల ఉన్న ప్రధాన దేవతకు నాలుగు చేతులు ఉన్నాయి, ప్రతి చేతిలో విత్తనాలు, గొడ్డలి, కమలం మరియు పత్రాన్ని పట్టుకుని ఉంటారు.

విశేష పూజలు...పాదగయ క్షేత్రంలో కుక్కుటేశ్వరస్వామి సన్నిధిలో కొలువ్కెన అమ్మవారికి నిత్యం అభిషేకాలు జరుగుతుంటాయి. ఆదిశక్తి ఈ ప్రాంతంలోనే సంచరిస్తుందన్న నమ్మకంతో ఈ క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. పురూహుతికా శక్తిపీఠంలో ప్రతి శుక్రవారం రోజూ, పర్వదినాల్లోనూ కుంకుమార్చనలను విశిష్టంగా నిర్వహిస్తారు. దసరా నవరాత్రుల్లో అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తుంది. నవరాత్రి మహొత్సవాల్లో భాగంగా రోజూ శత చండీయాగాన్ని నిర్వహిస్తారు.అదనంగా, ఆలయ సముదాయంలో గణేశుడు, కార్తికేయుడు, రాముడు మరియు దత్తాత్రేయుడు వంటి వివిధ దేవతలకు అంకితం చేయబడిన ఆలయాలు ఉన్నాయి. ప్రపంచంలోని ఆధ్యాత్మిక క్షేత్రాలన్నీ ఇక్కడే కొలువయ్యాయా అని శ్రీనాథుడు ఈ భీమేశ్వర పురాణం లో అభివర్ణించినట్టు తెలియజేస్తోంది.

## శ్రీ కాత్యాయిని దేవిగా



శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా మహొత్సవములలో అమ్మవారి దివ్య అలంకారములు కనకదుర్గమ్మ కి 11 రోజులు 11 అలంకారములు చేస్తారు. అందులో భాగంగా సెప్టెంబర్ 25 గురు వారం ఆశ్వీజ శుద్ధ చవితి "శ్రీ కాత్యాయిని దేవి" గా నాల్గవ రోజు అలంకారము చేస్తారు.

**అమ్మవారికి నైవేద్యము: బెల్లంఅన్నం, అన్నం, ముద్దపప్పు**

**అమ్మవారి చీర అలంకారం: పూర్తి ఎరుపురంగు చీర**



# ఒక్క విజయంతో రెండో ప్లేస్‌లోకి పాకిస్థాన్

## శ్రీలంక వరుసగా రెండో ఓటమి - పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలు సజీవం



సూపర్ 4లో తమ రెండో మ్యాచ్లో నెగ్గిన పాకిస్థాన్ ఫైనల్ అవకాశాలను పాకిస్థాన్ సజీవంగా ఉంచుకుంది. తొలి మ్యాచ్లో భారత్తో ఓడిన పాక్, తాజాగా శ్రీలంకతో పోరుతో నెగ్గింది. 134 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని పాక్ అతి కష్టంమీద ఛేదించింది. చిన్న టార్గెట్కే పాకిస్థాన్ చెమటోడ్చింది. 18ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పాక్ లక్ష్యాన్ని అందుకుంది. నవాజ్ (38లి పరుగులు బీ 24 బంతుల్లో 3%ఇ4, 3ఇ%6), తలాత్ (32లి పరుగులుబీ 30 బంతుల్లో 4%ఇ%4) పాక్ విజయంలో కీలక పాత్ర పోషించారు. లంక బౌలర్లలో తీక్షణ, హసరగం చెరో 2 వికెట్లు, చమీర 1 వికెట్ పడగొట్టారు.

**సంక్షిప్త స్కోర్లు**

శ్రీలంక ఇన్నింగ్స్: 133-8 (20 ఓవర్లు)
పాకిస్థాన్ ఇన్నింగ్స్ : 134-5 (18 ఓవర్లు)

**అతి కష్టం మీద! :** శ్రీలంకను తక్కువ స్కోర్కే పరిమితం చేసిన పాకిస్థాన్, బ్యాటింగ్లో అంత ఈజీగా రాణించలేదు. ఓ దశలో 11.1 ఓవర్లకు 80 పరుగులే చేసి 5 వికెట్లు కోల్పోయింది. దీంతో మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. కానీ నవాజ్, తలాత్ జాగ్రత్తగా ఆడారు. నెమ్మదిగా పరుగులు చేస్తూ విజయం వైపు నడిపారు. అతి కష్టంమీద విజయం అందించి, పాక్ను ఫైనల్ రేసులో నిలిపారు.

**తేలిపోయిన లంక!** తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 8 వికెట్ల నష్టానికి 133 పరుగులే చేయగలిగింది. అఫ్రిది ధాటికి 18 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. నిసంక (8 పరుగులు), కుషాల్ మెండిస్ (0) ఔటయ్యారు. ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. కెప్టెన్ అసలంక (20 పరుగులు), కుశాల్ పెరేరా (15 పరుగులు) ఇన్నింగ్స్ను కాస్త చక్కదిద్దారు. ఆ తర్వాత మళ్లీ పట్టు కోల్పోయింది. కమిందు మెండిస్ (50 పరుగులుబీ 44 బంతుల్లో 3%ఇ4, 2ఇ%6) పోరాటంతో శ్రీలంక ఆ మాత్రం గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది.

ఓ దశలో 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన ఆ జట్టును కమిందు ఆదుకున్నాడు. చివర్లో హసరంగ (15 పరుగులు), కరుణరత్నే (17) తలో చేయి వేశారు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది 3, రవూఫ్, హుస్సేన్ తలాత్ 2 వికెట్లతో ఆ జట్టును దెబ్బతీశారు.

**ఫైనల్ అవకాశాలు లేనట్లే! :** కాగా, తాజా ఓటమితో శ్రీలంక ఫైనల్ అవకాశాలు సంక్లిష్టం అయ్యాయి. సూపర్ 4లో ఆడిన రెండు మ్యాచ్లోనూ లంక ఓడింది. తొలుత బంగ్లాదేశ్తో ఓడగా, తాజాగా పాక్తో మ్యాచ్లో పరాజయం పాలైంది. దీంతో తన ఫైనల్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. లంక చివరి మ్యాచ్లో భారత్తో తలపడుతుంది. ఈ ఫైట్ శుక్రవారం ఉండనుంది. అయితే సూపర్ 4లోనూ అదే ఆఖరి మ్యాచ్. కానీ ఆ మ్యాచ్కు ముందే ఫైనల్పై స్పష్టత వచ్చే అవకాశముంది.మరోవైపు పాక్ సూపర్ 4లో ఈ ఒక్క విజయంతోనే పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది. ఇక తన తదుపరి మ్యాచ్లో బంగ్లాను ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్లో పాక్ నెగ్గితే ఈజీగా ఫైనల్ చేరుకుంటుంది. ఇక ఇవాళ భారత్ సూపర్ 4లో తమ రెండో మ్యాచ్లో బంగ్లాదేశ్ను ఎదుర్కొంటుంది. ఈ మ్యాచ్లో నెగ్గి ఫైనల్కు చేరుకోవాలని భారత్ భావిస్తుంది.

# పంత్, అయ్యర్ అవుట్.. అభిమన్యు సంగతేంటో?

## యూఏఈ వేదికగా ఆసియా కప్ 2025 - ఫైనల్ ముగిసిన నాలుగు రోజులకే టెస్టు సిరీస్

### అక్టోబర్ 2 నుంచి 6 వరకు మొదటి టెస్ట్



ప్రస్తుతం యూఏఈ వేదికగా ఆసియా కప్ 2025 జరుగుతోంది. మంచి ఫామ్ మీదున్న భారత్ ఫైనల్ చేరడం ఖాయం. సెప్టెంబర్ 28న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఆసియా కప్ ఫైనల్ ముగిసిన నాలుగు రోజులకే.. వెస్టిండీస్తో టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. అక్టోబర్ 2 నుంచి 6 వరకు నరేంద్ర మోడీ స్టేడియంలో మొదటి టెస్ట్, సెప్టెంబర్ 10-14 మధ్య అరుణ్ జైట్లీ స్టేడియంలో రెండో టెస్ట్ జరగనుంది. ఈ టెస్ట్ సిరీస్ నేపథ్యంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలక్షన్ కమిటీ నేడు భేటీ కానుంది. విండీస్తో టెస్టు సిరీస్కు భారత జట్టును ఈరోజు ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. కెప్టెన్ శుభ్మన్ గిల్ కూడా భేటీలో పాల్గొననున్నాడు.

ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ కొనసాగనున్నారు. శుభ్మన్ గిల్, సాయి సుదర్శన్ టాప్ ఆర్డర్ బ్యాటర్లుగా ఉంటారు. ఫార్మాట్కు దూరంగా ఉండాలకున్న శ్రేయస్ అయ్యర్కు చోటు లేనట్లే. రిషభ్ పంత్కు విశ్రాంతి కొనసాగించే అవకాశం ఉంది కాబట్టి ధ్రువ్ జురెల్ను ఎంపిక లాంఛనమే. నితీశ్ కుమార్ రెడ్డికి ఛాన్స్ పక్కా. టెస్టు అరంగేట్రం కోసం ఎంతగానో ఎదురు చూస్తోన్న అభిమన్యు ఈశ్వరన్ను జట్టులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. దేవదత్ పడిక్కల్, కరుణ్ నాయర్లు ఎంపిక కానున్నారు.

స్పిన్ ఆల్రౌండర్ కోటాలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్లు జట్టులో చోటు దక్కించుకుంటారు. స్పెషలిస్ట్ స్పిన్నర్గా కుల్దీప్ యాదవ్ను తీసుకుంటే సుందర్ లేదా అక్షర్లలో ఒకరిపై వేటు పడుతుంది. పేస్ కోటాలో స్టార్స్ జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్ ఎంపికవడం ఖాయం. మూడో పేసర్గా ప్రసిద్ధ్ కృష్ణకు చోటు దక్కే అవకాశాలు ఉన్నాయి. మరి బీసీసీఐ సెలెక్టర్లు ఏదైనా షాకింగ్ నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

**భారత జట్టు (అంచనా): :** యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్మన్ గిల్ (కెప్టెన్), దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్ (కీపర్), నితీశ్ కుమార్ రెడ్డి, అభిమన్యు ఈశ్వరన్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.

# ర్యాంకింగ్స్‌లో అభిషేక్ హవా

## మూడో బ్యాటర్‌గా రేర్ రికార్డ్!



ఆసియా కప్?లో రాణిస్తున్న టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ తాజా ఐసీసీ ర్యాంకింగ్స్?లో అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. 907 రేటింగ్ పాయింట్లతో అభిషేక్ టాప్? ప్లేస్?లో ఉన్నాడు. అతడి తర్వాత ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ (844 రేటింగ్స్) రెండో ప్లేస్‌లో ఉన్నాడు . ఇక టీమ్ఇండియా మరో యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. 791 రేటింగ్స్?తో ప్రస్తుతం తిలక్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. కెప్టెన్ సూర్యకుమార్ కూడా (729 రేటింగ్స్) ఒక స్థానం మెరుగుపర్చుకొని ఆరో ప్లేస్? దక్కించుకున్నాడు. ఇలా టాప్ -10లో ముగ్గురు టీమ్ఇండియా ప్లేయర్లు ఉన్నారు.

**టాప్ 5 బ్యాటర్లు**

అభిషేక్ శర్మ (భారత్)- 907 రేటింగ్స్
ఫిల్ సాల్ట్ (ఇంగ్లాండ్)- 844 రేటింగ్స్
తిలక్ వర్మ (భారత్)- 791 రేటింగ్స్
జాస్ బట్లర్ (ఇంగ్లాండ్)- 785 రేటింగ్స్
ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా)- 771 రేటింగ్స్

**అరుదైన రికార్డ్ :** 25ఏళ్ల అభిషేక్ గతేడాదే అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. అప్పట్నుంచి 21 మ్యాచ్?లు ఆడిన అభిషేక్ 197.21 స్ట్రైక్ రేట్?తో 708 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. తాజా ర్యాంకింగ్స్?తో అభిషేక్ అరుదైన రికార్డ్ సాధించాడు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్?లో 900 రేటింగ్ పాయింట్లు సాధించిన భారత మూడో బ్యాటర్?గా అరుదైన ఘనత సాధించాడు. అభిషేక్? కంటే ముందు సూర్యకుమార్ యాదవ్ 912, విరాట్ కోహ్లీ (909 ఆల్?టైమ్ బెస్ట్) ఉన్నారు.

**ఓడిఐల్లోకి అభిషేక్**

భారత్ వచ్చే నెలలో ఆస్ట్రేలియా పర్యటను వెళ్లనుంది. ఈ పర్యటనలో మూడు వన్డేలు, మూడు టీ20 మ్యాచ్?ల సిరీస్?లు ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రస్తుతం టీ20 జట్టులో ఉన్న అభిషేక్, ఈ పర్యటనతో వన్డేల్లోనూ అరంగేట్రం చేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అతడి పేరను వన్డే సిరీస్?కు పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే మరో యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ గురించి ప్రస్తుతానికైతే ఎలాంటి అప్డేట్ లేజు. కానీ అభిషేక్?ను ఎంపిక చేస్తారని మాత్రం తెలుస్తోంది.

**బౌలింగ్‌లోనూ మనోడే**

మరోవైపు బౌలింగ్ విభాగంలో పాకిస్థాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్?లో రాణిస్తున్న అబ్రార్ ర్యాంక్?లో భారీ మార్పు వచ్చింది. అతడు 12 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్ 5లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం 703 రేటింగ్స్?తో నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రహ్మాన్ (660 రేటింగ్స్?) ఆరు స్థానాలు మెరుగుపడి టాప్ 10లోకి ఎంట్రీ ఇచ్చాడు. ప్రస్తుతం అతడు 9వ ప్లేస్?లో కొనసాగుతున్నాడు. ఇక ఈ లిస్ట్?లో భారత్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (747 రేటింగ్స్)తో టాప్?లో ఉన్నాడు.

**టాప్ 5 బౌలర్లు :** వరుణ్ చక్రవర్తి (భారత్)- 747 రేటింగ్స్
జాకబ్ డఫ్ఫీ (న్యూజిలాండ్)- 717 రేటింగ్స్
అకీల్ హొస్సేన్ (వెస్టిండీస్)- 707 రేటింగ్స్
అహ్మద్ అబ్రార్ (పాకిస్థాన్)- 703 రేటింగ్స్
ఆడమ్ జంపా (ఆసీస్) - 700 రేటింగ్స్

# యుఎస్ ఏ క్రికెట్ బోర్డు సభ్యత్వం సస్పెండ్

## కీలక నిర్ణయం తీసుకున్న ఐసిసి

### అయినా 2026 టి20 వరల్డ్ కప్ లో ఆడనున్న యుఎస ఏ

అమెరికా క్రికెట్ బోర్డు సభ్యత్వాన్ని ఐసీసీ తక్షణమే సస్పెండ్ చేసింది. సెప్టెంబర్ 23న వర్చువల్ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది ఐసీసీ కమిటీ. 2024లో జరిగిన టి20 వరల్డ్ కప్లో పాకిస్తాన్ను ఓడించి అద్భుత ఆరంభం చేసిన అమెరికా జట్టుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ గట్టి షాక్ ఇచ్చింది. అయితే, ఈ చర్యతో చేపట్టినాయుఎస్ ఏజట్టు వచ్చే ఏడాది జరగనున్న టి20 వరల్డ్ కప్లో మాత్రం ఆడనుంది.

అందిన నివేదిక ప్రకారం, ఐసీసీ సభ్యుడిగా యుఎస్ ఏ క్రికెట్ తన బాధ్యతలను పదేపదే విస్మరించడం వల్ల ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. గత కొంత కాలంగా యుఎస్ ఏ క్రికెట్పై అనేక ఫిర్యాదులు ఐసీసీ దృష్టికి వచ్చాయి. గత సంవత్సరం శ్రీలంకలో జరిగిన వార్షిక సమావేశంలోనే ఐసీసీ యుఎస్ ఏ క్రికెట్ బోర్డుకు నోటీసు ఇచ్చింది. ఈ ఏడాది సింగపూర్లో జరిగిన సమావేశంలో %ఖూూ% క్రికెట్ను సరిదిద్దుకోవడానికి మూడు నెలల గడువు ఇచ్చారు. కానీ, సరైన నిర్మాణం తీసుకురావడంలో విఫలమవడంతో ఐసీసీ చివరికి సభ్యత్వం రద్దు చేసింది.

యుఎస్ ఏ క్రికెట్ బోర్డులో నిర్వహణా సమస్యలు చాలా కాలంగా కొనసాగుతున్నాయి. బోర్డు చైర్మన్ వేణు పిసికే, ఐసీసీతో పాటు యునైటెడ్ స్టేట్స్ ఒలింపిక్ అండ్ పారా ఒలింపిక్ కమిటీ ఇచ్చిన మార్గదర్శకాలను పట్టించుకోలేదు. ముఖ్యంగా బోర్డు లీడర్షిప్ మార్పు అవసరమని సూచించినప్పటికీ, బోర్డు దానిని అంగీకరించలేదు. గత ఏడాది టి20 వరల్డ్ కప్ అనంతరం జూలైలోనే ఐసీసీ ఈ విషయమై నోటీసు పంపింది. అందులో ఒక సంవత్సరంలో సమస్యలను పరిష్కరించమని గడువు ఇచ్చింది. కానీ, గడువు ముగిసినా మార్పు లేకపోవడంతో 2025 జూలైలో సింగపూర్లో జరిగిన బోర్డు సమావేశంలో మరో మూడు నెలల సమయం ఇచ్చారు. అయినప్పటికీ బోర్డు తన నిర్ణయాలపై మొండిగా నిలవడంతో సభ్యత్వాన్ని సస్పెండ్ చేశారు.

ఈ సస్పెన్షన్తో యుఎస్ ఏ క్రికెట్లో పెద్ద మార్పులు రావచ్చని అంచనా. అయితే 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్లో జరగనున్న క్రికెట్ టోర్నమెంట్పై ఈ నిర్ణయం ప్రభావం చూపదు. ఆతిథ్య దేశం కావడంతో యుఎస్ ఏ జట్టు ఆ టోర్నమెంట్లో నేరుగా పాల్గొనే ఆరు జట్లలో ఒకటిగా ఉండే అవకాశం ఉంది.

# ‘టిట్ ఫర్ టాట్’

## పాకిస్థాన్ బౌలర్కు హసరంగ వేరే లెవెల్ కౌంటర్-

### శ్రీలంక X పాకిస్థాన్- గ్రౌండ్ లో ప్లేయర్ల సెలబ్రేషన్స్ వార్

ప్రత్యర్థి ఎవరైనా సరే ఆసియా కప్లో పాకిస్థాన్ ఆటగాళ్ల తీరు మాత్రం మారడం లేదు. కవ్వింపు చర్యలు మ్యాచ్ మ్యాచ్కు పెరిగిపోతు న్నాయి. తాజాగా శ్రీలంకతో మ్యాచ్లోనూ మైదానం హీట్ ఎక్కింది. శ్రీలంక బ్యాటింగ్ చేస్తున్న సమయంలో పాకిస్థాన్ బౌలర్ అబ్రార్ అహ్మద్, శ్రీలంక ప్లేయర్ వానిందు హసరంగను ఔట్ చేశాడు. అనంతరం హసరంగను రెచ్చగొట్టే విధంగా అబ్రార్ సెలబ్రేషన్ చేసుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది

**ఇదీ జరిగింది!**

ఈ మ్యాచ్లో తొలుత శ్రీలంక బ్యాటింగ్కు దిగింది. అయితే లంక బ్యాటింగ్ అంత ఆశించిన స్థాయిలో సాగలేదు. 58 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి లంక కష్టాల్లో పడింది. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన హసరంగా, కమిందు మెండిస్తో జత కట్టాడు. అతడితో భాగస్వామ్యం నిర్మించే బాధ్యత తీసుకున్నాడు. 13 బంతుల్లోనే 15 పరుగులు బాది (2 ఫోర్లు) మంచి టచ్లో కనిపించాడు.

అయితే అతడిని అబ్రార్ 12.1 ఓవర్ వద్ద ఓట్ చేశాడు. క్లీన్ బౌల్డ్ చేశాడు. దీంతో అబ్రార్ తన అహంకారాన్ని ప్రదర్శించాడు. హసరంగ సిగ్నేచర్ సెలబ్రేషన్ (ఫోన్ కాల్)ను అబ్రార్ అనుకరించాడు. హసరంగను రెచ్చగొట్టే విధంగా అతడి వైపునకు కోపంగా చూస్తూ సెలబ్రేషన్ చేసుకున్నాడు.

**అబ్రార్కు హసరంగ స్ట్రాంగ్ రిప్లై**

కాగా, 134 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో పాక్ అంత ఈజీగా నెగ్గలేదు. ఓపెనర్లు ఫర్హాన్ (24 పరుగులు), ఫకర్ జమాన్ (17) వేగంగా ఆడడంతో పాక్ త్వరగానే నెగ్గుతుందని అనిపించింది. కానీ, ఆరో ఓవర్లో ఒక బంతి గ్యాప్లో ఓపెనర్లిద్దరూ పెవిలియన్ చేరారు. 5.5 ఓవర్ వద్ద జమాన్ భారీ షాక్కు ప్రయత్నించగా, హసరంగ సూపర్ క్యాచ్ పట్టాడు.

దీంతో పాక్కు కౌంటర్గా అబ్రార్ సెలబ్రేషన్ను హసరంగ అనుకరించాడు. రెండు చేతులు కట్టుకొని ‘పెవిలియన్కు వెళ్లిపో’ అన్నట్లు అబ్రార్ చేసే సెలబ్రేషన్ను హసరంగా అనుకరించాడు. దీంతో అబ్రార్ తల కిందకు దించుకున్నాడు. ఇలా అబ్రార్కు హసరంగ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చాడు. ఈ ఇద్దరి మధ్య జరిగిన హీట్ సీన్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

**మ్యాచ్ తర్వాత ఇలా!**

ఈ మ్యాచ్లో పాకిస్థాన్ కష్టం మీద నెగ్గింది. 134 రన్స్ను 18 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇక మ్యాత్ అనంతరం షేక్హ్యాండ్ ఇచ్చుకునే సమయంలో హసరంగ-అబ్రార్ ఒకరినొకరు ఎదురుపడ్డారు. మళ్లీ ఏదైనా గొడవ జరుగుతుందా అని అందరూ అనుకున్నారు. కానీ, అలాంటిది ఏమీ జరగలేదు. ఇద్దరూ క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి ఇరువురు ఒక హగ్ ఇచ్చుకున్నారు.



# ఆసీస్ ను చిత్తు చేసిన టీమిండియా

## చెలరేగిన వైభవ్ సూర్యవంశీ.. రాణించిన మాత్రే..

బ్రిస్బేన్ వేదికగా సెప్టెంబర్ 24 న జరిగిన మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 49.4 ఓవర్లలో 300 పరుగులకు ఆలౌటైంది. వైభవ్ సూర్యవంశీ (68 బంతుల్లో 70బీ 5 ఫోర్లు, 6 సిక్సర్లు) యధావిధిగా విధ్వంసాన్ని కొనసాగించాడు. విహాన్ మల్హోత్రా (70), అభిగ్యాన్ కుందు (71) అర్ధ సెంచరీలతో సత్తా చాటారు. కెప్టెన్ ఆయుశ్ మాత్రే డకౌటై నిరాశపరిచాడు.అనంతరం 301 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఆస్ట్రేలియా యువ జట్టు.. భారత బౌలర్ల ధాటికి 47.2 ఓవర్లలో 249 పరుగులకే చాపచుట్టేసింది. జేడన్ డ్రేపర్ (72 బంతుల్లో 107బీ 8 ఫోర్లు, 5 సిక్సర్లు) మెరుపు శతకంతో చెలరేగినా ఆసీస్ను గెలిపించలేకపోయాడు. డ్రేపర్కు తోడుగా ఎవ్వరూ రాణించలేదు. అతనొక్కడే ఒంటరిపోరాటం చేశాడు. బ్యాట్తో విఫలమైన యువ భారత కెప్టెన్ ఆయుశ్ మాత్రే బంతితో రాణించాడు. 4 ఓవర్లలోనే 3 వికెట్లు తీసి ఆసీస్ పతనాన్ని శాశించాడు. కనిష్క్ చౌహాన్ 2, కిషన్ కుమార్, అంబ్రిష్, ఖిలన్ పటేల్, విహాన్ మల్హోత్రా తలో వికెట్ తీశారు.



ఈ సిరీస్లోని తొలి మ్యాచ్లో భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 225 పరుగులు చేయగా.. భారత్ సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. వేదాంత్ త్రివేది (61 నాటౌట్), అభిగ్యాన్ కుందు (87 నాటౌట్) అర్ధ సెంచరీలతో రాణించగా.. వైభవ్ సూర్యవంశీ (22 బంతుల్లో 38బీ 7 ఫోర్లు, సిక్స్) ఆ మ్యాచ్లోనూ రాణించాడు. ఈ సిరీస్లో నామమాత్రపు మూడో వన్డే సెప్టెంబర్ 26న జరుగనుంది. అనంతరం సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 3 వరకు తొలి టెస్ట్.. అక్టోబర్ 7 నుంచి 10 వరకు రెండో టెస్ట్ జరుగనున్నాయి

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## జవాన్ చిత్రానికి షారుఖ్‌కు జాతీయ అవార్డు



బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ తన అభిమానులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మైలురాయిని ఎట్టకేలకు సాధించారు. 71వ జాతీయ చలనచిత్ర అవార్డులలో తన 2023 చిత్రం 'జవాన్'కు ఉత్తమ నటుడి అవార్డును అందుకున్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని షారుఖ్ ఖాన్ స్వీకరించారు. 30 ఏళ్లకు పైగా సినీ పరిశ్రమలో ఉన్న షారుఖ్‌కు ఇదే మొదటి జాతీయ అవార్డు కావడం విశేషం. 'జవాన్' చిత్రంలో షారుఖ్ ఖాన్ అద్భుతమైన నటన, పోరాట సన్నివేశాలు, ఆకట్టుకునే నైపుణ్యం ప్రేక్షకులను, విమర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో షారుఖ్ తండ్రీ కొడుకులుగా ద్విపాత్రాభినయం చేసి మెప్పించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వెయ్యి కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అత్యధిక కలెక్షన్లు సాధించిన భారతీయ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. షారుఖ్ ఖాన్ తన తదుపరి చిత్రం 'కింగ్'లో తన కుమార్తె సుహానా ఖాన్‌తో కలిసి నటించనున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దీపికా పదుకొణె కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రం 2026లో విడుదల కానుంది.

## 'ఓ.. చెలియా' టీజర్



ఎస్ఆర్ఎస్ మూవీ క్రియేషన్స్, ఇందిరా దేవీ ప్రొడక్షన్స్ బ్యానర్‌ల మీద రూపాశ్రీ కొపురు నిర్మిస్తున్న చిత్రం 'ఓ.. చెలియా'. నాగ ప్రణవ్, కావేరి కర్ణిక, ఆద్య రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీకి కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని ఎం. నాగ రాజశేఖర్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్, సాంగ్స్ ఇలా అన్నీ కూడా జనాల్లోకి బాగానే రీచ్ అయ్యాయి. రీసెంట్‌గా రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీద 'ఓ.. చెలియా' నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేయడం, అది వైరల్ అవ్వడం అందరికీ తెలిసిందే. ఇక తాజాగా 'ఓ.. చెలియా' నుంచి టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌ను హీరో శ్రీకాంత్ రిలీజ్ చేసి చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. టీజర్ రిలీజ్ చేసిన అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ.. "ఓ చెలియా' మూవీ టీజర్‌ను లాంచ్ చేశాను. నాకు టీజర్ చాలా నచ్చింది. యంగ్ టీం అంతా కలిసి ఈ మూవీని తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. దర్శక, నిర్మాతలకు ఆల్ ది బెస్ట్' అని అన్నారు. 'ఓ.. చెలియా' టీజర్‌ను గమనిస్తుంటే.. హారర్, లవ్, యాక్షన్ జానర్లను మిక్స్ చేసినట్టుగా కనిపిస్తోంది. భయపెట్టించే అంశాలు చాలానే ఉన్నాయని అర్థం అవుతోంది. ఇక ఈ హారర్ కాన్సెప్ట్‌లో చేసిన ఈ ప్రేమ కథ ఏంటి? మధ్యలోకి ఈ దెయ్యాల కాన్సెప్ట్ ఎలా వచ్చింది? అన్న ఆసక్తికరమైన అంశాలతో ఉత్కంఠభరితంగా ఈ మూవీని తెరకెక్కించారని తెలుస్తోంది.

## 'భూతం ప్రేతం' టైటిల్, ఫస్ట్ లుక్

సృజన ప్రొడక్షన్స్ బ్యానర్ పై బి. వెంకటేశ్వర రావు నిర్మించిన చిత్రం 'భూతం ప్రేతం'. రాజేష్ ధృవ దర్శకత్వంలో రాబోతోన్న ఈ ప్రాజెక్ట్‌లో యాదమ్మ రాజు, గల్లీబాయ్ భాస్కర్, బిగ్ బాస్ ఇమాన్యుయేల్, బల్వీర్ సింగ్, గడ్డం నవీన్, పవన్ శెట్టి, రాజేష్ ధృవ, రాధిక అచ్యుత్ రావు నటించారు. ప్రస్తుతం ఈ మూవీకి



సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్‌ను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి రిలీజ్ చేశారు. 'భూతం ప్రేతం' టైటిల్, ఫస్ట్ లుక్ రిలీజ్ చేసిన అనంతరం లిఅనిల్ రావిపూడి మాట్లాడుతూలి .. "భూతం ప్రేతం' ఫస్ట్ లుక్ లాంచ్ చేశాను. యాదమ్మ రాజు, భాస్కర్, నా టీం కోసం నేను లాంచ్ చేశాను. టైటిల్, ఫస్ట్ లుక్ చాలా బాగుంది. సినిమా టీంకు ఆల్ ది బెస్ట్. పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. 'భూతం ప్రేతం' అనే టైటిల్ చూస్తుంటే హారర్, కామెడీ అని అర్థం అవుతోంది. ఇక ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చూస్తుంటే ఓ ఐదుగురు కుర్రాళ్లు.. భూతానికి, ప్రేతానికి చిక్కినట్టుగానే కనిపిస్తోంది. ఆ భూతం నుంచి ఈ కుర్రాళ్లు ఎలా బయట పడ్డారు? అనే కథను నవ్విస్తూ, భయపెట్టేలా మలిచారని అర్థం అవుతోంది. ఈ ఏడాదిలోనే 'భూతం ప్రేతం' మూవీని ఆడియెన్స్ ముందుకు తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మూవీకి కెమెరామెన్ యోగేష్ గౌడ, ఎడిటర్ ఉజ్వల్ చంద్ర, మ్యూజిక్ గిరీష్ హొూతుర్ అందిస్తున్నారు. త్వరలోనే మరిన్ని అప్డేట్‌లతో మేకర్లు ఆడియెన్స్ ముందుకు రానున్నారు.

## 'పెద్ది' సెకండ్ హాఫ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పెద్ది ఫస్ట్ షాట్‌తోనే సెన్సేషన్ అనిపించాడు. సినిమాలో మాస్ స్టఫ్ ఏ రేంజ్‌లో ఉందో ఫ్యాన్స్‌కి శాంపిల్ చూపిస్తూ వదిలిన పెద్ది గ్లింప్స్ అదిరిపోయింది. ఐతే ఆ తర్వాత సినిమా నుంచి మరో అప్డేట్ రాలేదు. దసరాకి మళ్లీ ఒక సాంగ్ లేదా పోస్టర్ ఏదైనా వదిలే ప్లానింగ్ లో ఉన్నారట మేకర్స్. పెద్ది సినిమా విషయంలో అంచనాలు హై రేంజ్ లో ఉన్నాయి. రెండో సినిమానే గ్లోబల్ స్టార్ తో.. బుచ్చి బాబు ఉప్పెన తర్వాత చేస్తున్న సినిమా అవ్వడంతో అది కూడా రెండో సినిమానే గ్లోబల్ స్టార్ తో తీయడంతో ఎక్స్ పెక్టేషన్స్ ఒక రేంజ్ లో ఉన్నాయి. వాటికి తగినట్టుగానే బుచ్చి బాబు పర్ఫెక్ట్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. పెద్ది సినిమాను 2026 మార్చి 28న రిలీజ్ అనుకున్నారు. ఐతే సినిమా రిలీజ్ డేట్ ఫిక్స్ చేశాం కదా అని ఆ డేట్ కోసం స్పీడ్ గా కాకుండా అనుకున్న విధంగా అవుట్ పుట్ వచ్చిందని సాటిస్ఫై అయిన తర్వాతే సినిమా రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. అందుకే ఫిల్మ్ నగర్ సర్కిల్ ఇన్ ఫర్మేషన్ ప్రకారం పెద్దిని 2026 ఫస్ట్ హాఫ్ లో కన్నా సెకండ్ హాఫ్ రిలీజ్ చేస్తే బెటర్ అనే ఫీలింగ్ లో ఉన్నారట. విశ్వంభర సమ్మర్ రిలీజ్.. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర సమ్మర్ రిలీజ్ ఉంది. అందుకే సమ్మర్ లో పెద్ది వస్తే మళ్లీ క్లాష్ అవుతుందని భావించి ఆ సినిమాను 2026 సెకండ్ హాఫ్ కి షిఫ్ట్ చేస్తున్నారట. ఓ విధంగా ఇది మంచి నిర్ణయమే అని చెప్పొచ్చు. ఐతే పెద్ది ఎప్పుడు వచ్చినా టార్గెట్ కచ్చితంగా రీచ్ అయ్యే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఈ సినిమాలో చరణ్ కి జతగా జాన్వి కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాకు ఏ.ఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నారు. టికెట్ రేట్లపై స్టే ఆర్.ఆర్.ఆర్ తర్వాత ఆచార్య, గేమ్ ఛేంజర్ సినిమాలు రిలీజ్ అయ్యాయి. ఆ సినిమాలు రెండు బాక్సాఫీస్ దగ్గర ఫెయిల్ అయ్యాయి. అందుకే పెద్దితో పవర్ ఫుల్ హిట్ కొట్టాలని చూస్తున్నాడు చరణ్. బుచ్చి బాబు పెద్ది ప్రతి విషయంలో చాలా ఫోకస్ గా ఉంటున్నాడు. ఈ సినిమాలో కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ కూడా ఒక స్పెషల్ ఎట్రాక్షన్ అని చెప్పొచ్చు. సినిమాలో ఆయన రోల్ కూడా సర్ ప్రైజ్ చేస్తుందని తెలుస్తుంది.

## 'ద్రౌపది 2' చిత్రీకరణ పూర్తి



జి.ఎం. ఫిల్మ్ కార్పొరేషన్‌తో కలిసి నేతాజీ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద చోళ చక్రవర్తి నిర్మిస్తున్న చిత్రం 'ద్రౌపది 2'. తమిళ-తెలుగు ద్విభాషా చిత్రంగా రాబోతోన్న ఈ ప్రాజెక్ట్‌కి మోహన్.జి దర్శకత్వం వహించారు. ఈ మూవీలో రిచర్డ్ రిషి ముఖ్య పాత్రను పోషిస్తున్నారు. ఈ హిస్టారికల్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన షూటింగ్ నేటి(సెప్టెంబర్ 23)తో ముగిసింది. ఈ మేరకు దర్శక, నిర్మాతలు సినిమా గురించి కొన్ని విశేషాల్ని పంచుకున్నారు. దర్శకుడు మోహన్.జి మాట్లాడుతూ .. 'దర్శకుడు ఎంత జాగ్రత్తగా ప్లాన్ చేసినా, చివరికి నిర్మాత సపోర్ట్, మద్దతుతోనే షూటింగ్‌ను పూర్తి చేయగలం. చిత్రీకరణమైన సమయంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా కూడా నిర్మాత చోళ చక్రవర్తి ఇచ్చిన సపోర్ట్‌తోనే చిత్రీకరణను పూర్తి చేయగలిగాను. ఆయనకు ఇది తొలి ప్రాజెక్ట్ అయినప్పటికీ, సినిమా పట్ల ఆయనకున్న ప్యాషన్, ఇష్టం, అనుభవం, కళ, విజన్ వల్లే ఇంత గ్రాండ్‌గా చిత్రీకరించగలిగాం. సృజనాత్మక స్వేచ్ఛను ఇవ్వడంతో ఈ మూవీని అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కించానని అనుకుంటున్నాను' అని అన్నారు. నిర్మాత చోళ చక్రవర్తి మాట్లాడుతూ .. "దర్శకుడు మోహన్. జి గారితో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. ఆయన సినిమాను తెరకెక్కించిన తీరు నన్ను బాగా ఆకట్టుకుంది. షూటింగ్ అనుకున్న దానికంటే ముందే పూర్తయింది. నిర్మాతగా నాకు ఉండే ఎన్నో అనుమానాల్ని ఆయన నివృత్తి చేసిన విధానం నాకు నచ్చింది. ఈ ప్రయాణంలో నాకు సపోర్ట్‌గా నిలిచిన మోహన్ గారికి ధన్యవాదాలు. ఆయన ఇచ్చిన సపోర్ట్ వల్లే ఈ తరహాలో మరిన్ని చిత్రాలను నిర్మించాలనే నా సంకల్పాన్ని బలోపేతం చేసింది' అని అన్నారు.

## అక్టోబర్ 10న 'ఎర్రచీర'ను - డైరెక్టర్ జ్యోతి కృష్ణ

బేబి డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్‌టైన్మెంట్స్ -శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర - ది బిగినింగ్". ఈ సినిమాలో నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని నటించింది. "ఎర్రచీర - ది బిగినింగ్" మూవీకి సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్ర పోషించారు. మదర్ సెంటిమెంట్, హార్రర్, యాక్షన్ కథతో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమా బిజినెస్ షో చూసిన తర్వాత డిస్ట్రిబ్యూటర్లందరూ సినిమా అద్భుతంగా ఉందని సినిమా తీసుకునేందుకు ముందుకు వచ్చారు. సినిమా కంటెంట్ డివోషనల్ టచ్ ఉన్న కంటెంట్ కావడంతో ఈ సినిమాని దీపావళి కానుకగా వారం ముందే.. అంటే అక్టోబర్ 10వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవలే ఈ సినిమా సెన్సార్ కూడా పూర్తి చేసుకుంది. సినిమా చూసిన సెన్సార్ టీమ్ చిత్ర బృందాన్ని అభినందించారు. ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ హైలైట్ గా నిలిచాయన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు సుమన్ బాబు మాట్లాడుతూ.. సినిమా చూసిన వారందరూ అద్భుతంగా ఉందని కొనియాడారని అన్నారు. సినిమా ఆలస్యం కావచ్చు కానీ కంటెంట్ మాత్రం ఖతర్నాక్‌గా ఉందని చూసినవారు వెల్లడించారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు హారర్ బ్యాక్ డ్రాప్ లో మదర్ సెంటిమెంట్ తో తీసిన ఈ లేడీ ఓరియేంటెడ్ సినిమా అందరూ కలిసి చూసే కుటుంబ కథా చిత్రంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తప్పకుండా థియేటర్‌కి వచ్చి చూడాలని కోరారు. ప్రమోషన్స్ జోరు పెంచుతున్నామని, అక్టోబర్ 3న రిలీజ్ ట్రైలర్ విడుదల చేసి, అక్టోబర్ 5 న విజయవాడలో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తామని తెలిపారు.



## బేబి టీమ్‌ను అభినందించిన నటి కస్తూరి



71వ జాతీయ అవార్డ్స్‌లో రెండు పురస్కారాలు గెల్చుకున్న "బేబి" సినిమా టీమ్‌ను అభినందించింది నటి కస్తూరి. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ఉత్తమ స్క్రీన్ ప్లే విభాగంలో డైరెక్టర్ సాయి రాజేశ్, ఉత్తమ గాయకుడిగా పీవీఎన్ ఎస్ రోహిత్ నేషనల్ అవార్డ్స్ స్వీకరించారు. ఈ సందర్భంగా బేబి టీమ్‌ను ప్రశంసిస్తూ సోషల్ మీడియా పోస్ట్ చేసింది నటి కస్తూరి. ఆమె స్పందిస్తూ – బేబి సినిమా ఒక గేమ్ ఛేంజర్. నేను నా టీనేజ్ అబ్బాయి, అమ్మాయితో కలిసి ఈ సినిమా చూశాను. అప్పటి నుంచి కొన్ని వారాలపాటు మా మధ్య బేబి సినిమా గురించి చర్చ జరిగింది.

## 'తెలుసు కదా' పెప్పీ రొమాంటిక్ నంబర్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా ఫస్ట్ సింగిల్ మల్లికా గంధ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇది సిద్ధూ, రాశీ ఖన్నా అలరించిన క్లాసిక్ లవ్ నంబర్. సిద్ధు, శ్రీనిధి శెట్టి నటించిన సెకండ్ సింగిల్ సొగసు చూడతరమా సాంగ్ ను హీరోయిన్ నయనతార లాంచ్ చేశారు.



ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ చిత్రంతో డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్‌లు నిర్మించిన ఈ చిత్రానికి థమన్ సంగీతం అందించారు. సాయంత్రం ముగిసే సమయానికి సిద్ధూ బయలుదేరడానికి సిద్ధమవుతుం డగా, శ్రీనిధి తన వాచ్ సమయాన్ని రీసెట్ చేస్తుంది, ఆమె ఇంకా వీడ్కోలు చెప్పడానికి సిద్ధంగా లేదని చూపించే సైన్ ఇది. ఈ ట్రాక్‌తో థమన్ మరో అద్భుతమైన కంపోజిషన్ అందించాడు. బాస్‌లైన్, డ్రమ్‌బీట్, ట్రంపెట్ పాటకు రెట్రో వైబ్‌ను ఇచ్చింది. కార్తీక్ వోకల్స్ పాటకు డెప్త్, ఎమోషన్ ని యాడ్ చేసింది. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ అమ్మాయి పట్ల సిద్ధు ఎమోషన్స్ ని అందంగా ప్రజెంట్ చేస్తోంది. విజువల్స్ సాంగ్ కు మరింత బ్యూటీ యాడ్ చేశాయి. సిద్ధు, శ్రీనిధి మధ్య మెరిసే కెమిస్ట్రీ అదిరిపోయింది. సిద్ధు స్టైలిష్ డ్యాన్స్ మూవ్స్ ఆకట్టకున్నాయి. వైరల్ ట్యూన్, అద్భుతమైన విజువల్స్‌తో, ఈ పాట నేరుగా మ్యూజిక్ చార్ట్‌లలో టాప్ లోకి వెళ్ళింది. అక్టోబర్ 17న దీపావళి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044